నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 15 జూన్ 2023

1

అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధ కార్యక్రమాలు

వివరాలు 3లో..

పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల

అధికారి వికాస్‌రాజ్

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా

కలెక్టర్లకు దిశా నిర్దేశం



నేటి ఇంటర్వ్యూలు వాయిదా

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం శ్రీకాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో ఖాళీగ ఉన్న శ్రుతి, తాళం ఉద్యోగుల భర్తీకి నేడు నిర్వహించాల్సిన ఇంటర్వ్యూలు సెలక్షన్ కమిటీ సభ్యులు అందుబాటులో లేనందున వాయిదా వేసినట్టు ఈవో మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి తేది నిర్ణయించి వెలువరిస్తామని ఆయన తెలిపారు.

ఉమ్మడి వరంగల్

విద్యాశాఖలో...

2,325 పోస్టులు

ఖాళీ...!

వివరాలు 2లో..



దొంగ సొత్తు కోసం ....

దోస్తునే చంపిన వ్యక్తి అరెస్ట్

నవతెలంగాణ – మట్టెవాడ

మట్టేవాడ పోలీస్ స్టేషన్ పరిధిలో అనుమాన స్థితిలో తన భర్త మృతి చెందాడని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేపట్టిన మట్టేవాడ పోలీసులు విచారణ చేసి నిందితుడిని బుధవారం అరెస్టు చేశారు. వరంగల్ ఏసిపి బోనాల కిషన్ ఈ అరెస్టుకు సంబంధించిన వివరాలను బుదవారం తెలియజేసారు. ఈనెల 4 వ తేదీన జన్ను బేబి,తన భర్త జన్ను యుగంధర్ మరణం పై అనుమానం ఉన్నదని మట్టేవాడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. పిర్యాదు అందుకున్న సీఐ వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు ఈ విచారణలో చనిపోయిన యుగంధర్ అతని మిత్రుడు భూపతి శివ లు హెచ్‌పీ గ్యాస్‌లో డెలివరీ బాయ్‌లుగా పనిచేసేవారు. వీరిద్దరూ గ్యాస్ డెలివరీ వల్ల వచ్చే ఆదాయం సరిపోకపోవడంతో చిన్న చిన్న దొంగతనాలు చేసేవారు. ఈ క్రమంలో జూన్ 3 వ తేదీన చనిపోయిన యుగంధర్ తన మిత్రుడు శివకు ఫోన్ చేసి దొంగతనం చేయడం కోసం బ్యాంకాలని –1 కి రమ్మని ఇద్దరూ కలిసి దొంగతనానికి బయలుదేరారు. అక్కడే టెలిఫోన్ వైరు ఉండగా 7 మీటర్ల వరకు వైరును కత్తిరించి దొంగిలించినరు. దొంగిలించిన టెలిఫోన్ వైరును చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసి అందులో ఉన్న రాగి నీ అమ్ముకుందామని వైరును ముక్కలుగా చేస్తున్న క్రమంలో యుగేందర్,శివతో ఈ వైరు మొత్తం నేనే తీసుకొని అమ్ముకుంటానని శివకు సంబంధం లేదనీ నీకు కావాలంటే మద్యం తాగిస్తానని అనడంతో ఇద్దరి మధ్య మాట పెరిగి గొడవకు దారి తీసింది. ఈ గొడవలో శివను యుగంధర్ కాలితో తన్ని కింద పడేసి కొడుతుండగా కింద పడి ఉన్న శివకు రాయి దొరకడంతో యుగేందర్ మర్మాంగం మీద రాయితో కొట్టడు కిందపడిన యోగేంధర్ పై ఇష్టం వచ్చినట్లు దూకాడు. యుగంధర్ చనిపోయాడని భావించిన శివ అనుమానం రాకుండా ఉండాలని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చేర్పించి ఈ విషయం యుగెందేర్ భార్యకు తెలియజేసి శివ పరార య్యాడు. పోలీసులు తమదైన శైలిలో దర్యాప్తును వేగవంతం చేసి నీదితున్ని అదుపులోకి తీసుకొని రిమాండ్ నిమిత్త కోర్టుకు పంపడం జరుగుతుందని తెలియజేశారు. కేసు మిస్టరీని ఛేదించిన సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై నవీన్, సాయి ప్రసన్న, పోలీస్ సిబ్బందిని ఈ సందర్భంగా ఏసిపి అభినందించారు.



వైద్యరంగం పట్ల కేంద్రం నిర్లక్ష్యం

ఆరోగ్యకర తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం

తెలంగాణలో వైద్య రంగానికి ప్రాధాన్యత

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

వివరాలు 2లో..

రక్తదానం మరొకరికి ప్రాణదానం



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రక్తదానం మరొకరికి ప్రాణదానం అని ఐటి మాస్టర్స్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వేముల శంకర్ అన్నారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకొని మిరాకిల్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరంలో ప్రజలు, యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని 210 యూ నిట వరకు రక్తదానం చేసి తమవంతు భాద్యతను నిర్వహించినందుకు అభినందనలు తెలియజేశారు. అలాగే గత 15 సంవత్సరాల నుండి ఇప్పటి వరకు 5800 యానిట్ల రక్తాన్ని వరంగల్ ఎంజీఎం వారికి అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంగి, సురేందర్, వేములకుమార్. ప్రవీణ్ కుమార్, మహేందర్, వైద్యులు కళ్యాణి , వైద్య సిబ్బంది యువతి యువకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 15 జూన్ 2023

జిల్లా ఎస్పీని కలిసిన 'శ్రీనివాసులు'

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఇటీవల అదనపు ఎస్పీ నుంచి ఎస్పీగా పదోన్నతి పొందిన వి. శ్రీనివాసులు, బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ జె. సురేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ సురేందర్ రెడ్డి పదోన్నతి పొందిన శ్రీనివాసులుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పి గా పదోన్నతి పొందిన శ్రీనివాసులు కు జిల్లా పరిధిలోని డీఎస్పీలు, ఇన్స్పెక్టర్లు, ఎస్సై లు, కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



ఉమ్మడి వరంగల్ విద్యాశాఖలో... 2,325 పోస్టులు ఖాళీ..!

9 ఏండ్లుగా నియామకాలు నిల్..

నవతెలంగాణ- వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో తెలంగాణ రాష్ట్ర సాధనకు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాలు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించాయి. తెలంగాణ సాధించుకున్నాక నియామకాలు జరుగుతాయని ఉపాధ్యాయులు, నిరుద్యోగులు ఆశించారు. ఇందుకు భిన్నంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రెండు మార్లు వరుసగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డ ఉపాధ్యాయుల నియామకాలు చేపట్టకపోవడం విస్మయాన్ని కలిగిస్తుంది. నియామకాల నినాదంతో రాష్ట్ర సాధనకు నడుంబిగించిన ఉపాధ్యాయులు, వారి సంఘాలు ఏం చేయలేని నిస్సహాయ స్థితిలో వున్నాయి. ఉపాధ్యాయులకు పదోన్నతులు సైతం కరువయ్యాయి. ఇందుకు ఉమ్మడి వరంగల్ జిల్లాలో 2,325 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండడమే నిదర్శనం.

ఉమ్మడి వరంగల్ జిల్లాలో అత్యధికంగా వరంగల్, జనగామ, మహబూబాబాద్ జిల్లాల్లో ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా వున్నాయి. వరంగల్ జిల్లాలో 500, జనగామలో 474, మహబూబాబాద్‌లో 409, ములుగులో 307, హన్మకొండలో 271 ఉపాధ్యాయుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వరంగల్ జిల్లాలో 645 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. ఇందులో 3,040 మంది ఉపాధ్యాయులు పనిచేయాల్సి వుండా, ప్రస్తుతం 2,540 మంది ఉపాధ్యాయులు మాత్రమే పనిచేస్తున్నారు. హన్మకొండ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 149, ఎస్జీటీలు 122 మొత్తంగా 271 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇవి కాకుండా



హన్మకొండ జిల్లాలో నాల్గవ తరగతి ఉద్యోగులు, రికార్డు అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 34 ఖాళీగా వున్నాయి. ములుగు జిల్లాలో 307 పోస్టులు ఖాళీగా వున్నాయి. జిల్లాలో 353 ప్రభుత్వ పాఠశాలలున్నాయి. స్కూల్ అసిస్టెంట్లు 493కు 346 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 147 ఖాళీలున్నాయి. ఎస్జీటీలు 863 పోస్టులకు 730 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 130 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పీజీహెచ్ఎం పోస్టులు 22, ఎంఇవో పోస్టులు 8 ఖాళీగా వున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో స్కూల్ అసిస్టెంట్లు 178, ఎస్జీటీలు 186, పీజీహెచ్ఎంలు 45 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కాకుండా నాల్గవ తరగతి, జూనియర్ అసిస్టెంట్లు, రికార్డు అసిస్టెంట్ పోస్టులు 51ఖాళీగా ఉన్నాయి. భూపాలపల్లి జిల్లాలో 364 పోస్టులు ఖాళీగా వున్నాయి. ఇందులో స్కూల్ అసిస్టెంట్లు 178, ఎస్జీటీలు 186 పోస్టులు ఖాళీగా వున్నాయి. జనగామ జిల్లాలో 508 పాఠశాలలున్నాయి. ఇందులో 35 వేల 965 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. జిల్లాలో 2,570 టీచర్ పోస్టులకుగాను 2,146 మంది టీచర్లు పనిచేస్తున్నారు. 474 పోస్టులు ఖాళీగా వున్నాయి. పీజీహెచ్ఎం పోస్టులు 99కి గాను 50 పోస్టులు ఖాళీగా వుండడం గమనార్హం. టీచర్ పోస్టులే కాకుండా నాల్గవ తరగతి ఉద్యోగులు, రికార్డు అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు సైతం నేటికీ ఖాళీగానే వున్నాయి. దీంతో పాఠశాలల్లో పనిభారం పెరిగింది. టీచర్లే రికార్డు అసిస్టెంట్, జూనియర్ అసిస్టెంట్ల పనులు చేసుకుంటున్నారు.

చర్యలు తీసుకున్న దాఖలాల్లేవ్..

రాష్ట్రం ఏర్పడి 9 ఏండ్లు పూర్తయినా సీఎం కేసీఆర్ ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయకపోవడం గమనార్హం. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని రాష్ట్ర ప్రభుత్వం అనేకమార్లు ప్రకటించినా క్షేత్రస్థాయిలో ఆ దిశగా చర్యలు తీసుకున్న పరిస్థితి లేదు. కనీసం ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించిన దాఖలాలు లేవు. బిఇడి, డిఇడి విద్యనభ్యసించిన అభ్యర్థులు 9 ఏండ్లుగా నియామకాలు లేక ప్రైవేటు పాఠశాలల్లోనే చాలీచాలని వేతనాలతో జీవనం సాగిస్తున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇప్పటికీ ఉపాధ్యాయుల భర్తీపై గంపెడాశతో నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు. ఇకనైనా ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.



వైద్యరంగం పట్ల కేంద్రం నిర్లక్ష్యం

ఆరోగ్యకర తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం

తెలంగాణలో వైద్య రంగానికి ప్రాధాన్యత

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణలో వైద్యరంగం అభివద్ధి పట్ల కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టుమార్టం గదిని మంత్రి ఎర్రబెల్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక్క మెడికల్ కళాశాల కూడా ఇవ్వలేదని, తెలంగాణ రాష్ట్రం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. ఆరోగ్య తెలంగాణలో భాగంగా సీఎం కే.సి.ఆర్ అన్ని జిల్లాలకు మెడికల్ కళాశాలలు మంజూరీ చేసి పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిని అదనముగా రెండు వేల పడకలకు పెంచడంతోపాటు హైదరాబాద్ నగరం చుట్టూ 4 వేల 200 పడకల తో నాలుగు మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్మాణం చేపట్టడం జరుగుతున్నదని వివరించారు. వరంగల్‌లో 24 అంతస్తులతో మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం 11 వందల కోట్ల ఖర్చుతో నిర్మించడం జరుగుతున్నదని అన్నారు. నూతనంగా ఏర్పడిన జనగాం జిల్లాలో మెడికల్ కళాశాల మంజూరీ చేసి రూ. 18 కోట్ల 70 లక్షలతో నిర్మాణ పనులు జరుగుతున్నాయని. పాలకుర్తి ఆసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఉన్న 30 పడకల తొర్రూర్ ఆసుపత్రి ని 100 పడకల ఆసుపత్రిగా అప్ గ్రేడ్ కు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని. తొర్రూర్‌లో రూ.16 లక్షలతో మార్చురీ భవన నిర్మాణం చేసి ప్రారంభించుకున్నామన్నారు. పాలకుర్తి లో 33 లక్షల ఖర్చుతో మార్చురీ భవనము ప్రారంభించుకోవడం ఈ ప్రాంత ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టామని తెలిపారు. అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి కల్ల అద్దాలు పంపిణీ చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టరేట్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్‌డీఓ రాంరెడ్డి, జిల్లా వైద్యాధికారి ప్రశాంత్, డాక్టర్లు, సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.



నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం

నవతెలంగాణ-జనగామ

నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పాఠశాలలపై వెంటనే చర్య తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ విద్య డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం స్థానిక కలెక్టరేట్లో డిఇఓ రాముకు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా బాధ్యులు ధర్మబిక్షం, నాగరాజు, యునస్ మాట్లాడుతూ జనగామ పట్టణాల్లోనూ పలు ప్రైవేట్ పాఠాలల్లో జీవోనెంబర్ 1 కి విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్నారు అన్నారు. జీవో 42 ప్రకారం ఫీజు రెగ్యులేశన్ కమిటీ అనుమతి తో ఫీజులు పెంచాలని అన్నారు. అలాగే నంబర్ 91 ప్రకారం అడ్మిషన్ ఫీజు 500 మాత్రమే తీసుకోవాలని అన్నారు. కానీ రూ. 5 వేల నుండి 10 వేలు వసూలు చేస్తున్నారని అన్నారు. అదే విధంగా సెక్షన్ 8(1) ప్రకారం ఐఐటి టెక్నో, ఈ టెక్నో, ఒలంఫియడ్ అని పొట్టి పొట్టి పేర్లు ఉండకూడదని ఉన్న జనగామలోనీ ఆర్యభట్ట వడ్లకొండలోని గ్రీన్ వుడ్ పాఠశాలలు గ్రామీణ ప్రాంతలో నిరుపేద ప్రజలకు మోసం చేస్తూ అక్రమ ఫీజులు వసూలు చేస్తున్నారు అని అన్నారు. జనగామ జిల్లా విద్యశాఖాధికారి ప్రైవేటు పాఠశాలలో పుస్తకాలు నోట్ బుక్స్ యూనిఫారాలు అమ్మకూడదని ఆదేశాలు ఇచ్చినప్పటికీ ఆదేశాలను పాటించడం లేదన్నారు. సూచన ఇచ్చిన జనగామలోనీ శ్రీ అరబిందో ప్రైవేట్ పాఠశాల బహిరంగంగా పుస్తకాలు అమ్ముతం అని ప్రకటన చేస్తున్నారని వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2008 జీవో నంబర్ 90,91,92 పకడ్బందీగా అమలు పరచాలని డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కారం చూపని ఎడల ఉద్యమ కార్యాచరణ ఏర్పాటు చేసి ఉద్యమాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ పాల్గొన్నారు.



కొట్టుకపోయిన అంగన్‌వాడీ కేంద్రం పైకప్పు

రూ.1.50 లక్షల ప్రజాసొమ్ము దుర్వినియోగం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో అంగన్ వాడి కేంద్రము-1 పైకప్పు రేకులు ఇటీవల విచిన తేలికపాటి గాలి దుమారం బీభత్సవాన్ని కొట్టికపోయాయి. అయితే గతంలో ప్రాథమిక పాటశాలగా కొనసాగిన పాత గోడలపై పైకపుతోపాటి పలు మరమ్మతులు చేయడానికి ఇటీవల జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.2.50లక్షలు అధికారులు మంజూరు చేశారు.పనులు నిర్వహించిన గుత్తేదారు నాణ్యమైన పనులు చేయకపోవడం ఇందుకు తోడుగా సంబంధించిన పంచాయతీ రాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో పనుల్లో నాణ్యత లోపించి తేలికపాటి గాలిదుమారానికి భవనం పైకెప్పుగా వేసిన రేకులు కొట్టుకపోయాయని పలువురు ఆరోపిస్తున్నారు. జిల్లా పరిషత్ నుంచి మంజురైన రూ.2.50 లక్షల నిధుల్లో గుత్తేదారు 1.50 లక్షల పనులు మాత్రమే అవికూడా నాణ్యత పాటించకపోవడంతో రూ.1.50 లక్షల ప్రజాసొమ్ము దుర్వినియోగానికి గురైనట్లుగా గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైన సంబంధించిన ఉన్నతాధికారులు పర్యవేక్షణ చేసి నాణ్యత ప్రమాణాలు పాటించని గుత్తేదారుపై చర్యలు తీసుకొని అంగన్ వాడి కేంద్రానికి నాణ్యమైన పనులు చేపట్టేలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నేడు మండలంలో మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన

నవతెలంగాణ-గోవిందరావుపేట

నేడు మండలంలోని బుసాపురం గ్రామంలో పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమంలో మంత్రి సత్యవతి రాథోడ్ పాల్గొంటారని ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఉదయం 10 గంటలకు ప్రాథమికొన్నత పాఠశాల బుస్సాపూర్, గోవిందరావుపేట మండలం నందు గౌరవ గిరిజన సంక్షేమ మరియు స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమానికి, మన ఊరు మన బడి పనులు పూర్తయినందున ప్రారంభించుటకు విచ్చేయుచున్నారని తెలిపారు.

విద్యుద్ఘాతంతో దుక్కిటెద్దు మృతి



నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రమాదవశాత్తు విద్యుత్ఘాతంతో చాట్లపల్లి రాజబాబుకు చెందిన రూ.70 వేలు విలువ గల దుక్కిటెద్దు మృతిచెందిన సంఘటన మండలంలోని మల్లారం బుధవారం చోటుచేసుకుంది.బాధిత రైతు పూర్తి కథనం ప్రకారం ఉదయం మేతకు విడిసిన ఎద్దు మేసుకుంటు ఉరి చివరలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ సపోర్ట్ కరెంట్ తిగకు తగలడం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మతిచెందినట్లుగా కన్నీరుమున్నీరయ్యాడు. ఆర్థికంగా రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో మెరుగైన వైద్యం

57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు

కంటి వెలుగు దేశానికి ఆదర్శం

మహిళ ప్రతి వాళ్లకు అధిక ప్రాధాన్యత

మంత్రి సత్యవతి రాథోడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందిస్తున్నామని మహిళల సుఖప్రసవాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ 57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నామని కంటి వెలుగు దేశానికి ఆదర్శమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్, ఎంపీ, భారాస జిల్లా అధ్యక్షులు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, జెడ్పి చెర్‌పర్సన్ అంగోత్ బిందు, జిల్లా కలెక్టర్ శశాంకతో పాల్గొని మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడారు. సీఎం కెసిఆర్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేద ప్రజలకు నిరంతరం దేశంలో ఏ రాష్ట్రంలో లేని వైద్య సేవలను అందిస్తున్న గొప్ప రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. కంటి వెలుగు అద్భుతమైన కార్యక్రమం అన్నారు. గ్రామాల్లో రోగుల సేవల కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు నిరంతరం పని చేస్తే, బస్తి దావాఖనలు పట్టణంలో సేవలు అందిస్తున్నాయి అన్నారు. 57 రకాల రోగ నిర్ధారణ పరీక్షలు టీ డయాగ్నస్టిక్ ద్వారా పేద ప్రజలకు ఉచితముగా పరీక్షలు చేస్తున్నామన్నారు. ఇదే ప్రైవేట్ లో చేస్తే వేలు ఖర్చు అవుతాయి అని అన్నారు మహబూబాబాద్ నియోజకవర్గంలో గిరిజన గుడాలు తండాలు ఎక్కువ,మారుమూల ప్రాంతాలకు అంబులెన్స్ లు వెళ్లి రోగులను త్వరగా దవాఖనకు చేరుస్తూ ప్రజలకు నమ్మకం పెంచారన్నారు. ప్రభుత్వ దావాఖనల్లో డెలివరి ల సంఖ్య పెరిగింది.దీంతో మహబూబాబాద్ జిల్లాలో కొన్ని ప్రైవేట్ హాస్పటల్లు మూత పడే స్థాయికి వచ్చాయి అన్నారుసీఎం కెసిఆర్ పాలనలో ప్రభుత్వ దావాఖనలపై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు. రూ.500 కోట్లతో నర్సింగ్,మెడికల్,ప్రభుత్వ దావాఖన 40ఎకరాల్లో నిర్మించామన్నారు. ఇక్కడ అందరూ కూర్చున్నారు అంటే దాని వెనుక నా శ్రమ ఎంత ఉందో ఆలోచించాలి అన్నారు. కెసిఆర్ కిట్, అమ్మ వడి, 12వేల ఆర్థిక సహాయం, ఉచిత పరీక్షలు, న్యూట్రీషియన్ కిట్స్, కంటి అద్దాల పంపిణీ, రోగులకు పౌష్టికాహర డైట్ చార్జీల పెంపు, ఉద్యోగుల వేతనాల పెంపు, సిబ్బంది పెంపు, ఇలా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాం.కిడ్నీ రోగులకు డయలసిస్ ఉచితంగా చేస్తున్నాం.ఆరోగ్య శ్రీ ద్వారా ఎన్నో రకాలుగా సేవలు అందిస్తున్నది ఈ సీఎం కెసిఆర్ ప్రభుత్వం,సీఎం రిలీఫ్ ఫండ్ కొన్ని లక్షల మందికి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా. రామ్మోహన్ రెడ్డి, డాక్టర్ సీతా మహాలక్ష్మి వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, వార్డు కౌన్సిలర్లు, భారాస నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్ వైద్యం అందించడమే కేసీఆర్ లక్ష్యం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-చిట్యాల

ప్రతి పేదవాడికి కార్పొరేట్ వైద్యాన్ని అందించడం కోసమే కెసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో ప్రతి మండలానికి ప్రభుత్వ దవాఖానాలు స్థాపించి మెరుగైన వైద్యాన్ని అందించడం కోసం కషి చేస్తున్నారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల్లో భాగంగా వైద్య ఆరోగ్య ఉత్సవాల కార్యక్రమాలు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్‌పర్సన్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా కలెక్టర్ భావేశ్ మిశ్రా, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డేవిడ్ రాజ్, పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రాంభించి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజల ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ సబ్ సెంటర్స్,పల్లె దవాఖాన,బస్తీ దవాఖాన ఏర్పాటు చేసి మంచి నైపుణ్యం కలిగిన వైద్యులతో వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి,తెలంగాణ డయాగ్నస్టిక్స్ హబ్ ఏర్పాటు చేసి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. భూపాలపల్లి జిల్లాలో వైద్య కళాశాల మంజూరు చేసి నేటి విద్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించుకోబోతున్నట్లు చెప్పారు. ఆయుష్ హాస్పిటల్, వైద్య కళాశాల తో పాటు 500 పడకల ఆసుపత్రి నిర్మించుకోబోతున్నామని తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో వైద్య సేవలకు కావాల్సిన ప్రతి విషయంలో వెంటనే స్పందించి మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకి ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు. మెరుగైన వైద్య సేవలు అందించే క్రమంలో వరంగల్ పట్టణంలో ప్రతి పేదవాడికి కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందించేందుకు 15 అంతస్తుల్లో 2000 బెడ్స్ తో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం అవుతుందన్నారు. ప్రతి పేదవాడు ప్రభుత్వం అందించే ప్రభుత్వ దావాఖానాలను సద్వినియం చేసుకోవాలని ప్రజల్ని కోరారు. అలాగే మహిళల అభ్యున్నతికి, పేదింటి ఆడబిడ్డలకు అండగా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారన్నారు. వైద్య ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఉత్తమ సేవలందిస్తున్న పల్లె దవాఖాన డాక్టర్లు, పీహెచ్‌సీ, సీహెచ్‌సీ డాక్టర్లని ప్రత్యేకంగా సన్మానించి ప్రశంసపత్రాలు అందజేశారు. మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దావు వినోద వీర రెడ్డి, జెడ్పిటిసి గొర్రె సాగర్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు పాల్గొన్నారు.

పోలిస్ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం



నవతెలంగాణ- హనుమకొండ

ఎస్ఐ, కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగాలకు తుది రాత పరీక్షల్లో అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధించిన ధ్రువ ప్రతాల పరిశీలన వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం ప్రారంభమైంది. వరంగల్ కమిషనరేట్ కార్యాలయంలోని రుద్రమదేవి ప్రాంగణంలో బుధవారం నుండి ఈ నెల 26 వ తేది వరకు వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాలకు చెందిన అభ్యర్థుల ఈ ధ్రువ పత్రాల పరిశీలిస్తారు. అభ్యర్థులకు కేటాయించిన తేదిల్లో అభ్యర్థులు అధికారులు సూచించిన ఒరిజినల్ ధృవపత్రాలతో కావాల్సి ఉంటుంది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం 7706మంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించనున్నారు. ఇందుకోసం మొత్తం 15 కౌంటర్లను ఏర్పాటు చేశారు. ఈ పరిశీలనలో భాగంగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకునే సమయంలో దరఖాస్తు ఫారంలో తెలిపిన విధంగా అభ్యర్థుల సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలను అధికారులు పరిశీలిస్తారు. అలాగే దరఖాస్తు చేసుకోనే ఏదైనా తప్పులు నమోదు చేసినట్లయితే వాటిని తిరిగి సరిద్దిదుకునేందుకుగాను తెలంగాణ పోలీస్ నియమాకాల బోర్డు అభ్యర్థులకు అవకాశం కల్పించారు. ఈ తప్పులను సరిదిద్దుకొనేందుకు నియామక బోర్డు సూచించిన మొత్తం రుసుం చెల్లించాల్సి ఉంటుందని, తొలిరోజున ఆరు వందల మంది అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలిస్తారని సంబందిత ఇన్‌చార్జి పోలీస్ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ పోలిస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ పోలిస్ అభ్యర్థుల ధృవపత్రాల పరిశీలన ప్రక్రియ పరిశీలించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు, అసౌక్యరానికి గురికాకుండా అలాగే ధ్రువపత్రాల పరిశీలన ప్రప్రక్రియ వేగంగా నిర్వహించేందుకుగాను అదనపు పరిశీలన కౌంటర్ల చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో క్రైమ్స్ డిసిపి మురళీధర్, ట్రైనీ ఐపిఎస్ అంకిత్, క్రైమ్ ఏసిపి డేవిడ్ రాజుతో పాటు సిపిఓఏఓ రామకష్ణ స్వామితో పాటు పరిపాలన విభాగం అధికారులు, సిబ్బంది, పోలీస్, ఆర్‌టిఓ సిబ్బంది పాల్గొన్నారు.

ఎనకపల్లి గ్రామంలో కార్డన్ సెర్చ్

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం ఎనకపల్లి గ్రామంలో బుధవారం కార్డన్ సెర్చ్ నిర్వహించారు. మావోయిస్టులు సమాచారం మేరకు గ్రామంలో సోదాలు చేసి ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేసి ఎస్సై రాజ్‌కుమార్



మాట్లాడారు. అభివద్ధి నిరోధకులైన మావోయిస్టులకు సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించడం జరిగింది. గ్రామంలో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించడం జరిగింది. అలాగే గ్రామంలో మత్తు పదార్థాలైన గంజాయి, గుట్కా, సారా వంటివి విక్రయించవద్దని.. ఒక వేళ ఎవరైనా నిబంధనలు అతిక్రమి ంచి విక్రయాలు చేప డితే చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. గ్రామంలో ఏదైనా సమస్య ఉంటే తమ దష్టికి తీసుకురావాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో మహదేవపూర్ పోలిస్ సిబ్బంది, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



అమ్మిన సొమ్ము రాక రైతుల అవస్థలు..

వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు అప్పం కిషన్

నవతెలంగాణ-గణపురం

రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసిన తెలంగాణ ప్రభుత్వం వెంటనే రైతుల ఖాతాలోకి డబ్బులు చెల్లించాలని వైఎస్ఆర్‌టీపీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు అప్పం కిషన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు సొక్కమ్ సదయ్య ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిషన్ మాట్లాడారు. ఖరీఫ్ సీజన్ దగ్గర పడుతున్న ఇంకా రబీ సీజన్ ధాన్యం కొనుగోలు చేసిన ప్రభుత్వం డబ్బులు పూర్తిస్థాయిలో రైతులకు చెల్లించ లేదన్నారు. సుమారు రెండు నెలల నుండి రైతులకు ధాన్యం డబ్బులు ఇప్పిస్తామంటూ అధికారులు రైతులను ఆందోళనకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షం వల్ల రైతులు పంట నష్టపోతే పరిహారం, పంట ఇన్సూరెన్స్ డబ్బులు కూడా ప్రభుత్వం ఇవ్వలేదని రైతుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. న్యాయంగా మాట్లాడిన రైతులకు బేడీలు వేసి జైల్లో పెడుతున్నారని దుయ్యపట్టారు. అప్పులు తెచ్చి పెట్టిన పెట్టుబడులకు వడ్డీ భారం నడ్డి విరుస్తుందని విద్యా సంస్థలలో పిల్లలకి ఫీజులు కట్టలేని పరిస్థితిలో ఉన్నట్లు ఆయన తెలిపారు కొనుగోలు కేంద్రంలో ధాన్యం భద్రపరచడానికి సరైన వసతులు కలిగించక తరుగు పేరుతో రైతులను దగా చేస్తున్న మిల్లర్లు ఆగడాలను అడ్డుకట్ట వేయకుండా రైతులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదన్నారు. రైతుల కష్టాలు నష్టాలు అంచనా వేసి ప్రభుత్వంతో నష్టపరిహారం ఇప్పించాల్సిన అధికారులు అధికార పార్టీ ఉత్సవాలకు సమావేశాలకు జనాన్ని తరలిస్తూ బానిసలుగా బ్రతకడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. పుట్టెడు కష్టాల్లో అన్నదాతలు ఉంటే ఆదుకోవాల్సింది పోయి ఉత్సవంలో పాల్గొనడం అత్యంత అమానవీయ చర్య అన్నారు. వెంటనే కొనుగోలు చేసిన ధాన్యానికి డబ్బులు చెల్లించి రైతులు ఖాతాలో డబ్బు జమ చేయాలని తడిసిన ధాన్యాన్ని కూడా పూర్తిస్థాయిలో ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. లేనిపక్షంలో రైతులతో కలిసి ప్రభుత్వము డబ్బులు చెల్లించే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రభాకర్, భీష్మాచారి, మల్లయ్య, సురేందర్ రెడ్డి, నవీన్ పాల్గొన్నారు.



హేమాచలంలో తైబజార్ !

నవతెలంగాణ-మంగపేట

శ్రీహేమాచల లక్ష్మీనర్సింహాస్వామి ఆలయ ప్రాంగణంలో సందర్శకులు భక్తుల సౌకర్యార్థం తాత్కాలిక తైబజార్(అంగడి)ని ఏర్పాటు చేసినట్లు దేవాదాయ ధర్మదాయశాఖ కార్యనిర్వాహక కార్యదర్శి శ్రవణం సత్యనారాయణ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. హేమాచలంలో బ్రహ్మోత్సవాల అనంతరం షాపుల ఏర్పాటుకు వేలం పాటలు నిర్వహించి దుకాణాలు ఏర్పాటు చేసే ఆనవాయితీ ఉండేదని ఈ క్రమంలో గిరిజన సంఘాలు తమకే కేటాయించాలంటూ కోర్టులో కేసు వేయడంతో కొన్ని సంవత్సరాలుగా షాపుల ఏర్పాటు బ్రహ్మోత్సవాల నెల రోజులకే పరిమితమైందని అన్నారు. ఈ క్రమంలో ఆలయానికి వచ్చే ఆదాయం తగ్గడంతో పాటు సందర్శకులు భక్తులకు ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి మల్లూరు గ్రామంలోని ప్రజలతో బుదవారం సమావేశమై సామాజిక వర్గాల వారిగా షాపులు నడుపుకునేలా చర్చలు జరిపి తాత్కాలిక తైబజారు(అంగడి) మాదిరిగా నడిపించుకునేలా అంగీకారానికి వచ్చినట్లు తెలిపారు. కొబ్బరికాయల షాపులు రెండు ఒకటి నల్లెబోయిన లక్ష్మణరావు(గిరిజన), మరోకటి ముంద్రాతి విజయ్(గిరిజనేతర) ఒక్కొక్కరు నెలకు 7 వేల 5 వందలు ఆలయానికి చెల్లించి రశీదు పొందాలి. ఫ్యాన్సీ బొమ్మల షాపులు కుర్సం నర్సింహారావు(గిరిజన), యంపల్లి శ్రీను (గిరిజనేతర) ఒక్కొక్కరు నెలకు 3 వేలు ఆలయానికి చెల్లించాలి, హొటల్ మంకిడి శ్రావణ్ కుమార్ (గిరిజన), మేడిశెట్టి నర్సింహారావు(గిరిజనేతర) ఒక్కొక్కరు 3 వేలు ఆలయానికి చెల్లించాలని గ్రామస్తులు నిర్ణయం తీసుకుని తీర్మానించినట్లు తెలిపారు. కోర్టు తీర్పు అనంతరం యదావిధిగా వేలం జరిపించి అన్న రకాల షాపులకు ఏర్పాటు చేయనున్నట్లు ఈవో తెలిపారు. తైబజారులో ఏర్పాటు చేసే షాపులు సైతం దేవాదాయ దర్మదాయశాఖ నిర్ణయాలకు లోబడి ఉంటాయని తెలిపారు.

నోట్ బుక్స్, మెటీరియల్ అందజేత



నవతెలంగాణ-మహదేవపూర్

పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పుట్ట మదన్న జక్కు శ్రీహర్షిని రాకేష్ ఆదేశాల మేరకు సూరారం గ్రామంలోని ఎస్సీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో గురుకుల, వివిధ ప్రవేశ పరీక్షలకు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను బుధవారం బీఆర్ఎస్ మహదేవపూర్ మండల ప్రధాన కార్యదర్శి గోల్కొండ కిరణ్ అభినందించి నోట్ బుక్స్, సంబంధిత మెటీరియల్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ రత్న లచ్చిరెడ్డి ,మరియు ఉపాధ్యా యురాలు వనం రజిత, బీఆర్ఎస్ ఎస్సీ సెల్ మండల ప్రచార కార్యదర్శి తుంగ నిరంజన్, యువ నాయకుడు జక్కు రంజిత్, అంగన్‌వాడీ టీచర్, అంగన్‌వాడీ ఆయా పాల్గొన్నారు.

గొత్తి కోయలకు దుప్పట్లు పంపిణీ



నవతెలంగాణ-వెంకటాపూర్

వనవాసీ కళ్యాణ్ పరిషత్ ములుగు జిల్లా ఆధ్వర్యంలో మండల కేంద్ర పరిధి నందిపాడు గిరిజనలకు బుధవారం దుప్పట్లును,దోమ తెరలను 50 మంది కుటుంబాలకు పంపిణీ చేశారు. వనవసి కళ్యాణ పరిషత్ తాడ్వాయి నిలయ ప్రముఖ్ ఆకుల సాంబయ్య పాల్గొని మాట్లాడారు. వర్షాకాలం దృష్ట్యా ఇండ్ల చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని, దోమతెరలు వాడాలని కోరారు. గిరిజనుల విద్యా, వైద్య గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలను భవిష్యత్ తరాలకు అందించడంలో తోడ్పాటు అందిస్తామన్నారు. ఈ ఆశ్రమంలో కోయ, గోత్తి కోయ నాయకపోడు , చెంచు కులాల వారు విద్యచదువుకునే విద్యార్థులకు 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఉచిత భోజనం, ఇతర వస్తువులతో కూడిన హాస్టల్ వసతి నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధ కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్
వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లకు దిశా నిర్దేశం

నవతెలంగాణ - ములుగు

రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలను పూర్తిచేసే అంశంపై జిల్లా ఎన్నికల అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి డిజిపి అంజని కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు.ములుగు జిల్లా కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎస్ క్రిష్ణ ఆదిత్య, ఐటిడిఏ పిఓ అంకిత్, ఎస్పీ గౌస్ ఆలంతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రధాన అధికారి మాట్లాడుతూ సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల



కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలని అన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా రెండో విడత ఓటర్ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. జిల్లాలో ఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, గత సాధారణ ఎన్నికల సమయంలో శాంతిభద్రత సమస్యలు వచ్చిన పోలింగ్ కేంద్రాలను, రాత్రి వరకు పోలింగ్ జరిగిన కేంద్రాలు గుర్తించాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులకి, వీఆర్వోలకు ఓటరు జాబితా రూపకల్పన ఏరోనేట్ 2.0, బిఎల్ఓ యాప్ పై అవగాహన కల్పించాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లా స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలు , పోలింగ్ కేంద్రాలు రూట్ మ్యాప్లతో కూడిన మ్యాపింగ్ సిద్ధం చేయాలని అన్నారు. ఈవీఎం, వివి ప్యాట్‌ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను గుర్తించి తగిన శిక్షణ కార్యక్రమాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు నూతనంగా నమోదు చేసిన ఓటర్ల వివరాలు, ఓటరు జాబితాలో వచ్చిన మార్పులు, తొలగించిన ఓటర్లను క్షేత్రస్థాయిలో జరిపిన ధ్రువీకరణ ప్రక్రియ వాటిపై నివేదిక తయారు చేసి సమర్పించాలని అన్నారు. దివ్యాంగులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వివరించాలని పేర్కొన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ ఉండాలని, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించాలని, అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించేలా యంత్రాంగాన్ని తయారు చేసుకోవాలని అన్నారు. డిజిపి అంజనీ కుమార్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ బందోబస్తు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, పక్కా ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఓఎస్‌డి అశోక్‌కుమార్, డిఆర్ఓ రమాదేవి, కలెక్టరేట్ ఏవో విజయ భాస్కర్, ఎలక్షన్ సెల్ డీటి విజయ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విగ్రహ ప్రతిష్టాపనకు ఎమ్మెల్యే విరాళం

నవతెలంగాణ-గణపురం

మండలం లోని వెంకటేశ్వర పల్లి గ్రామంలో ముదిరాజ్‌ల ఆరాధ్య దైవం పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహిచారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హాజరై ఆలయ ప్రతిష్ట నిర్మాణానికి రూ.25 వేలు అందించారు. అనంతరం ఎమ్మెల్యే గండ్రను ముదిరాజ్‌లు శాలువాతో సన్మానించారు. రాబోవు రోజుల్లో చెరువులు కుంటలు నిత్యం నీళ్లతో ఉండి వ్యవసాయదారులకు పంటలు పండాలని, చాపల ఉత్పత్తి ద్వారా ఆర్థిక లాభం జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి పార్టీ అధ్యక్షులు పోలుసాని లక్ష్మీ నరసింహా రావు, గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగిల్ల సమ్మయ్య, నాయకులు బొగ్గుల శంకర్, సారయ్య, సంపత్, పూర్ణచందర్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



సుభిక్షంగా ఉండాలి : జెడ్పీ చైర్మన్ పుట్ట

నవతెలంగాణ-మల్హర్‌రావు

మంథని నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మండలంలోని పెద్దతూండ్ల, కిషన్ రావుపల్లి, గాదంపల్లి గ్రామాల్లో బొడ్రాయి మారుకొలువు,గ్రామదేవతల ప్రతిష్టాపన కార్యక్రమాన్ని బుధవారం గ్రామస్తులు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జెడ్పీ చైర్మన్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రూ.20 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి అధ్యక్షుడు గొనె శ్రీనివాసరావు, సర్పంచ్ విజయ, ఉప సర్పంచ్ సుధాకర్, మంథని మార్కెట్ డైరెక్టర్ సమ్మయ్య నాయక్, నాయకులు రాఘవరెడ్డి, రమేష్, లక్ష్మన్, రాజు,సురేష్,రఘువరన్, సోషల్ మీడియా ఇన్‌చార్జి అక్కినవేన సుమన్ తదితరులు పాల్గొన్నారు.



మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలి : ఏపీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

వేసవిలో ఎండలు మండుతున్న నేపథ్యంలో మండలంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కింద నర్సరీల్లో పెంచుతున్న మొక్కలకు ఉదయం సాయంత్రం రెండు పూటలు నీరు పట్టి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఉపాధజహామయా ఏపీఓ గిరి హరీష్ ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లను, సిబ్బందిని ఆదేశించారు. బుధవారం మండలంలోని పెద్దతూండ్ల గ్రామపంచాయతీ పరిధి నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీఓ మాట్లాడారు. నర్సరీలో కలుపు మొక్కలు ఉంటే తీపించాలని సూచించారు. నర్సరీలో ఎత్తుగా ఉన్న మొక్కల్ని షిఫ్టింగ్ గ్రేడింగ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ అజ్మీర సంతోష్, వాచర్ పాల్గొన్నారు.



మొక్కలు నాటే స్థలాన్ని పరిశీలన

నవతెలంగాణ-మహదేవపూర్

అంబటి పెల్లి గ్రామపంచాయతీ పరిధి మేడిగడ్డ బ్యారేజ్ సమీపంలో ఉపాధి హామీ నిధుల కింద మొక్కలు నాటే స్థలాన్ని బుధవారం ఎంపీడీవో రవీంద్రనాథ్, ఎంపీపీ రాణిబాయిరామారావు పరిశీలించారు. జెసిబి ద్వారా ల్యాండ్ లెవెలింగ్ చేయించారు. వారి వెంట పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఇంజనీర్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, ఇరిగేషన్ ఇంజినీర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ రాజబాబు, తదితరులు ఉన్నారు.

కాంగ్రెస్ పార్టీ నుండి పస్రా సర్పంచ్ రాము సస్పెండ్ : సీతారాం నాయక్

నవతెలంగాణ-గోవిందరావుపేట



పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న పసర గ్రామ పంచాయతీ సర్పంచ్ ముద్ద బోయిన రామును కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయడంతో పాటు పార్టీ ప్రాథమిక సభ్యత్వం తొలగించినట్లు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాం నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని పస్రా గ్రామంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు బద్దం లింగారెడ్డి అధ్యక్షతన గ్రామ మెజారిటీ ప్రజల తీర్మానం మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ తరపున సర్పంచిగా గెలిచి పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నందున గ్రామ కమిటీ తీర్మాణం ప్రకారం పస్రా గ్రామ సర్పంచ్ ముద్దబోయిన రాముని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేస్తూ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భముగా మండల నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు, ఆదర్శాలకు గ్రామ ప్రజలకు అనుగుణంగా రాము పని చేయకుండా స్వంత నిర్ణయాలు తీసుకుంటున్నాడని అన్నారు. కనీసం పార్టీ పోరాటాల్లో పాల్గొనకుండా ఇతర పార్టీల నాయకులకు మద్దతు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ అభివద్ధిని కుంటుపరిచాడని అన్నారు. మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు గ్రామ మెజారిటీ తీర్మానం మేరకు అతన్ని పార్టీ నుండి తొలగిస్తూ, అతని ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేయకపోతే చర్యలు తప్పవని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, జిల్లా నాయకులు కణతల నాగేందర్ రావు, పాలడుగు వెంకటకష్ణ, పంగ శ్రీను, యాస సత్తిరెడ్డి, ఏనుగు సునీత, చొప్పదండి వసంత, అలుగుబెల్లి వెంకట స్వామి, మందాడి ఉత్తరయ్య, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రయివేట్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



విచ్చలవిడిగా బుక్స్ యూనిఫామ్స్ అమ్ముతున్న ప్రైవేటు యజమాన్యం పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్య క్షుడు బొడ్డు స్మరన్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో విచ్చలవిడిగా బుక్స్ అమ్ముతున్నారని అదేవిధంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో కనీస మౌలిక సదుపాయాలు లేవన్నారు. సరైన అనుమతులు లేకుండా జిల్లా వ్యాప్తంగా ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు యజమా న్యం ప్రభుత్వ నిబంధనలకు పట్టించుకోకుండా విచ్చలవిడిగా ఇంటింటికి తిరిగి అడ్మిషన్లు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుతల్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేట్ కార్పొ రేట్ విద్య సంస్థలు గుర్తింపు రద్దు చేయాలని ప్రైవేట్ కార్పొ రేట్ విద్యాసంస్థలు తనిఖీలు చేసి గుర్తింపు రద్దు చేయాలని అన్నారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీనుబాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు


కేంద్రం, రాష్ట్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దుద్దిళ్ల శ్రీనుబాబు ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం మండలంలోని తాడిచెర్ల, కొండంపేట గ్రామాల్లో పలు వివాహ శుభకార్యాలయాల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేంద్రములో బీజేపీ, రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలకు బుద్ధిచెప్పి అన్నివర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేసే కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య,కొండంపేట ఎంపిటిసి సభ్యురాలు ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ, జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఉప సర్పంచ్ చెంద్రయ్య, కాంగ్రెస్ నాయకులు కేశారపు చెంద్రయ్య, బొబ్బిలి రాజుగౌడ్, ఇందారపు ప్రభాకర్, మొగిలి, సమ్మయ్య, బూడిద సాగర్ పాల్గొన్నారు.



బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట

తల్లిదండ్రులు, స్థాని కులు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేయాలని సర్పంచ్ లావుడియా లక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యా యులు కే రఘురాం ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ లక్ష్మి హాజరై మాట్లాడారు. పిల్లలను బడిలో చేర్పించడం తల్లి దండ్రుల బాధ్యత అన్నారు. అనంతరం మండల విద్యాధికారి గొంది దివాకర్ మాట్లాడుతూ ఐదు సంవత్స రాలు దాటిన పిల్లలం దరినీ అంగన్వాడీ టీచర్లు ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్ చేయించాలని అన్నారు. హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు అన్న మేరి మాట్లాడుతూ తల్లి దండ్రులు విద్యార్థులను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాలని తెలిపారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు వై. కన్నయ్య కే. రమేష్ బి. సూర్య ఎస్.రాజు ఎంఆర్సి సిబ్బంది బి .విష్ణు, సిఆర్పి రజిత మరియు విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



మత్స్యశాఖ మహిళా అధ్యక్షురాలుగా రమ

నవతెలంగాణ-గణపురం

మండలం లోని గాంధీనగర్ గ్రామంలో బుధవారం మహిళా మాత్స్య సహకార సంఘము ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అధ్యక్షరాలుగా బొల్లా చిన్న రమ, ఉపాధ్యాక్షరాలుగా బొల్లా సుమలత, కార్యదర్శిగా పల్లబోయిన లావణ్య డైరెక్టర్లుగా పల్లబోయిన స్వప్న, బొల్లా సుమలత, పల్లబోయిన రమ, పల్లబోయిన దేవేంద్ర, బొల్లా సమ్మక్క, పల్లబోయిన అనితను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఎన్నికల అధికారి వగడాల రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య. ఉపసర్పంచ్ పల్లబోయిన కృష్ణం రాజు, కుల పెద్దమనుషులు బొల్లా బాలకృష్ణ, పల్లబోయిన పెద్ద స్వామి. బొల్లా సుదర్శన్, బొల్లా సురేష్, పల్లబోయిన సంపత్ పాల్గొన్నారు.

తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించాలి

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మండల ప్రత్యేక అధికారి జెడ్పీసీఈఓ రఘువరన్ అన్నారు. మహాదేవపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నేడు (గురువారం) చేపట్టబోయే తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవం సమర్థవంతంగా నిర్వహించేందుకు సన్నాహ సమావేశం బుధవారం నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎంపీపీ రాణి బాయ్ అధ్యక్షతన దిశానిర్దేశం చేశారు. మండల ప్రత్యేక అధికారి జెడ్పీసీఈఓ రఘువరన్, డీఆర్‌డీఓ పురుషోత్తం హజరై మాట్లాడారు. తెలంగాణ పల్లెలు సాధించిన ప్రగతిని ప్రజలకు వివరించాలన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని సన్మానించాలని అన్నారు. అనంతరం డిఆర్‌డిఓ పురుషోత్తం మాట్లాడుతూ జూన్ 19న హరిత దినోత్సవం నిర్వహణకు ఫీల్డ్ అసిస్టెంట్లు పంచాయతీ సెక్రటరీలు సమాయత్తం కావాలని అన్నారు. ప్రతి గ్రామంలో 1000 మొక్కలు నాటేందుకు



ఎంపిక చేసిన ప్రదేశంలో రేపటి నుండి ఉపాధి హామీ కూలీల ద్వారా గుంతలు తవ్వించాలని అన్నారు. అనంతరం 19న తవ్విన గుంతలలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీడీవో రవీంద్రనాథ్, మండల పంచాయతీ అధికారి ప్రసాద్, ఉపాధి హామీ ఎపిఓ రమేష్, సమస్త గ్రామ పంచాయతీల కార్యదర్శిలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు

పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

ఆదివాసి గిరిజన సంఘం
జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్

నవతెలంగాణ-పలిమెల

పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక ఇచ్చిన పిలుపులో భాగంగా బుధవారం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం, సీఐటీయూ, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం,కేవీపీఎస్, డీవైఎఫ్ఐ, జీఎంపీఎస్ ఐద్వా ఆధ్వర్యంలో పలిమెల మండలంలో ఇంటింటి సర్వే నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ.. పలిమెల మండలం గత ఏడాది గోదావరి ఉప్పొంగి జలదిగ్బంధంలో అనేక గ్రామాలు మునిగిపోయి ప్రజలు బిక్కు బిక్కున కాలం వెళ్లదీసారని అన్నారు. అప్పుడు జిల్లా యంత్రాంగం సందర్శించి 50 రోజులలో శాశ్వత పరిష్కారం చేస్తామని జిల్లా కలెక్టర్ హామీ ఇచ్చి పరిష్కరించడంలో విఫలమయ్యారని గుర్తు చేశారు, మళ్లీ వర్షాకాలం సమిపిస్తున్నందున ప్రజలు ఏమి చేయాలో తెలియక ఆందోళన చెందుతున్నారని అన్నారు. తుపాకుల గూడెం ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్‌తో మరింత ప్రమాదం పొంచి ఉందని అన్నారు. విపత్తుల నిర్వహణ చట్టం ప్రకారం



సురక్షిత ప్రాంతాలలో శాశ్వత ఇండ్ల నిర్మాణాలు చేపట్టి ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ఇండ్ల స్థలాలు ఇచ్చి, ఇండ్ల నిర్మాణాల కోసం కేంద్రం ఇస్తానన్న రూ.10 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదున్నర లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జనాన్ని సమీకరించి ఆందోళన పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.ఈ నెల 19న పలిమెల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కర్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు సూదుల.శంకర్, మండల కార్యదర్శి పెద్ది.శేఖర్, నాయకపోడ్ సేవ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కల్వపల్లి సుధాకర్, కాపుల సంతోష్, వెంకటయ్య, కాపుల. సారయ్య కల్వాపల్లి లింగమూర్తి, అంజిబాబు, తదిరులు ఉన్నారు.

ఉత్తమ వైద్యాధికారిగా సుకుమార్‌కు అవార్డు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండల కేంద్రంలోని పీహెచ్‌సీ డాక్టర్ సుకుమార్ ఉత్తమ వైద్యాధికారిగా బుధవారం కలెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకున్నారు. మండలంలోని మారుమూల గ్రామమైన సండ్రగూడెం గ్రామంలో రైతు కుటుంబంలో డాక్టర్ సుకుమార్ పుట్టారు. వైద్య విద్యను అభ్యసించి సొంత మండలంలో ప్రజలకు వైద్య సేవలు అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. విధుల్లో ఉన్న సమయంలో వైద్య సేవలు అందించడమే కాకుండా డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా ప్రజలు వైద్యపరంగా సేవలందించి వారి అభిమానాన్ని చురగొన్నారు. డాక్టర్ సుకుమార్ ఉత్తమవైద్యాధికారిగా ఎంపిక కావడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ మాట్లాడుతూ ఉత్తమ అవార్డు బాధ్యతను మరింత పెంచిందని అన్నారు.



2023-24 వానాకాలం సీజన్‌పై అవగహన

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రగతి భవన్, తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా వ్యవసాయశాఖ కార్యాలయంలో తెలంగాణ ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల నిర్వాహకులతో 2023-24 వానా కాలం సీజన్‌పై అవగహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఏడిఎ శ్రీనివాస్ రాజ్ , వివిధ మండలాల మండల వ్యవసాయ శాఖ అధికారులకు, ఏఆర్ఎస్‌కే నిర్వహకులకు దిశానిర్దేశం చేశారు. సీజన్‌కి ముందస్తు ప్రణాళికాతో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచుకొని జిల్లా రైతాంగానికి నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్లు, బిల్లు బుక్స్ తగిన విధంగా మెయింటైన్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆగ్రోస్ అధికారి దోయిపడి శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. తమ ఆగ్రోస్ కేంద్రాలు మండలానికి రెండు గాని మూడు కేంద్రాలు గానీ రైతులకు అందు



బాటులో ఉన్నాయని అన్నారు. నాణ్యతలో పేరుగాంచిన కంపెనీలతో ఒప్పందం చేసుకొని విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, ఆర్గానిక్ ప్రొడక్ట్స్, టార్పలిన్లు, స్ప్రేయర్స్, డ్రోన్స్ , రోటవేటర్లు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు అందిస్తున్నామన్నారు. ఈ సేవలను జిల్లా రైతుల అందరూ వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఏఆర్ఎస్‌కే నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌కు ఉత్తమ ఫార్మసిస్ట్ అవార్డు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వినోద్ ఉత్తమ ఫార్మసిస్ట్ అవార్డు కలెక్టర్ కృష్ణ ఆదిత్య చేతుల మీదుగా బుధవారం అందుకున్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నేటి వైద్య ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులను గుర్తించి ప్రభుత్వం అవార్డులు ప్రకటించింది. దీనిలో భాగంగా పసర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన వినోద్ కు ఉత్తమ ఫార్మసిస్ట్ అవార్డు అందుకున్నారు. వినోద్ ఉత్తమ ఫార్మసిస్ట్ అవార్డు అందుకోవడంతో మిత్రులు శ్రేయోభిలాషులు తోటి



ఉద్యోగులు, బంధువులు పెద్ద సంఖ్యలో వినోద్‌కు అభినందనలు తెలిపారు. ఈ అవార్డు తన బాధ్యతను మరింత పెంచిందని అన్నారు. తనకు సహకరించిన వారందరికి ధన్యవాదాలు తెలిపారు.



ఘనంగా అక్షరాభ్యాసం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని బుదవారం ఘనంగా నిర్వహించనట్లు మండల విద్యాశాఖ అధికారి లకావత్ రాజేష్‌కుమార్ తెలిపారు. మండలంలోని నాలుగు కాంప్లెక్స్ పాఠశాలలైన కమలాపురం, మంగపేట, తిమ్మంపేట, రాజుపేట పాఠశాలల సముదాయాల్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సుమారు 66 మంది విద్యార్థులకు సామూహికంగా అక్షరాభ్యాసం చేయించినట్లు ఎంఈఓ తెలిపారు. కమలాపురం కాంప్లెక్స్ పరిధిలో మండల విద్యాశాఖాధికారి లాకావత్ రాజేష్ కుమార్, మంగపేట కాంప్లెక్స్ పరిధిలో పొదెం మేనక, తిమ్మంపేట కాంప్లెక్స్ పరిధిలో కూరాకుల రవి, రాజుపేట కాంప్లెక్స్ పరిధిలో గడ్డం శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమాలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు రాయప్ప, నర్సింహా, వెంకట రమణ, మధు, కేశవరావు, శారద, సుమలత, స్రవంతి, రాజు, రాజేశ్వరరావు, నాగేశ్వరరావు, హరినాథ్, వెంకటేశ్వర్లు, అనంతరావు, రాజమౌళి, ప్రవాహ, మాధురి, రవికుమార్, చందర్ సింగ్, ప్రవీణ్, స్వామిలు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది : ఎంపీపీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

అధైర్య పడవద్దు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్లలో ఇటీవల అనారోగ్యంతో చనిపోయిన బొంతల ముత్తిరాజం కుటుంబాన్ని ఎంపిపి బుధవారం పరమార్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం

నవతెలంగాణ-మహదేవపూర్

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రాణి బాయి, జడ్పిటిసి గుండాల అరుణ రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సూపరింటెండెంట్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆసుపత్రిలో రోగులకు అన్ని రకాల వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని అన్నారు. రోగులకు వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్య సూచనలతోపాటు మూడు పుటలు భోజనం అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు ప్రశాంత్ రెడ్డి, కాలేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వామన్ రావు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

నీట్ యుజీలో వరంగల్‌కు చెందిన ఆకాష్

- బైజూస్ విద్యార్థి ప్రహర్ష్ పటేల్ ఆల్ ఇండియా ర్యాంక్ 285

నవతెలంగాణ-వరంగల్

వరంగల్లోని ఆకాష్ బైజూస్ విద్యార్థి ప్ర హర్ష్ పటేల్ కొతం, ఆకాష్ బైజూస్ కు గర్వ కారణంగా నిలుస్తూ అత్యంత ప్రతిష్టాత్మకమైన జాతీయ ప్రవేశ పరీక్ష (నీట్) యుజీ 2023లో ఆల్ ఇండియా ర్యాంక్ 285 సాధించి తన తల్లిదండ్రులకు, ఇనిస్టిట్యూట్ వద్ద మొత్తం సిబ్బందికి గర్వకారణంగా నిలిచాడు. ప్రతిష్టాత్మకమైన వైద్య ప్రవేశ పరీక్షలో 720కు గాను 700 మార్కులు అతను సాధించాడు. ఆకాష్ ఇనిస్టిట్యూట్ తనకు ఎంతగానో తోడ్పడిందని, వారి కోచింగ్, కంటెంట్ కారణంగానే అతితక్కువ సమయంలోనే విభిన్న మైన బోధనాంశాలను మెరుగ్గా ఆకలింపు చేసుకోవడం సాధ్యమైందని అతను వెల్లడించాడు. ప్రహర్ష్ పటేల్ కొతంను అభినందించిన ఆకాష్ ఎడ్యు కేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) సీఈఓ అభిషే క్ మహేశ్వరి మాట్లాడుతూ... అసాధారణ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని తాము అభినందిస్తున్నామన్నారు. ప్రహర్ష్ సాధించిన విజయం, అతని కష్టం, అంకిత భావంతో పాటుగా అతని తల్లిదండ్రుల మద్దతు, తగిన మా ర్గనిర్దేశనం చేసిన ఫ్యాకల్టీ, అలాగే ఇనిస్టిట్యూట్ అందించిన మద్దతు గురించి వెల్లడిస్తుందన్నారు. భవిష్యత్లో మరిన్ని విజయాలను ప్రహర్ష్ సాధించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. ఆకాష్ ఎడ్యు కేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ (ఏఈఎస్ఎల్) రీజనల్ డైరెక్టర్ ధీరజ్ మిశ్రామాట్లాడుతూ... అసాధారణ విజయం సాధించిన తమ విద్యా ర్థులందరికీ అభినందనలు తెలుపుతున్నామన్నారు.

మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-సంగెం

ఈనెల 17న మంత్రి కేటీఆర్ వరంగల్ పర్యటనలో భాగంగా గీసుకొండ, సంగెం మండలాల పరిధిలోనీ కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్కులో నూతనంగా ఏర్పాటు చేయనున్న యంగ్‌వన్ కంపెనీ నిర్మాణ పనులకు మంత్రి కెటిఆర్ శంఖుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా బుధవారం ఉదయం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సంబంధిత అధికారులతో కలిసి టెక్స్ టైల్ పార్కును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరిశీలనలో భాగంగా ఏర్పాట్లపై అధికారులకు పలుసూచనలు చేశారు. ఈకార్యక్రమంలో రెడ్ క్రాస్ చైర్మన్ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ పోలీస్‌ధర్మారావు, మామునూరు ఏసీపీ కపాకర్, చింతలపల్లి ఎంపీటీసీ బొమ్మ పావని యుగంధర్, టీఎస్ఐఐసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా.. కాంగ్రెస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-నెక్కొండ

మండలం సూరిపల్లి బీఆర్ఎస్‌కు చెందిన సూరిపల్లి సొసైటీ మాజీ వైస్ చైర్మన్ మేకల కొమురెల్లి బీఆర్ఎస్‌కి రాజీనామా చేసి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి ఏఐసీసీ సభ్యుడు, నర్సంపేట మాజీ శాసన సభ్యుడు దొంతి మాధవ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కొమురవెల్లికి మాధవరెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో పండ్ల పంపిణీ



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం లో భాగంగా ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ బుధవారం రోగులకు పండుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేనివిధంగా వైద్య ఆరోగ్య విభాగంలో విశిష్ట పథకాలను అమలు చేశారు.తెలంగాణ ఏర్పడే నాటికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సంఖ్య దాదాపు 17,000 ఉంటే నేడు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల సంఖ్య దాదాపు 60 వేలకు చేరింది ఇది తెలంగాణ ప్రభుత్వ ఘనత అని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసిఆర్ కిట్ ప్రవేశపెట్టి ఆడబిడ్డ పుడితే 13000 మూగ బిడ్డపై పుడితే 12000 అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అన్నారు. అమ్మ ఒడి, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ప్రతి బాలింతకు గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిస్తుంది అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన అమ్మకు ఆత్మీయతతో బిడ్డకు ప్రేమతో కెసిఆర్ కిట్ అందజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో జిఎంహెచ్ సుపరిండెంట్ విజయలక్ష్మి గారు, కార్పొరేటర్లు చెన్నం మధు, భైరీ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీసీబంధు జాబితాలో ముదిరాజ్‌లను చేర్చాలి

నవతెలంగాణ-వేలేరు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు ఇచ్చే ఆర్థిక సహాయంలో ముదిరాజ్‌లను చేర్చకపోవడం తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగ ముదిరాజ్ లను అవమానించడమేనని, ముదిరాజ్ లు బిసి కులాల్లో లేరా? అని కొరివి వృషస్వామి సేవా సమితి స్టేషన్ ఘనపూర్ నియోజక ఇంచార్జి వనం సాంబయ్య ముదిరాజ్ మండలకేంద్రం వేలేరులో బుధవారం అన్నారు. తెలంగాణలో అత్యధిక ఓటింగ్ శాతం ఉన్న ముదిరాజ్‌లను విస్మరించడం సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వానికి సరైందికాదన్నారు. వెంటనే సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతీసుకుని బీసీలకు ఇచ్చే ఆర్థిక సహాయంలో ముదిరాజ్‌లను చేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల కొరివి కష్ణస్వామి సేవా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కొరివి కష్ణస్వామి సేవా సమితి మండల గ్రామాల బాధ్యులు ఉన్నారు.

కామ్రేడ్ నర్ర రమేష్ మృతి పార్టీకి తీరని లోటు

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నలిగంటి రత్నమాల

నవతెలంగాణ-మట్టెవాడ

పేదల కోసం జీవితాంతం పనిచేసిన కామ్రేడ్ నర్రా రమేష్ మృతి సీపీఎం పార్టీకి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యద ర్శి వర్గసభ్యులునలుగంటి రత్నమాల అన్నారు. సీపీఎం పార్టీ నా యకులు నర్రారమేష్ బుధవారం మరణించగా ఆయన మృ తదేహానికి సీపీఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళలర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తూర్పు కోటలో పుట్టిన కామ్రేడ్ నర్ర రమేష్ పేదల కోసం పోరాడాడని వ్యవసాయ కార్మికుల, మిల్లు కార్మికుల సమస్యలపై ఉద్యమించా రని, స్థానిక ప్రజా సమస్యలపై అనేక ఆందోళనలు నిర్వహించారని, ఆయన మ రణం ప్రజలతో పాటు సీపీఎం పార్టీకి తీరని లోటని అన్నారు. ఖిలావరంగల్ ఏరియా కమిటీ సభ్యులు తగరపు వేణు మాట్లాడుతూ ఎత్తిన జెండా దించమని, పార్టీ ఆశయ సాధన కోసం ముందుండి పోరాడిన గొప్ప వ్యక్తి నర్ర రమేష్ అని ఆయన మరణం అందరికీ తీరనిలోటన్నారు. నివాళలర్పించిన వారిలో ఖిలా వరంగల్ ఏరియా కమిటీ సభ్యులు వల్లందాసు దుర్గయ్య, శేఖర్, ఆవుల ఉదయ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత సంఘాలపై ప్రభుత్వం శీతకన్ను



నవతెలంగాణ-శాయంపేట

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ చేనేత కార్మికుల తలరాతలు మారడం లేదని, చేనేత సంఘాలపై ప్రభుత్వం శీతకన్ను ప్రదర్శిస్తుందని కార్మిక సంఘం నాయకులువంగరి సాంబయ్య, దాసరి సమ్మయ్య బాసాని లక్ష్మీనారాయణలు ప్రభుత్వాన్ని విమర్శించారు. మండల కేంద్రంలోని చేనేత సొసైటీలో బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత ముడి సరుకులపై జీఎస్టీ విధించడం వల్ల చేనేత వస్త్రాలకు ధరలు పెరగడంతో మార్కెట్‌లో డిమాండ్ తగ్గిందన్నారు. చేనేతవృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కార్మికులు జీవనోపాధి కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్లలో 1400 మంది కార్మికులు మరణించారని గుర్తు చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల కూలీ రేట్లు పెంచుతూ ప్రకటన చేసిందని, మే 1 నుండి 30 శాతం కూలీరేట్లను పెంచుతున్నామని టెస్కోఅధికారులు ఉత్తర్వులు జారీ చేసినప్పటికీ, చేనేత సొసైటీలు మాత్రం పెరిగిన కూలీరేట్లను అమలు చేయడం లేదని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కార్మికులకు చేతి నిండా పని కల్పించి మొదటి వారంలో వేతనాలు ఇవ్వాలని, పెంచిన వేతనాలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు బాసాని నవీన్, వనం సదానందం, పూల ఐలుమల్లు, గొట్టిముక్కల పురుషోత్తం, కార్మికులు పాల్గొన్నారు.

మొరాయిస్తున్న సర్వర్లు - ప్రజల ఇబ్బందులు

తెలంగాణలో సర్వర్ల డౌన్ పేరుతో బీసీలకు మరోసారి మోసం

ధృవీకరణ పత్రాలకై ఇబ్బందులు పడుతున్న బీసీలు

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ సర్వర్ల డౌన్ తో ప్రజలు అవస్థలు పడుతున్నారు. మరోవారం రోజులు మాత్రమే వెనకబడి వర్గాల కుల వత్తులకు, చేతి వృత్తులకు ప్రభుత్వం చేస్తున్న లక్ష రూపాయల ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 20న చివరి తేది కావడంతో తహశీల్దార్ కార్యాలయాల్లో, మీసేవల చుట్టూ ప్రజలు క్యూ కడుతున్నారు. దీంతో తీవ్ర అంతరాయం ఏర్పడింది. అయితే సర్వర్లు మొరాయించడంతో సేవలు మందకోడిగా సాగుతు న్నాయి. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఆఫీసుల వద్ద పడిగాపులు కాస్తున్నారు. దరఖాస్తులకు గడువు మరోవారం రోజులు మాత్రమే ఉండటంతో కావాలనే బీసీలకు అవకాశం వచ్చిన ఈ పథకాన్ని అందకుండా చేస్తున్నారని కొందరు వాపోతున్నారు. సర్వర్లు పని చేయకపోవడంతో దస్తావేజులను చేయడం ఆలస్యం అవుతుందని అధికారులు అంటున్నారు. అయితే చివరి తేది గడువు నిర్ణయాన్ని, వయస్సుకు సంబంధించిన కాలమ్‌ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని పలువురు కోరుతున్నారు.

చెరువుకు హద్దులు వేయాలని వినతి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని గోవిందాపూర్ గ్రామ పంచాయతీ పరిధి శంషాబాద్ గ్రామ రెవెన్యూ కి చెందిన తుమ్మలకుంట చెరువు ఆయకట్టు దారులు సింగరబోయిన రమేష్ చెరువు శిఖం కాస్తు చేస్తూ కబ్జా చేస్తున్నాడని అక్రమన జరుగుతుందని చెరువను కాపాడి ఆయకట్టు కింద 30 ఎకరాల పారకము కలదని తెలుపుతూ చెరువు సర్వే చేసి హద్దులను నియమించాలని తహశీల్దార్ దూలం మంజులకు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సంపత్ రావు, రవి, రాజేందర్, స్వామి, వీరభద్రం, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సన్నద్ధత పకడ్బందీగా నిర్వహించాలి

రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్‌రాజ్



నవతెలంగాణ-వరంగల్

రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ కు సన్నద్ధత కార్యక్రమాలను పూర్తిచేసే అంశంపై జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధానఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికలఅధికారి వికాస్‌రాజ్ డీజీపీ అంజనీకుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్‌లతో అసెం బ్లీ ఎన్నికల సన్నద్ధత సమావేశంపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు.ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలో రాబోయే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధ కార్యక్రమాలను పర్యవేక్షించేందుకు భారత ఎన్నికల కమిషన్ జూన్ 23న ప్రత్యేక సమావేశం నిర్వహిస్తుందని, దీనికోసం సంపూర్ణ సమాచారంతో సిద్ధం కావాలన్నారు. అక్టోబర్ 1 నాటికి 18ఏళ్లు నిండిన ప్రతీఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటర్ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివర కు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారుచేయాలని ఆయన సూచిం చారు. ఓటరు జాబితా రూపకల్పనలో సర్వీస్ ఓటర్లు, తొల గించిన ఓటర్ల క్షేత్రస్థాయి ధ్రువీకరణ, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ పై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. జిల్లాలోఓటర్లకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన, గత సాధారణ ఎన్నికల సమయంలో శాంతిభద్రత సమస్యలు వచ్చిన పోలింగ్ కేంద్రా లను, రాత్రి వరకు పోలింగ్ జరిగిన కేంద్రాలు క్రిటికల్ గుర్తించాలని సూచించారు. బూత్‌స్థాయి అధికారులకి, వీఆర్వోలకు ఓటరుజాబితా రూపకల్పనఏరోనేట్ 2.0, బిఎల్ఓయాప్‌పై అవగాహన కల్పించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లా స్థాయిలో అసెంబ్లీ నియోజకవర్గాలు, పోలింగ్ కేంద్రాలు రూట్ మ్యాప్లతో కూడిన మ్యాపింగ్ సిద్ధం చేయాలన్నారు.

ఈవీఎం, వీవీ ప్యాట్‌ల ఫస్ట్‌లెవెల్ చెకింగ్ ప్రక్రియ పూర్తిచేయాలని, ఎన్నికల నిర్వహణకు అవసరమైన మానవ వనరులను గుర్తించి వారికి తగిన శిక్ష ణ కార్యక్రమాలను ప్లాన్ చేసు కోవాలని ఆయన సూచించారు. గత ఎన్నికల నుంచి ఇప్పటివరకు నూతనంగా నమోదుచేసిన ఓటర్ల వివరాలు, ఓటరు జాబి తాలో వచ్చిన మార్పులు, తొలగించిన ఓటర్లను క్షేత్రస్థాయిలో జరిపిన ధ్రువీకరణ ప్రక్రియ వాటిపై నివేదిక తయారు చేసి సమర్పించాలని, దివ్యాంగులు, సెక్స్ వర్కర్స్, ట్రాన్స్ జెండర్లకు ఓటు హక్కు కల్పన కోసం చేసిన ప్రత్యేక కార్యక్రమాలను వివరించాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వెబ్ కాస్టింగ్ ఉండాలని, కౌంటింగ్ కేంద్రాలను గుర్తించాలని, అమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల ఖర్చులను పర్యవేక్షించేలా యంత్రాంగాన్ని తయారు చేసుకోవాలని వారికి అవసరమైన శిక్షణ అందిం చాలని ఆయన పేర్కొన్నారు.

డీజీపీ అంజనీకుమార్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్ని కలకు సన్నద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ బందోబస్తు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, పక్క ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధంకావాలని ఆయన సూచిం చారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య, జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఒక్కరు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

కొలనుపల్లి ఉత్సవాల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



నవతెలంగాణ-రాయపర్తి

మండలంలోని కొలనుపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర, సీతారామ, లక్ష్మణ, సుబ్రహ్మణ్య, నవగ్రహ,పంచముఖ ఆంజనేయ గణపతి,నందిధ్వజశిఖర ప్రతిష్ఠ ఉత్సవాలకు బుధవారం పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌నిర్మాణానికి శంకుస్థాపన చేసి, నిర్మాణ దశలో ఉన్న గౌడ కులస్తుల కాటమయ్య గుడి నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని సూచించారు. గ్రామస్తులు ఇంత పెద్దస్థాయిలో ఉత్సవాలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వంసైతం దేవాలయాలఅభివృద్ధికి మొదటి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. గ్రామస్తులు ఏకతాటిపై నిలిచి ప్రణాళిక ప్రకారం దైవభక్తితో కార్యక్రమాలు నిర్వహించుకోవడం అభినందనీయమని వ్యాఖ్యానిం చారు. ఆయనతోపాటు ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ ఆలకుంట రాజేందర్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూసమధు, మాజీ జడ్పీటీసీ వంగల యాకమ్మ నర్సయ్య, నిర్వాహకులు గందే ప్రభాకర్, చకినాల అనిల్ కుమార్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టుల, సామాజిక శక్తుల ఐక్యతను పెంపొందించండి

ఎంసీపీఐ(యూ) జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అశోక్ ఓంకార్



నవతెలంగాణ-హనుమకొండ

దోపిడి రహిత సమాజ స్థాపన కోసం కమ్యూనిస్టులను ఐక్యం చేసేందుకు ఎంసీపీఐ(యూ) కృషి చేయాలని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. బుధవారం ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ షేక్ నజీర్ అధ్యక్షతన స్థానిక హన్మకొండ జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి స్వగృహంలో జరిగింది. ఈసమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ ప్రసంగిస్తూ కష్టజీవుల పక్షాన ఉండాల్సిన సీపీఎం, సీపీఐ పార్టీలు ప్రజా పోరాటాలు నిర్వహిస్తూనే ఎన్నికల సమయంలో అవకాశవాద రాజకీయాలకు పాల్పడడం, కమ్యూనిస్టుల ఐక్యతకు విఘాతం కలిగిస్తున్నదని, ఈక్రమంలో వారి ఉనికిని వారే కోల్పోతున్నారని ఇప్పటికైనా ఆప ద్ధతి మార్చుకోవాలని కోరారు. అవినీతి మతోన్మాద ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఐక్య ఉద్యమాలను పెంపొందించాలని కోరారు. ఎన్నికల కోసమే మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, గతఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించి అందుకు విరుద్ధమైన పాలన కొనసాగించిందని, అత్యంత ప్రమాదకరంగా మతోన్మాద హత్యల, అనైతిక చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన సభ్యుల కొనుగోళ్లలో ఆరితేరిందన్నారు. సమరశీల పోరాటాల ద్వారానే పాలకుల దోపిడీ విధానాలకు అడ్డుకట్ట వేయగలుగుతామన్నారు. మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ లైంగిక దాడులను బహిరంగ పరిచినా కనీస చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజా వ్యతిరేక పాలకులకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం నింపి తగిన బుద్ధి చెప్పే విధంగా నిర్మాణాత్మక ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ గాదగోని రవి, పొలిట్‌బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్ కుంభం సుకన్య, వస్కుల మట్టయ్య, ఎన్‌రెడ్డి హంసారెడ్డి, పెద్దారపు రమేష్, తుకారాం నాయక్ పాల్గొన్నారు.

స్వరాష్ట్రంలో వైద్యరంగంలో గుణాత్మక మార్పులు : నన్నపనేని



నవతెలంగాణ-మట్టెవాడ

2014 ముందు రాష్ట్రంలో నాలుగుమెడికల్ కళాశాలలు ఉండేవని నేడు జిల్లాకు ఒకమెడికల్ కళాశాలతోపాటు బస్తి దావఖానాలు ప్రా రంభించుకోవ డంతో స్వరాష్ట్రంలో వైద్యరంగంలో ఎంతో గుణాత్మక మార్పులు వచ్చాయిని వరం గల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా 37వ డివిజన్ గిరిప్రసాద్‌నగర్‌తో పాటు 18వ డివిజన్ క్రిస్టియన్ కాలనీల్లో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన 'బస్తీ దవాఖాన'ను వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, అదనపు కలెక్టర్ అశ్వినితానాజీవాకడే, జిల్లా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, కార్పొరేటర్లు బోగి సువర్ణసురేష్, వాస్కుల బాబులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే, జిల్లా అధికారులకు స్థానిక ప్రజల బతుకమ్మలు, బోనాలు, పీరిమ్మలు, మహిళా కోలాటం టీమ్, టపాసులు, డీజేసౌండ్స్‌తో ఘన స్వాగతం తెలిపారు. ముందుగా గిరిప్రసాద్ నగర్‌లోని నూతనంగా నిర్మాణం చేసుకున్న బస్తీ దవాఖానను, అనంతరం క్రిస్టియన్ కాలనీలోని నూతన బస్తి దావఖానను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అలాగే ల్యాబ్‌ను అదనపు కలెక్టర్, మెడికల్ ఆఫీసర్ రూమ్ జిలా మెడికల్ ఆఫీసర్, మెడికల్ షాపును స్థానిక కార్పొరేటర్, స్టోర్ రూమ్‌ని స్థానిక కాలనీ అధ్యక్షులు ఉల్ఫాత్‌లు రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో వైద్యరంగంలో గుణాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని ఓరుగల్లు నగరం మెడికల్ హబ్ గా తీర్చిదిద్దబడిందన్నారు. బస్తీ దవాఖాన, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, నిమ్స్ అదనపు బ్లాకులు, కంటి వెలుగు, కెసిఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్స్, పోష్టికాహారం, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి అనేక పనులతో ప్రజలందరికి నాణ్యమైన వైద్యం అందిస్తూ ముందుకు పోతున్నామన్నారు.

రూ.1200 కోట్లతో 23 అంతస్తులలో వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం అత్యంత వేగంగా జరుగుతున్నదని, రాబోయే కాలంలో ప్రభుత్వం అత్యాధునిక వసతులతో కూడిన వైద్యం ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తుందన్నారు. వైద్యంతో పాటు నూతన కలెక్టరేట్ నిర్మాణంతో పేదలు ఎక్కువగా ఉన్న క్రిస్టియన్ కాలనీలో రూపురేఖలు మారనున్నాయన్నారు. అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ, జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్, స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్‌లు మాట్లాడారు.

ఈకార్యక్రమంలో నూతన దవాఖాన డాక్టర్ విలాసాగరం అనూష, అర్చన, పక్స్ చైర్మన్ కేడల జనార్దన్, 41వ డివిజన్ కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి, డివిజన్ అధ్యక్షులు విజయ్, డివిజన్ ఇంచార్జ్ బిల్లా రవి, స్థానిక నాయకులతో పాటు కార్యకర్తలు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన కేసీఆర్‌కు దుర్గతే : ఈటెల



నవతెలంగాణ-హసన్‌పర్తి

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన సీఎం కేసీఆర్ రాబోయే ఎన్నికల్లో దుర్గతి తప్పదని హుజురాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్‌కేంద్రం హసన్‌పర్తిలో బీజేపీ కార్యాలయం పూజా వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు ముందుగా కార్యాలయం ముందు పార్టీ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ఎంతో మంది ఉద్యమకారులకు ద్రోహంచేసి స్వార్థ రాజకీయాల కోసం సీఎం కేసీఆర్ బీఆర్ఎస్‌తో తిరిగి కొత్త నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. ఉద్యమ ద్రోహికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. నాటకాలతో రాజకీయం చేసే రోజులు పోయాయని నమ్మకంతో పనిచేసే నాయకులకే ప్రజల్లో మంచి గుర్తింపు ఉంటుందన్నారు.

ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ హనుమకొండ జిల్లా భాజపా అధ్యక్షురాలు రావు పద్మ, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, వరంగల్ పార్లమెంటు కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, నాయకులు అశోక్, రాజు, రమేష్, గురుదత్తు, లావణ్య, శివకళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మృతి

నవతెలంగాణ-ఖానాపురం

కుటుంబ సమస్యలు తాళలేక వ్యక్తి పురుగుల మందు తాగి బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందిన ఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్ఐ పిట్టల తిరుపతి కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. మండల కేంద్రానికి చెందిన కన్నె యాకయ్య (35) నూతనంగా నిర్మించుకుంటున్న సొంత ఇంటి విషయంలో ఏర్పడిన కుటుంబ తగాదాలు తాళలేక మంగళవారం సాయంత్రం పురుగులమందు సేవించగా గమనించిన స్థానికులు ప్రభుత్వ వాహనంలో నర్సంపేటఏరియా ఆసుపత్రికి అక్కడ నుండి ఎంజీఎంకు తరలించగా చికిత్సపొందుతూ బుధవారం మృతిచెందాడు. మృతుడికి భార్య శ్వేత, కుమారుడు దుర్గాప్రసాద్, కూతురు పూజిత ఉన్నారని తెలిపారు.

వరంగల్ ఎంజీఎంలో ఘనంగా దశాబ్ది వేడుకలు

రోగులకు పండ్లు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ రాష్ట్రఅవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్య ఆరోగ్యశాఖ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని బుధవారం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో 1070మంది రోగులకు వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పండ్లు పంపిణీ చేశారు. ఆస్పత్రికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు వరంగల్ ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్, వివిధ విభాగాల అధిపతులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెరుగైన వైద్యాన్ని అందిస్తుందని,ప్రభుత్వ ఆసుపత్రులలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతున్నాయన్నారు. అత్యుత్తమైన వైద్యులు ప్రభుత్వ ఆసుపత్రులలో పేదలకు మెరుగైన వైద్యచికిత్సలు అందిస్తున్నారన్నారు. ఆరోగ్యవంతమైన తెలంగాణ లక్ష్యంగా వైద్యాధికారులు పని చేస్తున్నట్లుగా ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ పరుశరామ్, ఆర్ఎంఓలు డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మురళి, డాక్టర్ దిలీప్, వివిధ విభాగాల హెచ్ఓడిలు, వైద్యులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జీడబ్ల్యుఎంసీ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా



నవతెలంగాణ-వరంగల్

అధికారులు సమన్వయంతో పనిచేసి మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని బల్దియాకమిషనర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. ఈనెల 17న రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మంత్రి కేటీఆర్ నగరంలోని వివిధ ప్రాంతాలలో ప్రారంభోత్సవాలు, శంకుస్థా పనలు నిర్వహించనున్న వేళ బుధవారం ప్రదాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహిం చుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ వివిధ అభివద్ధి పనుల ను శరవేగంగా పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని, మంత్రి పర్యటించు ప్రాంతాలలో శానిటేషన్ సంబంధ పనులతో పాటు హార్టికల్చర్,ఇంజనీరింగ్ సంబంధ పనులు పూర్తి చేసి సన్నద్ధంగా ఉండాలని, ఉర్సుగుట్ట ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన నిర్వహించనున్న నేపద్యంఅందుకు సంబంధించిన ఏర్పాట్లు చేయాలని, కార్పొరేషన్ చేపట్టి పూర్తిచేసిన అభివృద్ధి కార్యక్రమాలఫోటోల సమా హారంతో ఫోటో ఎగ్జిబిషన్‌ను ఉర్సుగుట్ట వద్ద ఏర్పాటు చేయాలని కమిషనర్ అ ధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు కృష్ణారావు,ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సీహెచ్ఓ శ్రీనివాసరావు,ఈఈలు శ్రీనివాస్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

శ్యామల చెరువులో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి

కబ్జాదారులపై అధికారులు ఉక్కుపాదం మోపాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్



నవతెలంగాణ-హసన్‌పర్తి

గ్రేటర్ 55వ డివిజన్ పరిధి భీమారం శ్యామలచెరువులో అక్రమ నిర్మాణాలను నిలి పివేయాలని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ అధికారులను డిమాండ్ చేశారు. భీమారం శ్యామల చెరువులో అక్రమనిర్మాణాలు చేపడుతున్న స్థలాన్ని మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ బీజేపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువును కబ్జాచేసి అక్రమ నిర్మాణాలు చేపడుతున్న కబ్జాదారులపై ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు ఉక్కుపాదం మోపాలన్నారు. రాబోయే రోజుల్లో భూగర్భ జలాల నిల్వల పెంపుదలకు ఈ చెరువులు ఎంతగానో దోహదపడతాయన్నారు. చెరువులను కాపాడుకుంటేనే భవిష్యత్తు తరాలకు భవిత ఉంటుందని లేనిపక్షంలో భూగర్భజలాలు అడుగంటి బోర్లు ఎండిపోయి తాగునీరు దొరకక ఇబ్బందులు తప్పవని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ వెంట స్థానిక నాయకులు, గ్రామస్తులున్నారు.

యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలి

డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నోముల కిషోర్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

నేటి యువత చేగువేరాను ఆదర్శంగా తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమేఖ్య (డీవైఎఫ్ఐ) హన్మకొండ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్ అన్నారు. బుధవారం డీవైఎఫ్ఐ రాంనాగర్ జిల్లాకార్యాలయంలో చేగువేరా జయంతి సందర్భంగా చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేగువేరా సంపన్న కుటుంబంలో జన్మించినప్పటికీ పీడిత వర్గాల పక్షాన నిలిచి చివరికి తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టిన మహనీయుడు చేగువేరా అన్నారు. ప్రజలను ఆర్థిక, రాజకీయ, సాంఘిక దోపిడీ నుంచి విముక్తి కోసం, సామ్రాజ్య వాదాన్ని అంతమొందించాలని పోరాటం చేసిన గొప్ప విప్లవకారుడు అని వెల్లడించారు.జీవితాంతం ప్రజల కోసం జీవించిన మహానాయకుడు అని తెలిపారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిలిచినప్పుడే చేగువేరాఆశయాలు సాధించగలమన్నారు. ఆయన స్ఫూర్తితో నేటితరం యువత ఉద్యోగ ఉపాధి సాధనకై పోరాటాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించ కుండా వారి హక్కులను కాలరాస్తున్నా యని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్పొరేటర్ శక్తులకు కొమ్ముకాస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇంటికొక ఉద్యోగం కల్పిస్తామని కెసిఆర్ ప్రభుత్వం, యువతను మోసం చేసిందని వారు ఈ సందర్భంగా అన్నారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజావ్య తిరేక విధానాలపై పోరాటాలకు యువత సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల విజయ్ కుమార్, రచపుడి యువన్, అనిల్, శ్రవణ్, నరేష్, శ్రీధర్, స్రవంతి, స్వరూప, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం దరఖాస్తు గడువు పెంచాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

కేసీఆర్ ప్రకటించిన 1లక్ష రూపాయలు ఆర్థిక సాయం దరఖాస్తు గడువు పెంచాలని, కులం, ఆదాయం సర్టిఫికెట్లను వెంటనే ఇవ్వాలని సీపీఐ అధ్వర్యంలో బుధవారం మానుకోట తహశీల్దార్ కార్యాలయంలో బాధితులతో ధర్నా నిర్వహించారు. బీసీసంక్షేమ సంఘం నాయకులు శంతన్ రామరాజు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సీపీఐ పట్టణ కార్యదర్శి పెరుగు కుమార్,సహాయ కార్యదర్శి రేశపల్లి నవీన్‌లు మాట్లాడుతూ గడువు 20 వ తేదీన ఉన్నందున గడువు పెంచాలని డిమాండ్ చేశారు. వారం రోజులు అయిన కూడా అప్లై చేసుకున్న కులం ఆదాయం సర్టిఫికెట్లను ఇవ్వడం లేదని, ఆఫీస్ చుట్టూ బాధితులు తిరుగుతున్న అధికారులు పట్టించు కోవడం లేదన్నారు. బీసీ లందరికీ లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డుతో నష్టపోతున్న ప్లాట్ల యజమానుల ఆందోళన



నవతెలంగాణ-బచ్చన్నపేట

జనగామ నుండి సిద్దిపేటకు వెళ్ళే 365/బిబచన్నపేటలో బైపాస్ రోడ్డుతో విలువైన ప్లాట్లను పోగొట్టుకుంటున్నామని ప్లాట్ల యజమానులు బుధవారం ఆందోళనకు దిగారు. తాము ఎంతో కష్టపడి ఈ ప్లాట్లను కొనుక్కున్నామని అవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక చౌరస్తా నుండి బైపాస్ వెళ్లే తమ ప్లాట్ల వరకు ప్లే కార్డ్స్‌తో ర్యాలీ నిర్వహించి తమ ఆందోళన వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ బైపాస్‌తో బచ్చన్నపేట రెండు ముక్కలుగా అవుతుందని అలాగే మేము కాయ కష్టం చేసి కొనుగోలు చేసిన ప్లాట్లను ఈ బైపాస్ రోడ్డుతో కోల్పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీయ లింగయ్య, సందేల మల్లయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీ, కొత్త పెన్షన్ అమలు చేయాలి



నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న సందర్భంలో రైతుల రుణమాఫీ, కొత్త ఆసరా పెన్షన్ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పాలకుర్తి మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కడుదుల ప్రభాకర్, కత్తుల రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న సందర్భంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రభుత్వం ఇచ్చిన హామీలైన లక్ష రూపాయల రైతురుణమాఫీ, గత ఎన్నికల్లో ఇచ్చిన ఆసరా పెన్షన్ ప్రస్తుతం జరుగుతున్న ఉత్సవాలలో ప్రకటించాలని డిమాండ్ చేశారు. రెండోసారి అధికారంలోకి వచ్చే ముందు తెలంగాణ ప్రభుత్వం రైతులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తానని ప్రకటించింది. ప్రభుత్వ పరిపాలన కాలపరిమితి రోజులు దగ్గర పడ్డప్పటికీ రుణమాఫీ కాకపోవడంతో రైతులకు ఉన్న అప్పు మూడు ఇంతలా అయింది. రైతులు బ్యాంకులో అప్పులు కట్టలేదు. దీని కారణంగా రైతుల సిబిల్ స్కోర్ పడిపోవడంతో పాటు రైతుల పరువు పోతుంది. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 22 రోజులపాటు దశాబ్ది ఉత్సవాలు జరుపుతున్న తరుణంలో రైతుల రుణమాఫీ కొత్త పెన్షన్ విధానం అమలు చేయాలని, ఉత్సవాలు ముగిసే లోపం ప్రకటించాలని డిమాండ్ చేశారు.

సామూహిక అక్షరాభ్యాసంలో పాల్గొన్న ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సిరిపురం పాఠశాలలో బుధవారం నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మన ఊరు మన బడి కార్యక్రమం ద్వారా పాఠశాలకు సకల వసతులు కల్పిస్తూ డిజిటల్ పాఠాలు బోధించే విధంగా రూపకల్పన చేస్తుందన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బిట్ల రవిశంకర్, దశాబ్ది ఉత్సవాల స్పెషల్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, సర్పంచ్ మర్రి లక్ష్మిభాస్కర్ రెడ్డి, రైతు వేదిక మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ గౌడ్, దిశ కన్వీనర్ భాగ్యమ్మ ఉపాధ్యాయులు బుర్ర రమేష్, సరస్వతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో...



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ మండలం ఆమనగల్లు గ్రామంలో మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గుగులోత్ సత్యశంకర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసంనిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమనగల్ ప్రధానోపాధ్యాయులు కళ్లెం వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థిని, విద్యార్థులు స్వేచ్ఛాయుత వాతావరణంలో విద్యా బోధన కొనసాగిస్తారని, వారిలో మాత్రమే మూర్తిమత్వ లక్షణాలు పూర్తిగా అలవాడి, శారీరక, మానసిక వికాసాన్ని కలిగి ఉంటారని అన్నారు.ప్రైవేటు పాఠశాలల్లో పరీక్షలే కొలమానంగా విద్యార్థినీ, విద్యార్థులను తీర్చిదిద్దడం వల్ల వారు ఏ విధంగానూ సమాజానికి ఉపయోగపడరని అన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల అమనగల్లులో 16 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యశంకర్‌మాట్లాడుతూ మారుతున్న సిలబస్ మార్పుకు అనుగుణంగా, మారుతున్న బోధన పద్ధతులకు అనుగుణంగా ఉపాధ్యాయులు తమ ప్రవృత్తిని మార్చుకొని, పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తండ సదానందం, బలాస్టి రమేష్, మార్గం శ్రీనివాస్, ఏ. రామాచారి, ఉస్మాన్, ఎస్. హైమ, జి. అరుణ పాల్గొన్నారు.

రక్తదాత ప్రశంసా పత్రం అందుకున్న శ్రీరామ్ శ్రీనివాస్



నవతెలంగాణ-జనగామ

ప్రపంచ స్వచ్ఛంద రక్త దాతల దినోత్సవం సందర్భంగా బుధవారం హైదరాబాద్ రాజభవన్ ఆవరణలో జరిగిన సమావేశంలో రాష్ట్ర గవర్నర్ తమిలసై సౌందర్రాజన్ జనగామ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుడు శ్రీరామ్ శ్రీనివాస్‌కు రక్త దాత ప్రశంసా పత్రం ప్రదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించే రక్తదాన శిబిరాలతో పాటు అనేక సందర్భాలలో అవసరార్థులకు రక్త దానం చేసి శ్రీరాం శ్రీనివాసు ఆదుకున్నారు. లయన్స్ క్లబ్, ఇతర సేవా, యువజన తదితర సంస్థలు నిర్వహించిన శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేసిన శ్రీనివాసు అవార్డు లభించడం అభినందనీయం అని జనగామ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ డా. డి. లవకుమార్ రెడ్డి అన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర నాయకులు అజయ్ మిశ్రా, మదన్ మోహన్ రావు తదితర ప్రముఖులసమక్షంలో ప్రశంసాపత్రం స్వీకరించడంఅదృష్టంగా భావిస్తున్నానని తనకు అవకాశం కల్పించిన పెద్దలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం పట్ల మక్కువ చూపడమే కాక కుటుంబ సభ్యులను ప్రోత్సహించి రక్తదానం ఇప్పించిన సేవా తత్పరత గల శ్రీనివాసుకు అవార్డు లభించడం అభినందనీయం అని లయన్స్ గవర్నర్ కన్నా పరశు రాములు, రెడ్‌క్రాస్‌సొసైటీ, పోపా, గోపా, లయన్స్ క్లబ్‌ల నాయకులు, పలువురు శ్రీనివాసును అభినందించారు.

నియోజకవర్గ మార్పు పై దరఖాస్తుదారుల ఆందోళన

ఇల్లందు నియోజకవర్గ స్థానంలో మంథిని

నవతెలంగాణ-బయ్యారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న బీసీ కుల వృత్తిదారులకు 100 శాతం సబ్సిడీతో రుణాలను అందజేసేందుకు దరఖాస్తుల ప్రక్రియ మొదలు పెట్టింది. గత నాలుగు రోజులుగా మండలంలో వేలాది మంది దరఖాస్తు చేసుకోవడానికి మీ సేవ కేంద్రాల వద్ద కిటకిటలాడుతూ ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు దరఖాస్తు చేసుకొని, బిసి సబ్సిడీ రుణాలు పొందుటకు దరఖాస్తులు చేసుకుంటున్నారు.ఇదిలా ఉండగా దరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవడానికి ప్రారంభంలో రెండు రోజుల పాటు వెబ్‌సైట్స్ అందుబాటులోకి రాకపోవడం జరిగింది. దీనికి గల కారణం దరఖాస్తు చేసుకునే ప్రక్రియలో నియోజకవర్గ స్థానంలో ఇల్లందుకు బదులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మంథిని రావడం జరిగింది. ఇలా రావడం వల్ల రెండు రోజులు దరఖాస్తుల ప్రక్రియ నిలిచిపోయింది. అయితే దీనిని సవరణ చేయడంలో సంబంధిత ఉన్నతాధికారులు విఫలమవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ దరఖాస్తు ప్రక్రియలో నియోజకవర్గ స్థానంలో మంథిని చూపిస్తూ ఉండగా అలానే దరఖాస్తులు ప్రక్రియ కొనసాగుతుంది. దీంతో వేలాదిమంది దరఖాస్తుదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బీసీ సంక్షేమ సబ్సిడీ రుణాల దరఖాస్తు ప్రక్రియ గత నాలుగు రోజుల నుంచి కొనసాగుతున్నప్పటికీ నేటి వరకు ఆన్లైన్ తప్పిదాన్ని సవరణ చేయడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దరఖాస్తుకు ఈ నెల 20వ తారీకు చివరి రోజు కావడంతో బీసీ కులవృత్తిదారులు తమ ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలను తీసుకోవడంలో ఆలస్యం అవుతుండడంతో పాటు దరఖాస్తులో నియోజకవర్గ తప్పిదం వలన ఏమి జరుగుతుందో అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ దరఖాస్తు ప్రక్రియలో నియోజకవర్గంలో ఇల్లందు బదులు మంథిని చూపిస్తుందని, కానీ మిగిలిన ఆప్షన్స్ అన్ని కరెక్ట్‌గా చూపిస్తున్నాయని మీ సేవ యాజమాన్యం తెలిపారు.

సవరణ పై అధికారుల నిర్లక్ష్యం : నంబూరి మధు సీపీఎం మండల కార్యదర్శి



రుణాల దరఖాస్తు ప్రక్రియలో నియోజకవర్గ స్థానంలో ఇల్లందుకు బదులుగా మంథిని రావడం పై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దరఖాస్తుదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలంలో రుణాల దరఖాస్తు ప్రక్రియ రెండు రోజులు ఆలస్యంగా ప్రారంభమైంది. బాధ్యతగా వ్యవహరించాల్సిన ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా దరఖాస్తు ప్రక్రియలో మార్పు చేయాలి.

దరఖాస్తు ప్రక్రియలో మార్పులు చేస్తున్నారు : చలపతిరావు (ఎంపీడీవో)

బీసీ సంక్షేమ సబ్సిడీ రుణాల దరఖాస్తుదారులు యథావిధిగా దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియలో నియోజకవర్గ స్థానంలో ఇల్లందుకు బదులుగా మంథిని రావడం పై మార్పులు చేస్తున్నారని, నియోజకవర్గ స్థానంలో త్వరలో ఇల్లందు వస్తుందని తెలిపారు.

ప్రజారోగ్యమే సీఎం కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అందుబాటులో కార్పొరేట్ స్థాయి మెరుగైన వైద్యం అందుతుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి అన్నారు. తెలంగాణ దశాబ్ద ఉత్సవాలలో భాగంగా బుధవారం స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోఈ ఉత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలకు పౌష్టికాహార కిట్లు, ఆశ వర్కర్లకు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాడు రాష్ట్రంలో వైద్య సేవలు అందక అనేకమంది మత్యువాత పడేవారని, నేడు ఆపరిస్థితి లేదన్నారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం సీఎం కేసీఆర్ వైద్యరంగంలో అనేక మార్పులు తీసుకు వచ్చారన్నారు. జనగామ జిల్లా కేంద్రంలో పీహెచ్‌సీ తోపాటు జిల్లా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు రాబోయే రోజుల్లో సీఎం కేసీఆర్‌ను మరోసారి దీవిం చేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలుజి.పద్మ, మున్సిపల్ చైర్ పర్సన్ పి.జమున, ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.సిద్ధి లింగం, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఎంపీపీలు,జడ్పిటిసిలు మున్సిపల్ కౌన్సిలర్లు,డాక్టర్లు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

పాడి రైతుల రక్త దానం...

రాష్ట్రంలో దండగ అన్న వ్యవసాయాన్ని పండగగా మార్చిన సీఎం కేసీఆర్ రైతులకు అండగా ఉంటున్నారని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక విజయ డైరీ హాల్లో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర పాడిపరిశ్రమాభివృధి సహకార సమాఖ్య, రెడ్‌క్రాస్ సొసైటీ అధ్వర్యంలో జనగామ పాల శీతలీకరణ కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాడి రైతులు, డైరీ సిబ్బంది కలిసి 42 యూనిట్ల రక్త దానం చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతం కంటే ఇప్పుడు జనగామ జిల్లాలో విజయ డైరీ పాల ఉత్పత్తులు పెరిగాయన్నారు. ప్రభుత్వం రైతులకు అందిస్తున్న అభివృద్ధి పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో విజయ డైరీ డిడి ధనరాజ్, మున్సిపల్ చైర్మన్ జమున, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దె సిద్ధిలింగం, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ రమణారెడ్డి,జనగామ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రజాప్రతినిధులు, విజయ డైరీ సిబ్బంది పాల్గొన్నారు.

పేదల ఆధీనంలో ఉన్న ఇండ్ల స్థలాలకు పట్టాలివ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

నవతెలంగాణ-జనగామ



మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలను జెసిబితో తొలగించడం అమానుషం, అక్రమం అని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి విమర్శించారు. బుధవారం రోజున జనగామ పట్టణంలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్య బాధ్యుల సమావేశానికి పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మహబూబాబాద్‌లో గూడు కోసం పేదలు గుడిసెలు వేసుకుంటే వాటిని రెవిన్యూ,మున్సిపల్, పోలీసు తదితర ఎనిమిది రకాల బెటాలియన్ సిబ్బందితో పేదల గుడిసెలను జేసీబీలతో తొలగించిన ఘటన అమానుషం, అక్రమమని దీనిని తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం గత ఎన్నికల్లో చేసిన వాగ్దానాలను మరిచిపోయినందు ప్రజలు ప్రత్యక్ష పోరాటాల్లోకి వస్తున్నారనీ, ప్రజలు చేస్తున్న ఈ పోరాటం రాజ్యాంగబద్ధమైనదేనని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్సి, ఎస్టీ, బిసిలైన పేదలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని, అధికారులు రియల్ ఎస్టేట్ మాఫియాకు మద్దతు ఇవ్వడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రి, ఎమ్మెల్యే అండదండలతోనే రియల్ ఎస్టేట్ మాఫియా రెచ్చిపోతుందన్నారు. పేదలను దౌర్జన్యంగా అణచివేయాలని చూస్తే పేదలు తప్పక తిరగబడతారని, వారి ఆగ్రహానికి గురిగాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు, పార్టీ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, బిట్ల గణేష్, దూసరి నాగరాజు, దడిగే సందీప్, పాము శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు

నవతెలంగాణ-నెల్లికుదురు

హమాలీ కార్మికుల అభివృద్ధి కోసం వెల్ఫేర్ బోర్డును తక్షణమే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఈసంపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని మొనగాలవీడు గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల హమాలీ రంగ కార్మికులకు ఉచిత వైద్య శిబిరం లేబర్ ఆఫీస్ కమిషన్ ఆదేశాల మేరకు క్యాంపు కోఆర్డినేటర్ ఉపేందర్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేబర్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరు ఈ క్యాంపును ఉపయోగించుకోవాలని, హెల్త్ క్యాంపులో ఒక్కొక్కరికి 50 రకాల పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మిక రంగాలుగా ఉన్నటువంటి భవన నిర్మాణ కార్మికులకు వారికి ఇన్సూరెన్స్ సౌకర్యాలు పెంచాలని, హమాలీ వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వైద్య విభాగంలో భాగంగా కార్పొరేటు హాస్పిటల్లో కూడా ప్రభుత్వం వైద్య సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో క్యాంపు కోఆర్డినేటర్ ఉపేందర్, డిసి ప్రేమ్ కుమార్, సిబ్బంది, గ్రామస్తులు యాకూబ్, ఎల్లయ్య, ఉప్పలయ్య, శ్రీనివాస్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ రైతు పంట నమోదు చేసుకోవాలి

ఎమ్మెల్యే సీతక్క



నవతెలంగాణ-కొత్తగూడ

ఆరుగాలం కష్టపడి సాగు చేసే పంటల వివరాలను వ్యవసాయ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని ములుగు ఎమ్మెల్యే సీతక్క రైతులకు సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం అందించేందుకు బుధవారం వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రైతు వేదికలో నష్ట పరిహార చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే సీతక్క రైతులకు నష్ట పరిహార చెక్కును అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ చెక్కులు రాలేదని రైతులు అధైర్య పడద్దని నేరుగా రైతుల అకౌంట్లోకి నష్టపరిహారం డబ్బులు జమవుతాయన్నారు. అధికారులు ప్రజాప్రతినిధులను కలుపుకొని పనిచేస్తే ప్రజలకు న్యాయం చేయగలుగుతామన్నారు. రైతులు ఎప్పటికప్పుడు అధికారుల సూచనలు పాటించి పంటలు సాగుచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ చందా నరేష్, ఎంపీడీఓ భారతి, ఎంపీపీ బానోత్ విజయ రూప్‌సింగ్, జడ్పీటీసీ పులుసం పుష్పలత,ఏఓ జక్కుల ఉదయ్, ఎంపీఓ సత్యనారాయణ, నాయబ్ తహసీల్దార్ నర్సయ్య, సర్పంచ్ మల్లెల రణధీర్, ఎంపీటీసీలు పుష్పలత నరేందర్, వెంకన్న, ఏఈఓలు రాజు, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు

ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

పార్టీలకతీతంగా తెలంగాణలో పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ప్రగతి నివేదిక యాత్ర పల్లెనిద్రలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటింటా తిరిగి ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. జనగామ నుండి జీడికల్ వరకు బిటి రోడ్డు మంజూరైందని రోడ్డు పనులు ప్రారంభిస్తారని, 30 లక్షల సిసి రోడ్లు మంజూరు చేశారని తెలిపారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మర్రి లక్ష్మీ భాస్కర్ రెడ్డి, ఎంపిపి జయశ్రీ, ఎంపిటిసి మాధవి, ఎంపిడిఓ మల్లికార్జున్, వివిధ శాఖ అధికారులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ సెక్రటరీగా బాధ్యతలు తీసుకున్న శ్రీనివాస్



నవతెలంగాణ-జనగామ

జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ బదిలీపై వచ్చిన సంగినేని శ్రీనివాస్ బుధవారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. ఈసందర్భంగా మార్కెట్ యార్డులో నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సెక్రటరీ శ్రీనివాసులు మార్కెట్ కమిటీ చైర్మన్ సిద్ధిలింగం శాలువా కప్పి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ రైతులకు సేవలందించేందుకుగాను కెసిఆర్ ప్రభుత్వం అనేక సౌకర్యాలను కల్పించిందన్నారు. రైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలను వారికి చేరేలా, ప్రభుత్వం రైతులకు అందిస్తున్న కనీస మద్దతు ధర పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఉన్నత శ్రేణి కార్యదర్శి వెంకటేష్ రాహుల్, మార్కెట్ కమిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాన్ని, కేసీఆర్‌ను విమర్శిస్తే దంచాలి

అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీల విమర్శలు

మంత్రి దయాకర్ రావు



నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణరాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ అన్ని రంగాల్లో రాజీ లేకుండా అభివృద్ధి చేస్తున్నాడని, ప్రభుత్వాన్ని సీఎం కేసీఆర్‌ను ప్రతిపక్ష పార్టీలు విమర్శిస్తే దంచాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు.బుధవారంమండలంలోని గూడూరులో, తొర్రూరు శాతాపురం, దుబ్బతండా ఎస్.పి అయ్యంగారిపల్లి, లక్ష్మీనారాయణ పురం గ్రామాలను కలిపి మండల కేంద్రంలో గల బృందావన్ గార్డెన్‌లో వేరువేరుగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనాలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొని మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ నాయకత్వాన గ్రామీణ పల్లెలు పట్టణాలన్నీ అభివృద్ధి చెందుచున్నాయన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ బిజెపి పార్టీలు విమర్శిస్తున్నాయని అన్నారు. ఆయా పార్టీల విమర్శలను గ్రామీణ స్థాయిలో కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో దేశం రాష్ట్రం దివాలా తీసింది అని బిజెపి పాలనలో దేశం అధోగతి పాలయిందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి చైతన్యం చేసేందుకు కార్యకర్తలందరూ సైనికులు వలే పని చేయాలని పిలుపు నిచ్చారు. అంతకుముందు కోలాట బృందాలు ఆటపాటలతో డప్పు వైద్యాలతో మంత్రి ఎర్రబెల్లికి స్వాగతం పలికారు. మహిళలు తీసుకువచ్చిన బోనాలలతో మంత్రి ఎర్రబెల్లి బోనమెత్తుకొని మహిళల్లో చైతన్యం నింపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జెడ్పి ఫ్లోర్ లీడర్ శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య,జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, ఐలమ్మ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు,కొడకండ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావులతోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జిలు, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పరిశీలన త్వరితగతిన ముగిస్తాం

కలెక్టర్ శశాంక



నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్ల జాబితా రూపకల్పనకై అందించిన ఫామ్-6,7,8లను త్వరితగతిన పర్యవేక్షించి నివేదిక అందజేస్తామని జిల్లా కలెక్టర్ శశాంక నివేదించారు. బుధ వారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి అంజన్ కుమార్‌లు ఓటర్ల జాబితా తుది నివేదికపై చేపడుతున్న పర్యవేక్షణను సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ ఫామ్ 6,7,8 నివేదికను త్వరితగతిన అందిస్తామన్నారు. బిఎల్ఓలతో ఇంటింటి సర్వే చేపట్టామని ప్రతిరోజు 50 నుండి 60 నివాస గృహాలు పూర్తి చేస్తున్నామని జిల్లా స్వీప్ నోడల్ అధికారి ద్వారా ఓటరు నమోదు, ఓటు హక్కు విశిష్టతకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, కలెక్టర్ అదనపు కలెక్టర్ డేవిడ్, తొర్రూరు ఆర్‌డిఓ రమేష్, స్వీప్ నోడల్ అధికారి సూర్య నారాయణ, ఎన్నికల విభాగం తహసిల్దార్ రాఘవరెడ్డి, మహబూబాబాద్ తహసిల్దార్ ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

పది ఫలితాల పట్ల గ్రామస్తుల అసహనం

నవతెలంగాణ-గార్ల

ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన పది ఫలితాలలో మండలంలో సున్న ఫలితం వచ్చిన పెద్ద కిష్టాపురం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పై గ్రామస్థులు, విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. బుధవారం గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్థులు పాఠశాలకు మూకుమ్మడిగా వెళ్ళి సున్న ఫలితాలపై సమాధానం చెప్పాలని ఉపాధ్యాయులను నిలదీశారు. వెంటనే పాఠశాలకు చేరుకున్న ఎఇవో బి.పూల్ చంద్,ఎస్సై బానోత్ వెంకన్నలు గ్రామస్థులతో,ఉపాధ్యాయులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో గ్రామస్థులు మాట్లాడుతూ తమ పిల్లలను ప్రయివేటు పాఠశాలలో చదివించే స్తోమత లేక ప్రభుత్వ పాఠశాలకు పంపిస్తుంటే ఉపాధ్యాయులు సక్రమంగా పాఠాలు చెప్పకపోవడంతో పది ఫలితాలలో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించ లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వీడి ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని కోరారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేయగా, వారం రోజులలో భర్తీ చేస్తామని ఎఇవో పూల్ చంద్ హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో నోడల్ అధికారి వెంకట్రావు, హెచ్‌యం శ్రీనివాస్, గ్రామస్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గుడిసెలు వేసుకున్న ప్రతీ ఒక్కరికి పట్టా ఇవ్వాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్

నవతెలంగాణ-చిన్నగూడూరు

మహబూబాబాద్ పట్టణంలో సర్వేనెంబర్ 255/1లో గుడిసెలు వేసుకున్న ప్రతీ ఒక్కరికి 125 గజాల స్థలాన్ని పట్టా చేసి ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గుడిసె వాసులపై ప్రభుత్వ నిర్బంధం వెంటనే ఆపాలి, అక్రమ కేసులు ఎత్తివేయాలని కోరారు. ఒకపక్క ప్రభుత్వం ఇల్లు లేని వారికి ఇల్లు కట్టిస్తామని చెబుతూ ఉంటే మరో పక్క ఇల్లు లేని ప్రజలు ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకుంటే తొలగించడం హేయమైన చర్య అని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలి ఇచ్చి డబల్‌బెడ్ ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

ఆరోగ్య పరిరక్షణ కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయం

మాజీ డిప్యూటీ సీఎం ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మహిళా ఆరోగ్య పరిరక్షణ కేసీఆర్ ప్రభుత్వ ధ్యేయమని మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అన్నారు. బుధవారం నియోజక వర్గ కేంద్రంలో వైద్యఆరోగ్య శాఖ ఉప జిల్లా అధికారి సుధీర్ కుమార్ అధ్యక్షతన జరిగిన మహిళా సంక్షేమ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆరోగ్య మహిళ, పేరిట 57రకాల పరీక్షలు నిర్వహించి, మెరుగైన వైద్యం అందిస్తున్నదని, దేశంలో ఎక్కడాలేని విధంగా కంటి వెలుగు పథకాన్ని అమలు చేసిందని, ఆరోగ్య మహిళ దేశానికే ఆదర్శమని అన్నారు. కరోనా విపత్తులో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలు అందించిన వైద్య సిబ్బందికి అభినందనలు తెలిపారు. కేసీఆర్ పాలన దేశమంతా రావాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కృష్ణవేణి, ఏసీపి రఘుచందర్, జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఎంపీపీ కందుల రేఖ, తహశీల్దార్ పూల్ సింగ్ చౌహాన్, సర్పంచ్ సురేష్ కుమార్, ఎంపిటీసీలు దయాకర్, గుర్రం రాజు, ఏఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, ఏపీఎం కవిత,సీడీపీఓ ఫ్లోరెన్స్, ఆశావర్కర్లు, అంగన్వాడీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావసరాల నిమిత్తం ఆస్పత్రులు : ఎమ్మెల్యే ముత్తిరెడ్డి



నవతెలంగాణ-బచ్చన్నపేట

పెరుగుతున్న ప్రజల అవసరాల నిమిత్తం అదనపు ఆసుత్రులు అవసరమని ప్రభుత్వం గుర్తించి నూతన ఆసుపత్రులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రైమరీ స్కూల్ దగ్గర నూతనంగా ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పనులు ముందుచూపుతో చేస్తారని, కానీ కేంద్రం అడ్డంకులు తలగిస్తుందన్నారు. కేటీఆర్ రాష్ట్రానికి అనేక సంస్థలు పెట్టుబడిపెట్టడం వల్ల లక్షల ఉద్యోగాలు కల్పిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా జెడ్పీ వైస్ చైర్పర్సన్ గిరబోయిన భాగ్యలక్ష్మి అంజయ్య, ఎంపీపీ భావనల నాగజ్యోతి కృష్ణంరాజు, సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, డాక్టర్ సిద్ధారెడ్డి ఎంపిడిఓ రఘురామకృష్ణ, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్‌ను వివాహం చేసుకున్న యువకుడు

నవతెలంగాణ-గార్ల

ట్రాన్స్ జెండర్‌ను ఓ యువకుడు వివాహం చేసుకున్న సంఘటన బుధవారం మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని అంజనాపురం గ్రామానికి చెందిన బానోత్ రాధిక అనే ట్రాన్స్ జెండర్‌ను డోర్నకల్ మండలం సిగ్నల్ తండాకు చెందిన ధారావత్ వీరు అనే యువకుడు రైలులో పరిచయమై గత రెండు సంవత్సరాలుగా ప్రేమించుకుంటూ మండలంలోని మర్రిగూడెం సమీపంలో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో హిందూ సాంప్రదాయ పద్ధతిలో వివాహం చేసుకున్నారు.సమాజంలో ప్రజలకు తమపై ఉన్న వివక్షతను విడనాడాలని, ఇలాంటి ఆదర్శ వివాహాలు మరిన్ని జరగాలని ట్రాన్స్ జెండర్‌లు కోరారు. ప్రభుత్వం ట్రాన్స్ జెండర్‌ల వివాహాలకు కూడా కళ్యాణ లక్ష్మీ వర్తింప జేసి ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వివాహానికి జిల్లాలోని పలువురు ట్రాన్స్ జెండర్‌లు హజరై నూతన పెళ్ళి జంటకు అభినందనలు తెలిపారు.

ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రంలోని పీహెచ్‌సి ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, ఆస్పత్రి సూపర్ డెంట్ టి.రాజేష్, ఆస్పత్రి వైద్య అధికారి రాజ్‌కుమార్ జాదవ్‌లు మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి కోట్ల రూపాయలు ఖర్చు చేసి ప్రభుత్వ ఆస్పత్రుల్లో వసతులు కల్పిస్తుందని ప్రభుత్వ వైద్య సదుపాయాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బానోత్ వెంకన్న, ఎంపిటీసి శీలం శెట్టి రమేష్, కో-ఆప్షన్ సభ్యులు ఖదీర్,వ్యవసాయ అధికారి కె.రామారావు, వైద్యులు హన్మంతరావు, వివిధ పార్టీల నాయకులు పి.రాధాకృష్ణ,నరసింహ, గిరి, లింగయ్య, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే పోటీ చేస్తా : విజయలక్ష్మీ

నవతెలంగాణ-గార్ల

కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశిస్తే ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ప్రజాసేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో వరంగల్ కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్ కరపత్రాలు పంచుతూ పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుచేసి వారి జీవితాలలో వెలుగు నింపిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించి నాడు సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే సెంటిమెంటును ఉపయోగించుకొని అధికారంలోకి వచ్చిన సీఎం కేసీఆర్ ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలు తుంగలో తొక్కారని మండిపడ్డారు. ఈ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీలో గెలిచిన వారందరూ పార్టీలు ఫిరాయించారని తనకు అవకాశం ఇస్తే సుదీర్ఘ కాలం నుండి కాంగ్రెస్ పార్టీలో ఉంటున్న తమ కుటుంబం ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగు తామని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం ఆదేశిస్తే పోటి చేస్తానని, ఇతరులకు అవకాశం కల్పించిన పోటి చేసిన అభ్యర్థి గెలుపుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. ముందుగా స్థానిక పోలీసు స్టేషను ప్రాంగణంలో ఉన్న అంబేద్కర్, జ్యోతి రావు, సావిత్రి పూలే విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్య క్రమంలో నియోజకవర్గ నాయకులు బానోత్ కిషన్ నాయక్, డాక్టర్ బిందు పల్లవి, మండల నాయకులు జవ్వాజి శ్రీనివాస్, మండా రామ్‌గౌడ్, జగన్నాథం, లక్ష్మణ్, బి.ప్రసాద్, కోటేష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

నేడు బ్లడ్ డొనేషన్ క్యాంప్



నవతెలంగాణ-చిన్నగూడూరు

నేడు తొర్రూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉదయం 10 గంటలకు బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని ఎస్సై సంతోష్ కుమార్ తెలిపారు. బుధవారం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల నుండి స్వచ్ఛందంగా రక్తదానం చేసే యువత ముందుకు రావాలని కోరారు. రక్తదానం చేసే వాళ్ళు వివరాలు అందజేస్తే వచ్చినట్లయితే పోలీస్ వాహనంలోనే తీసుకువెళ్లి తీసుకొస్తామని ఎస్ఐ సంతోష్ కుమార్ తెలిపారు.

చిన్నారులను ఆశీర్వదించిన జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని మిర్యాల పెంట గ్రామపంచాయతీ సర్పంచ్ గలిగి వెంకన్న-వెంకట రమణ దంపతుల కుమార్తె ఓణీల వేడుకకు మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జడ్పీ చైర్మన్ కోరం కనకయ్య హాజరై చిన్నారి నవ్యశ్రీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు సనప సోమేష్, మండల రాము, నాయకులు మడుగు సాంబమూర్తి, బొళ్ళ సూర్యం,మోకాళ్ళ పోషాలు, రావూరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్‌తో వ్యక్తిత్వ వికాసం పెరుగుతుంది : కో-ఆర్డినేటర్ నారాయణ

నవతెలంగాణ-కొత్తగూడ

జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్‌లో చేరడం వలన వ్యక్తిత్వ వికాసం పెరుగుతుందని కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్-ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఈసం నారాయణ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో వివిధ కార్యక్రమాలలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ ఉన్నత చదువులు చదువుతున్న నేటి యువతకు చదువు విజ్ఞానంతో పాటు సమాజం పట్ల బాధ్యత సేవాగుణం పెంపొందించడంలో ఎన్ఎస్ఎస్ తోడ్పడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్‌లో చేరడం ద్వారా ఆత్మ విశ్వాసం, వ్యక్తిత్వ వికాసం,నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవడంతోపాటు బృందంతో కలిసి పనిచేయగలిగే చొరవ వస్తుందన్నారు. వ్యక్తిగత జీవితాన్ని మెరుగ్గా తీర్చిదిద్దుకోడానికి కూడా ఎన్ఎస్ఎస్ తోడ్పడుతుందన్నారు. యువతను చైతన్యవంతంగా మార్చే ప్రయత్నంలో, ప్రతి సామాజిక కార్యక్రమానికి విద్యార్థులను పాల్గొనే విధంగా ఎన్ఎస్ఎస్ సహాయపడుతుందన్నారు. ఎన్ఎస్ఎస్‌లో చేరడం ద్వారా మంచి పౌరులుగా ఎదిగే అవకాశంతో పాటు జాతీయ శిక్షణ శిబిరాల్లో పాల్గొనే అవకాశాలను పొందుతారన్నారు. విద్యార్థులు జాతీయ సేవా పథకంలో చేరి మంచి పౌరులుగా ఎదిగే అవకాశాన్ని సద్వినిగం చేసుకోవాలన్నారు.

ఉదార చాటుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని బననాగారం గ్రామంలో గ్రామవాసి పాము ఆటో ప్రమాదంలో మృతి చెందగా గ్రామస్తులు అందరు కలిసి తమకు తోచిన విధంగా ఉదారత చాటుకున్నారు. బుధవారం గ్రామస్తులు అందరు కలిసి చందా డబ్బులను 30,000 జమ కాగా మృతురాలి కుటుంబానికి అందజేశారు. మృతురాలు నిరుపేద కుటుంబం కావడంతో అలాగే ఆమెకు ఐదుగురు ఆడపిల్లలు ఉండడంతో ఆమె మృతదేహాన్ని చూడడానికి వచ్చిన అందరూ కన్నీటి పర్యంతమయ్యారు. మునుముందు కూడా ఆ కుటుంబానికి చేయూతను అందిస్తామని గ్రామస్తులు హామీ ఇచ్చారు. గ్రామస్తులు అందించి చేయూతను చూసి పలువురు అభినందించారు.

ప్రభాకర్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని లక్ష్మీ నరసింహపురం గ్రామంలో బుధవారం ఆకస్మిక మరణం చెందిన గుడిబోయిన ప్రభాకర్ (ఫోటోగ్రాఫర్) మృత దేహానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందు నాయక్ పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, మహబూబాబాద్ కౌన్సిలర్ అంబాల శివ, వార్డు సభ్యులు లాలు, రమణ జగన్, నాయకులు ఈర్లా వీరభద్రం, అజ్మీరా సురేష్, ఎర్రబోయిన శ్రీనివాస్, రవి, మేఘచారి, ఐలయ్య, రామ్ రెడ్డి, వెంకటేష్, కృష్ణ, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు...



కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు చన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ జి. రవి సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు కోడి వీరన్న, సొసైటీ డైరెక్టర్ కేతమల్లు, లక్ష్మి నర్సు, అజ్మీరా రమేష్, కేస నిరంజన్, తిరుమల సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని చీటూరు గ్రామంలో గోదారి బాల నర్సమ్మ గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న మృతి చెందింది, ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రగాఢ సానుభూతి తెలిజేశారు. చేరెడ్డి వెంకట్ రెడ్డి వారి కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఆ కుటుంబాన్ని అన్నివేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదాని అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఐల మల్లేశం, ఉపసర్పంచ్ బార్ల గణేష్, ఓబీసీ సెల్ జిల్లా సెక్రెటరీ బండారి ప్రభాకర్, గ్రామ వార్డు సభ్యులు ఎల్లయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నకిర్త మల్లయ్య, బోయినీ సత్తయ్య, గోదారి ఎల్లయ్య, హరీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన బీరప్ప



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని పోచన్నపేటకు చెందిన చింతపండు ఇందిరా, బాలరాజు ల కుమారుడు బాలకృష్ణ (టిఆర్ఎస్వి మండల అధ్యక్షుడు)వివాహానికి హాజరై నూతన వధూవరులను బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బేజారి బీరప్ప ఆశీర్వదించారు. వీరితోపాటుమండల అధ్యక్షులు సద్ది సోమిరెడ్డి, మండలనాయకులు పాల్గొన్నారు.

రాబోయే ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలి



నవతెలంగాణ-పెద్దవంగర

రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెదగాని సోమయ్య అన్నారు. ఇటీవల ఆయన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా మూడవసారి ఎన్నికయ్యారు. మండల పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సోమయ్యను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివద్ధి శూన్యమని, ప్రభుత్వంలో పేదలకు ఒరిగిందేమి లేదని విమర్శించారు. రాష్ట్రంలో రానున్నది బీజేపీ ప్రభుత్వమేనని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను మట్టికరిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మూడవసారి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు గౌడ్, మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్, తొర్రూర్ మండల అధ్యక్షుడు పల్లె కుమార్, కట్బోజు భాస్కర్, తలారి సోమయ్య, జలగం ఆనంద్, జాటోత్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాలరాజు పుట్టిన రోజు వేడుకలు

నవతెలంగాణ-బచ్చన్నపేట



బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుర్రం బాలరాజు పుట్టినరోజు శుభాకాంక్షలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్లల పూర్ణచందర్, ఉప సర్పంచ్ కొండ హరీష్, సందెల వెంకటేష్, సందెల బాల సిద్ధులు, చిమ్ముల విజయభాస్కర్, సందెల సతీష్ కుమార్, ఎండి యాకూబ్, వార్డ్ మెంబర్ కక్కర్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

పేదల గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

- సీపీఎం రాష్ట్ర వ్యాప్త పోరాటం
- జూన్ 18 నుండి 27 వరకు తెలంగాణ వ్యాప్త బస్సు యాత్ర
- మానుకోటలో జూన్ 18న ప్రారంభం
- ఉదయం 10 గంటలకు భారీ బహిరంగ సభ
- బృందా కారత్, తమ్మినేని వీరభద్రం హాజరు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలని.. పేదలపై ప్రభుత్వం నిర్బంధం ఆపాలని... అక్రమ కేసులు ఎత్తివేయాలని... పేదల ఇండ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు... రాష్ట్ర ప్రభుత్వం 5.50 లక్షలు.. ఆర్థిక సాయం చేయాలని... నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే పేదలకు పంచాలని... డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా పోరాటానికి సిద్ధమైనట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ 'నవతెలంగాణ' కు తెలిపారు. సీపీఎం ఆధ్వర్యంలో పేదల సమస్యల పరిష్కారం కోసం పేదల గుడిసెలు పట్టాలు సాధించడమే లక్ష్యంగా ఈనెల 18నుంచి 27 వరకు రాష్ట్ర వ్యాప్తంగా బస్సుయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బస్సు యాత్ర మహబూబాబాద్‌లో ఈనెల18న ప్రారంభమై 27 నాగర్‌కర్నూలు జిల్లాలో ముగుస్తుందని తెలిపారు. బస్సు యాత్ర సందర్భంగా 18వ తేదీన ఉదయం 10 గంటలకు మానుకోటలో బైపాస్ రోడ్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. బస్సు యాత్ర ప్రారంభానికి భారీ బహిరంగ సభకు సీపీఎం పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యఅతిథిగా హాజరుకానున్నట్లు తెలిపారు.

2014లో ఎన్నికల ముందు బిజెపి ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద 2022 నాటికి దేశంలో పేదలందరికీ ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందని అన్నారు 9సంవత్సరాలు గడిచిన పేదలకు ఇల్లు ఇవ్వడంలో విఫలమైందని అన్నారు. అభివృద్ధి పేరుతో పేదలు వేసుకున్న గుడిసెలను ఇండ్ల ను ప్రొక్లైన్లు డోజర్లతో కూల్చి వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కోటిన్నర గుడిసెలను కూల్చారని నిర్బంధం పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో రాష్ట్రంలో ప్రతి పౌరునికి తినడానికి తిండి ఉండడానికి ఇల్లు కట్టుకోవడానికి బట్ట అధికారులు ఉన్న పాలకులు ఇవ్వాల్సిన బాధ్యత రాజ్యాంగంలో ఉందని అన్నారు. మోడీ ప్రభుత్వం రాజ్యాంగ సూచనలు పట్టించుకోకుండా అమలు చేయకుండా తప్పించుకోవాలని చూస్తుందని విమర్శించారు. విదేశాల్లో ఉన్న నల్లధనాన్ని తెచ్చి పేదలకు ప్రతి ఒక్కరి బ్యాంకు ఎకౌంట్లో 15 లక్షలు వేస్తానని ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని మాట ఇచ్చి మోసం చేసింది అని అన్నారు. కాంగ్రెస్ ఇందిరమ్మ గృహాలు పిట్టగూళ్లలాగా ఉన్నాయని పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో పేదలు అందరికీ డబుల్ బెడ్ రూమ్‌ఇల్లు కట్టిస్తామని చెప్పిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేరలేదని అన్నారు. ఇండ్లు లేని పేదలు లక్షలాదిమంది ఉంటే కట్టించిన గృహాలు ఎవరికి ఇవ్వాలో అర్థం కాక తాళాలు వేసి వదిలేశారని ఆందోళన వ్యక్తం చేశారు.అరకొరగా పంచిన డబ్బులు గృహాలు అన్యాక్రాంతమయ్యాయని అర్హులకు ఇవ్వలేదని అసలు ఇప్పుడు ఇవ్వలేమని చేతులెత్తేశారని అన్నారు. ఇల్లు నిర్మించుకోవడానికి మూడున్నర లక్షల ఆర్థిక సాయం చేస్తామని అసెంబ్లీలో గృహలక్ష్మి పథకాన్ని ప్రకటించినప్పటికీ నేటికీ ప్రణాళిక విధి విధానం లేక ప్రారంభానికి నోచుకోలేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంటి స్థలాలు లేని పేదలు వేలాది నందిగా ఉన్నారని, ప్రభుత్వ భూమిలో 22 జిల్లాల్లో 61 కేంద్రాల్లో 48వేల మంది ఇండ్లు నిర్మించుకుని అక్కడే నివాసం ఉంటున్నారే అన్నారు. ప్రభుత్వం జీవో నెంబర్ 58 59 ప్రకారం ప్రభుత్వ భూములలో నివాసం ఉంటున్న వారందరికీ క్రమబద్ధీకరణ చేస్తామని ప్రకటించిందని, 2020 కంటే ముందే ఇల్లు ఉండాలని ఏదైనా ఆధారం ఉండాలని నిబంధన విధించింది అని అన్నారు. గుడిసెలు వేసుకున్న పేదలకు ఆ జీవో ప్రకారం ఇంటి స్థలం దక్కే పరిస్థితి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే రాజకీయ పలుకుబడి కలిగిన బడా బాబులు ఆక్రమించుకున్న ప్రభుత్వ భూములనుఅప్పనంగా రెగ్యులర్ చేసుకోవడానికి 58జీవో ఆధారంగా ఉపయోగపడుతుందని పేదలకు ఒరిగేదేమీ లేదన్నారు. 59 జీవోలో ఉన్న నిబంధన రద్దు చేయాలని నేటి వరకు ప్రభుత్వ భూమిలో పేదలు వేసుకున్న గుడిసెలు లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి అద్దెలు చెల్లించలేక ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న పేదలపై పోలీసులు నిర్బంధం ప్రయోగించి అక్రమంగా కూల్చివేస్తున్నారని కేసులు పెడుతున్నారని జైలుకు పంపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి వెంచర్లు చేసి రోడ్లు పోసి రాళ్ళు పాతి అమ్ముకుంటున్న రియల్ ఎస్టేట్ వ్యాపార జోలికి వెళ్లడం లేదని విమర్శించారు. తక్షణం పేదలపై నిర్బంధం ఆపాలని రియల్ వ్యాపారాలు కబ్జా చేసిన భూములను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు పేదలకు పంపించిన పట్టా కాగితాలకు భూములు కేటాయించాలని హద్దులు నిర్ణయించాలని ఇంటి నెంబర్లు కరెంట్ మీటర్లు తాగునీటి కనెక్షన్లు ఇవ్వాలని గృహలక్ష్మి పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం మానుకోటలో నిర్వహించే సిపిఎం భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

ఖరీఫ్‌లో ముందస్తుగా వరి సాగు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్

నవతెలంగాణ-పాలకుర్తి

ఖరీఫ్ సీజన్‌లో వరి సాగును ముందస్తుగానే చేపట్టాలని జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ రైతులకు సూచించారు. బుధవారం పాలకుర్తి వ్యవసాయ శాఖ ఉపసంచాలకులు అజ్మీర పరశురాం నాయక్‌తో కలిసి మండలంలోని విసునూరులో రైతు నాటువేసిన వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వానాకాలంలో వరి సాగును ముందస్తుగా చేసుకోవడం వల్ల కలిగే లాభాలను రైతులకు వివరించారు. వానాకాలం వరిని ముందస్తుగా సా గు చేద్దాం- యాసంగి పంటలను ప్రకృతి వైపరీత్యాలనుంచి కాపాడుకోవాలని సూచించారు. గత రెండు, మూడు సంవత్సరాల నుండి యాసంగి కాలంలో వేసిన వరి ఇతర ఆరుతడి పంటలు కోత దశలో అకాల వర్షాలు వడగండ్లు, వానలు, ఈదురు గాలుల వల్ల వివిధ పంటల్లో నష్టాలు జరుగుతున్నాయని వివరించారు .ఈ నష్టాలను అధిగమించడానికి వానాకాలం వరి పంటను ముందస్తుగా సాగు చేసి పంట కోతలను అక్టోబర్ మూడో వారం నుండి నవంబర్ మొదటివారం లోపు పూర్తి చేసుకోగలిగినట్లయితే రెండవ పంట సాగుకు నేల తయారీకి అనుకూలమైన సమయం ఉంటుందని తెలుగు సూచించారు.యాసంగి వరి నారు మడులను నవంబర్ 15 – 20 మధ్యలో తయారు చేసుకోవాలని, మార్చి చివరి వరకు లేదా ఏప్రిల్ మొదటి వారంలో పంట కోతలను పూర్తి చేసుకోవచ్చని అన్నారు. అకాల వర్షాలు వడగండ్ల వానాల నుండి పంటలను రక్షించుకోవడానికి నూక సమస్యను అధిగమించడానికి వీలుంటుందని. ఈ ముందస్తు సాగు అను కూలమైనటువంటి వరి వంగడం రకాలను ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ముత్తిరెడ్డి వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.



లక్ష సాయం కోసం అష్ట కష్టాలు పడుతున్న బీసీలు

మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్

నవతెలంగాణ-నరసింహులపేట

ప్రభుత్వం ఇచ్చే లక్ష సాయం కోసం బీసీలు అష్టకష్టాలు పడుతున్నారని మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరోజు రాజశేఖర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ కులవృత్తి కులాలకు లక్షరూపాయల ఆర్థిక సహాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నన్నారని, గడిచిన ఐదేండ్లనుండీ ప్రభుత్వ ఋణాల కోసం ఎదురుచూస్తున్న బీసీ నిరుద్యోగ యువతకు ఒక్క లోను కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల దరఖాస్తులను బుట్టదాఖలు చేసిన ప్రభుత్వం లక్ష సాయం పేరుతో కొత్త రాగం అందుకుందని ఎద్దేవా చేశారు. 119బీసీ కులాల్లో కేవలం 15కులాలకు మాత్రమే ఈస్కీము వర్తిస్తుందని ప్రకటించి మరోసారి బీసీ సమాజాన్ని నిట్టనిలువునా చీల్చిందని ఆగ్రహం వెళ్లగక్కారు. 8 సంవత్సరాల నుండి ఊసే లేని బీసీలు ఓట్ల కోసం గుర్తొస్తున్నారని, లక్ష పేరుతో గతకొన్ని రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సర్టిఫికెట్ల జారీలో అధికారుల అలసత్వానికి అంతులేకుండా పోయిందని వాపోయారు. చిన్న సాయం కోసం ఎన్నో షరతులు పెట్టిన ప్రభుత్వం ఈనెల 20వ తేదీ చివరి డేట్‌గా నిర్ణయించింది. అయితే బీసీల్లో ఉన్న సంచార జాతుల, ఇతర నిమ్న కులాలవారు ప్రభుత్వ నిబంధనతో అయోమయంలో పడ్డారన్నారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డవారు తమతమ ఊర్లకు వచ్చి ఈస్కీము లబ్ధి కోసం పడిగాపులు కాస్తున్నారన్నారు. సర్వర్ డౌన్ పేరుతో కొన్ని రోజులు, సంబంధించిత అధికారులు లేరంటూ సామాన్యులకు మొండిచేయి చూపిస్తున్న అధికారులు అధికార ప్రజాప్రతినిధుల రిఫరెన్స్‌తో వచ్చిన దరఖాస్తులకు క్లియరెన్స్ ఇస్తున్నారనే సమాచారం వస్తోందన్నారు. మండుతున్న ఎండలకు నీడలేక, నీళ్ల లేక వడదెబ్బతో గేరొచ్చి అడ్డం పడుతున్న లబ్ధిదారుల బాధలు అధికారులకు పట్టడంలేదన్నారు. దరఖాస్తు ఫారాలు తీసుకోవడానికి కూడా సరైన కౌంటర్ ఏర్పాటు చెయ్యక పోవడంతో కార్యాలయ పునాదులపై నిలబడి కిటికీ చువ్వలు పట్టుకొని వ్రేలాడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈస్కీము చివరితేదీని పెంచడంతో పాటు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ లక్ష సాయం అందించాలని డిమాండ్ చేశారు.



యువత సన్మార్గంలో నడవాలి

క్రీడా స్ఫూర్తిని నింపుకోవాలి - మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-పాలకుర్తి

యువత క్రీడా స్ఫూర్తితో సన్మార్గంలో నడవాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. క్రికెట్ క్రీడాకారులకు సీఐ దేవనపల్లి విశ్వేశ్వర్ క్రీడా సామాగ్రిని బహుకరించగా క్రీడా సామాగ్రిని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ యువత ఎప్పుడూ నైరాశ్యానికి గురి కావద్దని, జీవితంలో ఆటుపోట్లు సహజం, అనివార్యమని వాటిని ఎదుర్కొనే ధైర్యాన్ని మెలకువలను శక్తిని సముపార్జించుకోవాలని మంత్రి ఎర్రబెల్లి సూచించారు. వత్తిడిలను వదులుకోవాలి. ఆత్మ నిబ్బరంతో గుండె ధైర్యంతో ముందుకు సాగాలన్నారు. నిత్య జీవితంలో ఒత్తిడిని జయించాలన్నా, జీవితంలో ఎత్తుపల్లాలను ఎదుర్కోవాలన్నా క్రీడలు గొప్ప సాధనాలని మానసిక ఉల్లాసం దేహ దారుఢ్యంతో పాటు క్రీడా స్ఫూర్తిని నింపుకోవడానికి క్రీడలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. నేను చిన్నప్పుడు అన్ని రకాల ఆటలు ఆడే వాడిని అందుకే దృఢంగా ఉన్నానని. 40 ఏళ్ళుగా రాజకీయాల్లో ఓటమి ఎరగకుండా పనిచేస్తున్నానని తెలిపారు. ఇదంతా చిన్నప్పటి క్రీడల వల్ల సాధ్యమైందని. యువత క్రీడలను నిత్యజీవిత0లో భాగం చేసుకోవాలన్నారు. క్రీడా స్ఫూర్తిని నింపుతూ క్రీడలను ప్రోత్సహిస్తూ పాలకుర్తి పోలీసులు తీసుకున్న కృషిని మంత్రి ఎర్రబెల్లి అభినందించారు. యువతకు ఆట వస్తువులను పంపిణీ చేసినందుకు ఆయన సీఐ, ఎస్ఐలను కొనియాడారు. ఇందుకు చొరవ చూపిన పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్‌ని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులు ఈ ఆట వస్తువులని సద్వినియోగం చేసుకుంటూ ఆయా ఆటల్లో రాణించాలని, అవసరమైతే పోటీల్లో పాల్గొని మంచి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.అనంతరం మంత్రి క్రికెట్ ఆడారు. వికెట్ల ముందు బ్యాట్ పట్టి మంత్రి నిలబడగా, సిఐ విశ్వేశ్వర్ బంతిని విసిరారు. ఆ బంతిని మంత్రి నేరుగా బౌండకి తరలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసులు, గ్రామంలోని ప్రముఖులు, యువ క్రీడాకారులు, పలువురు యువకులు పాల్గొన్నారు.



అటెండర్ పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-మహబూబాబాద్

స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్ట్ తొర్రూర్‌లో రెండు సంవత్సరాల పాటు ఖాళీగా ఉన్న కోర్ట్ అటెండెంట్ (01) పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని జిల్లా ప్రిన్సిపాల్ సెషన్ జడ్జి, మహబూబాబాద్ వారు బుధవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ పోస్టుకు నెలకు వేతనంగా రూ. 3,000/ చెల్లిస్తారని తెలిపారు. సబార్డి నేట్ కోర్టులు లేదా హైకోర్టు సేవలో లాస్ట్ గ్రేడ్ సర్వీస్ అందించిన వారైన, ఆఫీస్ సబార్డినేట్ లేదా మరేదైనా ఇతర పోస్ట్‌లో పనిచేసి పదవీ విరమణ పొందిన వారు అర్హులని ఒకవేళ వారు అందుబాటులో లేకుంటే, బయటి వ్యక్తిని నియమించవచ్చునని అందుకు 7వ తరగతి పరీక్ష లేదా ఏదైనా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలని 18 సంవత్సరాలు నిండి 1/7/2023 నాటికి 34 సంవత్సరాలలోపు వయస్సు ఉన్న వారు అర్హులని ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాల వయో సడలింపు ఉంటుందని, స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులన్నీ నిర్దేశిత ప్రొఫార్మాలో ఎన్‌క్లోజర్‌లతో 22/06/2023న లేదా అంతకంటే ముందు సాయంత్రం 5–00 గంటలలోపు తగినంత సమాచారం లేని, సరైన ధృవీకరణ లేని దరఖాస్తులు తిరస్కరించబడతాయని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కూల్ వాటర్ క్యాన్లు అందజేత



నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలో రామన్నగూడెం గ్రామంలోని యుపిఎస్ ప్రభుత్వ పాఠశాలకు లయన్స్ క్లబ్ సహకారంతో మూడు కూల్ వాటర్ క్యాన్లను అందజేసినట్లు లయన్స్ క్లబ్ నెల్లికుదురు మండల కోశాధికారి మదిలింగమూర్తి తెలిపారు. బుధవారం లయన్స్ క్లబ్ తొర్రూర్ చైర్మన్ రేగురు వెంకన్న జన్మదిన సందర్భంగా వాటర్ క్యాన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజియన్ చైర్మన్ రేగురి వెంకన్న జన్మదిన పురస్కరించుకొని విద్యార్థులకు పాఠశాలలో మౌలిక వసతులలో కొన్ని అందించాలనే ఉద్దేశంతో 20 లీటర్ల ఈ వాటర్ క్యాలను పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టాడని తెలిపారు. విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో విద్యను నేర్పించేందుకు అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే బోధన చేయబడుతుందని దీనిని విద్యార్థులు సద్వి నియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ఎన్నో రకాలైన వసూలు ఏర్పాటు చేసిందని తెలిపారు. అందులో పిల్లలకు చల్లని నీరు కూడా అందించేందుకు మా వంతు సహకారం చేస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో ఈ పాఠశాల అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని తెలిపారు. ఈ పాఠశాలకు వాటర్ క్యాన్ల అందించిన రేగురి వెంకన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జి బాలు, బి.బుచ్చి రామయ్య, జె.రాంబాబు, వార్డుమెంబర్ వడ్డే బోయిన బాబురావు పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ఉత్సవాలు నిర్వహించే నైతిక హక్కు లేదు

నవతెలంగాణ-నర్సింహులపేట

దశాబ్ది ఉత్సవాల పేరుతో ఆర్భాటాలు నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వానికి కెసిఆర్‌కు ఉత్సవాలు నిర్వహించే నైతిక అర్హత లేదని ప్రజల ఆకాంక్షలు నెరవేర్చని ప్రభుత్వానికి ఆ హక్కు లేదని డోర్నకల్ కాంగ్రెస్ ఇన్చార్జి రామచంద్ర నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖునీ చేసిందని నిరుద్యోగాన్ని పెంచిందని ఐదు లక్షల కోట్ల అప్పులు చేసి ప్రజల నెత్తిన భారం మోపిందని కాంట్రాక్టు వ్యవస్థ ఉండదని చెప్పిన కేసీఆర్ క్రమబద్ధీకరణ చేయడంలో విఫలమయ్యాడని డబుల్ బెడ్ రూమ్ ఇవ్వడంలో కెసిఆర్ మోసం చేశాడని రైతులకు రుణమాఫీ చేయకుండా రైతాంగాన్ని మోసం చేశాడని పోడు భూములకు పట్టాలిస్తానని చెప్పి కాలయాపన చేస్తూ ప్రజల్ని మభ్యపెడుతూనే ఉన్నాడని అర్హులైనటువంటి వారందరికీ రేషన్ కార్డు ఇవ్వడంలో విఫలమయ్యాడని నిరుద్యోగుల అందరికీ జీవన భృతి అందించడంలో విఫలమయ్యాడని వారు దుయ్య బట్టారు. ప్రతి నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు నీరుస్తానని హామీ ఇచ్చి నేటికీ అమలు చేయలేదని హామీల ప్రభుత్వంగా మారిందని, అన్నారు. కేసీఆర్ ఇచ్చిన హామీల అమలు కోసం పోరాటాన్ని ఉధృతం చేయాలని అన్ని వర్గాల ప్రజల్ని కోరారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ డోర్నకల్ నియోజకవర్గంలో అన్ని మండలాలలో గతంలో పోసిన సీసీ రోడ్డులకు కొత్త శిలాఫలకాలు వేసి శంకుస్థాపన చేసుడు సిగ్గుచేటు అని ఆయన అన్నారు గతంలో కాంగ్రెస్లో గెలిచిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్ ఆ నిధులు మొత్తం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని ఆయన అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలో అభివృద్ధి శూన్యం ఆయన అనుసరులు ఇసుక మాఫియా బెల్లం మాఫియా తప్ప ఏం అభివృద్ధి చేసిన పనులు ఏమి లేదని ఆయన విమర్శించారు. ఈ సారి కాం గ్రెస్ ప్రభుత్వం వస్తుందని డోర్నకల్ నియోజకవర్గంలో జండా ఎగరవేయడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అనంతరం గత వారం రోజుల క్రితం స్వతంత్ర సమరయోధుడు బొల్లం గౌరయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో వారి కుటుంబాన్ని ఓ దార్చి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జీనుకల రమేష్, అనిల్, సంతోష్‌తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి వడదెబ్బ - అసుపత్రిలో చికిత్స



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు ఎం.వీరస్వామి వడదెబ్బ గురై మానుకోట ఏరియా ఆసుపత్రిలో చికిత్సకు చేరారు. ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ సంఘం బాధ్యులు చాగంటి ప్రభాకర్ కథనం ప్రకారంబుధవారం డోర్నకల్ మండలం తెల్లబండ ఎంపీపీఎస్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏం వీరస్వామి ఉదయమే పాఠశాలకు హాజరై పిల్లలు బడికి రావాలని ఇంటింటికి తిరుగుతున్న క్రమంలో విపరీతమైన ఎండ వేడి, వడ గాల్పులతో ఆకస్మికంగా పాఠశాలల్లోనే స్పృహ తప్పి పడిపోయారు. పిల్లల తల్లిదండ్రులు వెంటనే స్పందించి అంబులెన్స్‌కు ఫోన్ చేసి, ఏరియా హాస్పిటల్ మహబూబాబాద్‌లో చేర్పించారు. ప్రాణాపాయ స్థితి నుండి బయటపడినారు. ఏరియా హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఏం.వీరస్వామిని ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మహబూబాద్ జిల్లా కమిటీ అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ నాయకులు పరామర్శించారు.సంఘం జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్ మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు కనీసం 45 డిగ్రీలకు పైగా నమోదు అవుతు, విపరీతమైన వడగలుపులు వస్తున్న దృష్ట్యా విద్యార్థిని విద్యార్థుల యొక్క ఆరోగ్య పరిస్థితి దృష్టిలో ఉంచుకొని పాఠశాలలకు సెలవులో పొడిగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెవుల నాగార్జున, జిల్లా కార్యదర్శి జె.యాకయ్య, జిల్లానాయకులు డి.మహేందర్, జి.రామ్మూర్తి, ఎల్.రమేష్ విజయలక్ష్మి, హైమవతి తదితరులు పాల్గొన్నారు.

ఆఫీస్‌ల ముందు ఎండకు అడ్డం పడుతున్న లబ్ధిదారులు

జోరుగా పైరవీలు శంతన్ రామరాజు

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రభుత్వం ఇచ్చే లక్ష సాయం కోసం బీసీలు అష్టకష్టాలు పడుతున్నారని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. బీసీ కులవృత్తి కులాలకు లక్షరూపాయల ఆర్థిక సహాయం కోసం అధికారుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న బీసీల సమస్యలను మానుకోట తహసీల్దార్ కార్యాలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈసందర్భంగా శంతన్ రామరాజు మాట్లాడుతూ గడిచిన ఐదేండ్ల నుండీ ప్రభుత్వ ఋణాల కోసం ఎదురుచూస్తున్న బీసీ నిరుద్యోగ యువతకు ఒక్క లోను కూడా ఇవ్వలేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా లక్షల దరఖాస్తులను బుట్టదాఖలు చేసిన ప్రభుత్వం లక్ష సాయం పేరుతో కొత్త రాగం అందుకుందని ఎద్దేవా చేశారు. 119బీసీ కులాల్లో కేవలం 15కులాలకు మాత్రమే ఈస్కీం వర్తిస్తుందని ప్రకటించి మరోసారి బీసీ సమాజాన్ని నిట్టనిలువునా చీల్చిందని ఆగ్రహం వెళ్లగక్కారు. లక్ష పేరుతో గత కొన్ని రోజులుగా తహసీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా సర్టిఫికెట్ల జారీలో అధికారుల అలసత్వానికి అంతులేకుండా పోయిందని వాపోయారు. చిన్న సాయం కోసం ఎన్నో షరతులు పెట్టిన ప్రభుత్వం ఈనెల 20వ. తేదీ చివరి డేట్‌గా నిర్ణయించింది. అయితే బీసీల్లో ఉన్న సంచార జాతుల, ఇతర నిమ్న కులాలవారు ప్రభుత్వ నిబంధనతో అయోమయంలో పడ్డారన్నారు.సర్వర్ డౌన్ పేరుతో కొన్ని రోజులు, సంబంధించిత అధికారులు లేరంటూ సామాన్యులకు మొండిచేయి చూపిస్తున్న అధికారులు అధికార ప్రజాప్రతినిధుల రిఫరెన్స్‌తో వచ్చిన దరఖాస్తులకు క్లియరెన్స్ ఇస్తున్నారనే సమాచారం వస్తోందన్నారు. మండుతున్న ఎండలకు నీడలేక, నీళ్ల లేక వడదెబ్బతో గేరొచ్చి అడ్డం పడుతున్న లబ్ధిదారుల బాధలు అధికారులకు పట్టడంలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈస్కీము చివరితేదీని పెంచడంతో పాటు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ లక్ష సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఇది కేవలం ఎన్నికల స్టంట్ గానే భావించాల్సి వస్తుందని హెచ్చరించారు.

అక్రమ పట్టాలను రద్దు చేయాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-మహదేవపూర్

ధరణి లోని లోపాల వలన మహదేవపూర్ మండలం లోని బట్టికొట్టు, సూరారం లోని లక్ష్మీపురం శివారు, కాలేశ్వరం లోని 129 సర్వే నెంబర్ గల భూమి, పూసుకుపల్లి లోని 23 సర్వే నెంబర్ గల భూమి, అన్నారం లోని తాళ్లగడ్డ శివారు, పెద్దంపేట మొదలైన రెవెన్యూ భూమిలో క్షేత్వారు కన్నా ఎక్కువ భూమిని కొంతమంది అక్రమంగా పట్టాలు చేయించుకొని రైతుబంధును అనుభవిస్తున్నారు. అటువంటి దొంగ పట్టాలను వెంటనే రద్దు చేసి క్షేత్వారు ఆధారంగా మోకా సర్వే చేయించి నిజమైన రైతన్నలకు న్యాయం చేయాలని తప్పు చేసిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని జెడ్పిటిసి గుడాల అరుణ శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. లేనియెడల ఇబ్బంది పడుతున్న రైతన్నల తో కలిసి తహసీల్దారు కార్యాలయం ముందు వారి సమస్యలు పరిష్కరించబడే వరకు ఎన్ని రోజులైనా నిరసన దీక్షలు చేపడతామని హెచ్చరించారు.

వధూవరులకు చల్లా నారాయణ రెడ్డి ఆశీర్వచనాలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం రాపెల్లికోట గ్రామ వాస్తవ్యులు కాట్రేవుల వెంకటమ్మ-లింగయ్య కుమార్తె షారోన్ పుష్పం-రమేష్ యాదవ్ వివాహం బుధవారం ఘనంగా జరిగింది. వధూవరులను బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, కాటారం సహకార బ్యాంకు చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఆయన వంట స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



వైభవంగా

ధ్వజస్తంభ ప్రతిష్టాపన

నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని పాలంపేట గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా జరిగింది గత నెల రోజులుగా గ్రామస్తులు దాతల సహకారంతో ఆలయ పునరుద్ధరణ పనులు ముమ్మురంగా కొనసాగించారు. సుమారు పది లక్షల భారీ వ్యయంతో ధ్వజ స్తంభ ప్రతిష్టాపన యాగశాల దేవాలయంలో లోపల గ్రానైట్ నిర్మాణం అన్నదాన కార్యక్రమం తదితర కార్యక్రమాలన్నీ గ్రామంలో పండగ వాతావరణంలో నెలకొంది. దేవాలయం చుట్టూ విద్యుత్ దీపాలతో వెలుగులు నింపారు ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు డింగరి పురుషోత్తమాచార్యులు ఆధ్వ ర్యంలో ఐదుగురు వేద పండితులు మూడు రోజుల పాటు ధ్వజస్తంభ ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ఉదయం ఏడు గంటల 22 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రతిష్ట, దిష్టి కుంభ మహా పూర్ణాహుతి, దేవత ఉద్వాసన, ఆచార్య సంభావన తీర్థ ప్రసాద వితరణ అనంతరం 1000 మందికి మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామస్తులందరూ అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు గావించి తన్మయత్వం పొందారు ఈ కార్యక్రమంలో ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ కొంక జనార్ధన్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు మల్క రమేష్, సర్పంచ్ డొలి రజిత శ్రీనివాస్, గ్రామస్తులు ఆకిరెడ్డి రామ్మోహన్రావు, బండి శ్రీనివాస్, ఉప సర్పంచ్ మార్క జయశంకర్, బాసాని అశోక్, పిల్లల మరి శివ, రాము, దండ పెల్లి సారంగం, గోరంట్ల విజయ్ ఆలయం కమిటీ సభ్యులు దాతలు, గ్రామ పెద్దలు, భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ముమ్మరంగా నాంచారమ్మ రోడ్డు

పనులు ప్రారంభం

నవతెలంగాణ-వెంకటాపూర్

మండలంలోని రామానుజాపూర్ గ్రామపంచాయతీ పరిధి ఎరుకల నాంచారమ్మ జాతరకు వెళ్లే రోడ్డు పనులను బుధవారం సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ర సమ్మయ్య ప్రారంభించారు. నాంచారమ్మ జాతర కమిటీ చైర్మన్ లోకిని రాజు చొరవతో మంత్రి సత్యవతి రాథోడ్ నాంచారమ్మ జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యం కల్పించడం కోసం జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లి సుమారు 17 లక్షల నిధులను కేటాయించారు. తెలంగాణ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కేతిరి బిక్షపతి, పల్ల కొండ భాస్కర్ ఆధ్వర్యంలో రోడ్డు పనులు గ్రామ సర్పంచ్ తుమ్మేటి రాగిరెడ్డి బుధవారం ప్రారంభించారు అనంతరం ఆయన మాట్లాడుతూ జాతరకు వెళ్లే భక్తులతో పాటు పంట పొలాలకు వెళ్లే రైతులకు సౌకర్యంగా కలుగుతుందని సర్పంచ్ తుమ్మేటి రాజిరెడ్డి , టిఆర్ఎస్ సీనియర్ నాయకులు బుర్ర సమ్మయ్య అన్నారు. కార్యక్రమంలో నారాయణగిరి పల్లి వెళ్తుర్లపల్లి సర్పంచులు మాడ ప్రకాష్, బొజ్జ జగన్మోహన్ రావు తో పాటు, పిట్టల ఐలు స్వామి ,కనుకుంట్ల రవి, రైతులు తదితరులు ఉన్నారు.



పోగొట్టుకున్న ఫోన్

బాధితుడికి అప్పగింత

నవతెలంగాణ-మహదేవపూర్

హన్మకొండకు చెందిన చొల్లోటి సురేశ్ అనే వ్యక్తి తన మొబైల్‌ను మండల పరిధిలో పోగొట్టుకున్నాడు. మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలిసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వెంటనే కాళేశ్వరం పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి ఫోన్‌ను బ్లాక్ చేసి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి మొబైల్‌ను గుర్తించి పట్టుకున్నారు. బుధవారం కాళేశ్వరం పోలీసుల అధ్వర్యంలో బాధితుడికి తిరిగి ఫోన్‌ను అప్పగించారు.

మన నిజమైన హీరోలే రక్త దాతలు

గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్

నవతెలంగాణ- ములుగు



నిజమైన దేవుళ్ళు,మన నిజమైన హీరోలే రక్త దాతలని గవర్నర్ డాక్టర్ తమిళిసై సౌందర రాజన్ అన్నారు. పంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాజ్ భవన్ కమ్యూనిటీ(సంస్కృతి) హాల్ లో,రాజ్ భవన్ తెలంగాణ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో బుధవారం అత్యధిక సంఖ్యలో రక్త దానం చేసిన వారికి తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులుతమిళిసై సౌందరరాజన్ అవార్డులు ప్రదానం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా నుండి ఒక్కొక్కరిని అత్యధిక సంఖ్యలో రక్త దానం చేసిన వారిని ఎంపిక చేసారు. ఇందులో ములుగు జిల్లా ములుగు మండలం బరిగలపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కొత్తపల్లి పోషన్న అత్యధికంగా 30 సార్లు రక్త దానం చేసినందున అవార్డు, సర్టిఫికెట్ తో ఘనంగా సత్కరించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ..... నిరంతరాయంగా రక్త దానం చేస్తూ, మిగతా వారితో చేయించాలన్నారు. ఈ సందర్భంగా సన్మానం పొందిన పోషన్న మాట్లాడుతూ. గవర్నర్ చేత సన్మానం ఎంతో మంది యువత కు, ఉపాధ్యాయులకు స్ఫూర్తి గా భావిస్తున్నానన్నారు. 2001 నుండి ప్రతీ సంవత్సరం రక్త దానం చేస్తూ వస్తున్నానన్నారు. కరోనా సమయం లో 2020 లో రక్త నిధి సేవా ప్రస్థానం గ్రూపు ఏర్పాటు చేయగా 250 సంఖ్యతో, ఆపదలో రక్తం అవసరం ఉందని తెలిపిన ప్రతీ ఒక్కరికీ రక్త దాతల ను అందుబాటులో తీసుకు వస్తున్నానన్నారు. అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ కూడా 3, 4 నెలలకు ఒకసారి రక్త దానం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్ ఎస్ కష్ణ ఆదిత్య ప్రోత్సాహంతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కన్వీనర్ డాక్టర్ అప్పయ్య సహరంతో అవార్డ్ రావడానికీ నన్ను ఎంపిక చేసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలక మండలి సభ్యులు కొత్తపల్లి ప్రసాదరావు కి, రెడ్ క్రాస్ మెంబర్ చుంచు రమేష్-ములుగు కు కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ రెడ్ క్రాస్ చైర్మన్, విజయ్ చందర్ రెడ్డి కూడా పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ అవార్డు కు ఎంపికై సన్మానం పొందినందుకు మా పాఠశాల విద్యా శాఖ అధికారులైన, డిఇఓ పాణిని, క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ములుగు మండల విద్యాశాఖాధికారి సామల శ్రీనివాసులు,జంగాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సామిండ్ల వీరెందరర్, సహచర ఉపాధ్యాయులు అందరూ అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ అధికారులకు, విద్యా శాఖ అధికారులకు, ఉపాధ్యాయులకు, అందరికీ పేరు పేరున పోషన్న కతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో గణనీయంగా పెరిగిన వైద్య సేవలు

జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య, ఐటిడిఏ పిఓ అంకిత్

నవతెలంగాణ - ములుగు



ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గణనీయంగామెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవనంలో నిర్వహించిన తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం వేడుక లలో జిల్లా కలెక్టర్ ఎస్. కష్ణ ఆదిత్య, ఐటిడిఏ పిఓ అంకిత్, గ్రంధాలయ చైర్మన్ గోవింద్ నాయక్, జెడ్పిటిసి సకినాల భవాని, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి ల తో కలిసి పాల్గొన్నారు. ముందుగా ఆకస్మికంగా మృతి చెందిన జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్ సంతాపంగా విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, అధికార యంత్రాంగంతో సహా అందరూ మౌనం పాటించి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ క్రిష్ణ ఆదిత్య, ప్రజా ప్రతినిధులు అధికారులు కలిసి జ్యోతి ప్రజ్వలనతో ప్రారం భించారు. ఆరోగ్య దినోత్సవం కు సంబంధించి గిరిజన భవన్‌లో జిల్లాలో అమలవుతున్న వివిధ ఆరోగ్య కార్యక్ర మాలకు సేవలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేసి కార్యక్రమాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమాల అమలు పట్ల వివరాలు అడిగి తెలుసుకు న్నారు. తొమ్మిది సంవత్సరాలకు సంబంధించి వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి వైద్యులు, క్షేత్రస్థాయి సిబ్బంది సేవల పట్ల జిల్లాలో జరిగిన ప్రగతి పట్ల తన సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో, జిల్లా ఆసుపత్రిలో కాన్పులు కు సంబంధించి నాడు నేడు ప్రగతి పట్ల సంతప్తి వ్యక్తం చేశారు. ఒకప్పుడు 30 శాతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహించే ప్రసవాలు, ఈరోజు ప్రభుత్వ ఆసుపత్రులలో ములుగు జిల్లాలో 64శాతం ప్రజలకు ఉచితంగా కాన్పులు నిర్వహించి సేవలందిస్తున్నామని అన్నారు. వైద్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని కోరారు. రానున్న వర్షాకాలం దష్టిలో పెట్టుకొని గిరిజన ప్రాంతంలో వ్యాధులు కీటక జనిత వ్యాధులు మలేరియా, డెంగు, నీటి జనిత వ్యాధులు కలరా, టైఫాయిడ్, నీల విరేచనాలు ప్రబలే అవకాశాలు ఉన్నందున వైద్యశాఖ ముందస్తు ప్రణాళికలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఐటీడీఏ ఏటూరు నాగారం ప్రాజెక్ట్ ఆఫీసర్ అంకిత్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఫెసిలిటీసులలో నాణ్యమైన సేవలు మారుమూల ప్రాంతాలలో అందించాలని కోరారు. జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్‌గోవింద నాయక్, జడ్పిటిసి సకినాల భవాని, ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కోవిడ్ సమయంల వైద్య ఆరోగ్య సిబ్బంది ,ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్స్, వైద్యాధికారులు ల్యాబ్ టెక్నీషియన్స్ అందరూ తమ ప్రాణాలకు తెగించి విశేషమైన సేవలు అందించడం జరిగిందని కొనియాడారు. వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో సభా అధ్యక్షత వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య రాష్ట్ర ప్రభుత్వ సందే శాన్ని సభలో చదివి వినిపించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే వైద్య ఆరోగ్యశాఖ సేవలపై ప్రత్యేకించి రూపొందించిన లఘు చిత్రంతోపాటు ములుగు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ద్వారా రూపొందించిన లఘు చిత్రాన్ని ప్రదర్శించారు. సభలో వైద్య సిబ్బందికి బీపీ ఆపరేటర్లు, ఏఎన్ఎం లకు ఆశాలకు ప్రభుత్వం ద్వారా ఉచితంగా సారీలు అందించారు. అనంతరం ప్రజల అవగాహన కోసం ఏర్పాటు చేసిన కరపత్రాలను ఆవిష్కరించారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలు అందించిన వివిధ కేటగిరీలకు సంబంధించిన వారికి వైద్యాధికారులకు, పారామెడికల్ సిబ్బందికి, ఆశా కార్యకర్తలకు, జిల్లా ఆసుపత్రి సిబ్బందికి మెమోటోలు, ప్రశంసా పత్రాలు అందించారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ అప్పయ్య, జిల్లా ఆసుపత్రి సూపరింటెం డెంట్ ద్వారా జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రోగుల కు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం నుండి గిరిజన భవనం దాకా వైద్య ఆరోగ్య సిబ్బందిచే ఆరోగ్య కార్యక్రమాల పట్ల అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఏరియా హాస్పిటల్ ఇన్చార్జి సూపర్ ఇండెంట్ డాక్టర్ జాన్సన్, జెడ్పీ సీఈవో ప్రసూన రాణీ, డిపిఓ వెంకయ్య, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తులా రవి, డిసిఓ సర్దార్ సింగ్, జిల్లా,పశుసంవర్ధక శాఖ అధికారి, డిపిఆర్ఓ రఫిక్, జిల్లాలోని వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సంబంధించిన వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, పల్లె దవఖానకు సంబంధించిన వైద్యాధికారులు, ఆయుష్ , ఆరోగ్యశ్రీ తదితర వైద్యాధికారులు పాల్గొన్నారు.

యువత అధికంగా పాల్గొని బహుమతులు గెలుచుకోవాలి

ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలుమూరి వెంకట్

నవతెలంగాణ - ములుగు



రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ పోటీలలో యువత అధికంగా పాల్గొని బహుమతులు గెలుచుకోవావలనీ ఎన్ఎస్యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలుమూరి వెంకట్ పిలుపునిచ్చారు. ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు కాంగ్రెస్ పార్టీ, ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి కోటి ఆధ్వర్యంలో బుదవారం రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ కార్యక్రమం గురించి విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పిస్తూ సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎన్ఎస్యుఐ రాష్ట్ర అధ్యక్షులు బలుమూరి వెంకట్,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ విచ్చేసి మాట్లాడుతూ ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ స్ఫూర్తిగా తెలంగాణ రాష్ట్రంలో యువత యొక్క మేధస్సుని వెలికితీసే రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగినదని అన్నారు. ములుగు జిల్లా నుండి యువత అధిక సంఖ్యలో పాల్గొనాలని విద్యార్థులకు, యువతకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిందని, ఇంటికో ఉద్యోగం ఇస్తా అని చెప్పి కేసీఆర్ యువతను మోసగించి గద్దెనెక్కాడని, గత ఎన్నికల సమయంలో నిరుద్యోగ భతి ఇస్తానని చెప్పి నమ్మించి అధికారం చేజిక్కించుకున్న కేసీఆర్ నాలుగున్నర యేండ్లు గడిచిన ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని అన్నారు. యువత భవిష్యత్తుని నిర్వీర్యం చేస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించకుండా రాష్ట్ర విద్యార్థుల పాలిట శాపంగా కేసీఆర్ మారిపోయాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్మెంట్ ఇచ్చి పేద విద్యార్థుల ఉన్నత చదువుకు సహాయపడుతుందని, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి యువత భవిష్యత్తుని నిర్మిస్తామని, నిరుపేద విద్యార్థులను ఆదుకుంటామని ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ సభలో స్పష్టంగా చెప్పారని అన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో యువత మేధస్సుని మేల్కొలపడానికి, నైపుణ్యతను వెలికి తీయడానికి రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి, 18 నుండి 35 సంవత్సరాల వయస్సు గల యువతకి క్విజ్ కాంపిటీషన్ ఏర్పాటు చేసి ఉత్తీర్ణులైన మొదటి నలభై మందికి ప్రోత్సాహకర బహుమతులు అందజేస్తున్నామని అన్నారు. ఈ కాంపిటీషన్ యందు పేరుని నమోదు చేయడానికి 7661899899 అను నెంబరుకు మీ యొక్క మొబైల్ నెంబర్ నుండి మిస్డ్ కాల్ ఇవ్వగానే మీకు మెసేజ్ రూపంలో ఒక లింక్ వస్తుంది అని, అట్టి లింకును క్లిక్ చేసి మీ పూర్తి వివరాలు తెలిపి, రిఫరల్ కోడ్ దగ్గర ములుగు నియోజకవర్గం వారు 1129 అను నెంబరు ఇచ్చి సమర్పించగా మీ రిజిస్ట్రేషన్ పూర్తి అయినట్టు మీ మొబైల్ నెంబరుకు మెసేజ్ వస్తుందని, ఈ అవకాశం ఈ నెల 17 వరకు మాత్రమే ఉందని, యువత వెంటనే రాజీవ్ గాంధీ అంతర్జాల క్విజ్ కార్యక్రమంలో పాల్గొనడానికి వెంటనే రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఈనెల 18 వ తారీకున అంతర్జాల పరీక్ష ఉంటుందని, 60 ప్రశ్నలు 60 నిమిషాలతో కూడిన పరీక్ష అయిపోగానే నియోజకవర్గంలో పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన మొదటి మహిళకు ఎలక్ట్రిక్ స్కూటీ బహుమతిగా అందజేయబడుతుందని అన్నారు. అలాగే ఉత్తీర్ణత సాధించిన మొదటి నలభై మందికి ల్యాప్టాప్, మొబైల్ ఫోన్, ట్యాబ్, స్మార్ట్ వాచ్, పవర్ బ్యాంకు లాంటి ఆసక్తికరమైన బహుమతులు అందజేయబడును. కావున ములుగు జిల్లా యందు గల యువత అధికంగా ఇట్టి అంతర్జాల పరీక్ష యందు పాల్గొని తగిన బహుమతులు గెలుచుకోవాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, జిల్లా ఇంచార్జీలు ఫరాజ్, అహ్మద్, ఎంపీటీసీ మావూరపు తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు జక్కుల రేవంత్ యాదవ్, ముఠుకుట్ల నరేందర్, ఎన్ఎస్యుఐ నాయకులు గొర్రె రాహుల్, గుర్రపు ప్రవీణ్, ఆకాష్, రెడ్డి శ్రీధర్, నవీన్, జయరాజు, రాహుల్, గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

బడి ఈడూ పిల్లలను బడికి పంపాలి

ఎస్సై అరుణ్ కుమార్

నవతెలంగాణ-పలిమెల



కమ్యునిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా మండలం లోని గుత్తి కోయ గూడెంలో కార్డన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామస్తుల సమావేశంలో పలిమెల ఎస్సై అరుణ్ గారు మాట్లాడుతూ మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరించడం జరిగింది. ప్రభుత్వ వ్యతిరేఖ కార్యక్ర మాలకు పాల్పడే మావోయిస్టులకు సహకరించడం లేదా ఆశ్రయం కల్పించడం చట్టరిత్యా నేరమని ఇందుకు కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. మావోయిస్టుల గురించి ఎటువంటి సమాచారం అయిన పోలీస్ లకు అందించాలి సూచించడం జరిగంది. అనుమానితులకు, కొత్త వారికి ఆశ్రయం కలిగించకూ డదని, కొత్తవారు ఎవరైనా గ్రామం లోకి వస్తే వెంటనే పోలీస్ వారికి సమాచారం అందించాలని అన్నారు. పోలీస్ వారికి సమాచారం అందించకుండా కొత్త వారికి ఎట్టి పరిస్థితుల్లో ఆశ్రయం కల్పించ కూడదు అని హెచ్చరించడం జరిగింది. పిల్లలని తప్పకుండా స్కూల్ కి పంపాలని వారికి సూచించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఎస్సై అరుణ్ గారితో పాటు, %వాక్సీ-క్షీక్షీ% శివ కుమార్, సివిల్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

గడప గడపకు ధర్మసమాజ్ పార్టీ

మండల ప్రచార కమిటీ సభ్యులు కండే రవి, కుర్రి స్వామి, ఇంజపెల్లి విక్రమ్, బుక్యా మహేష్

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలో బుధవారం బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యస్థాపనకై గడప గడపకు ధర్మసమాజ్ పార్టీ పరిచయ కార్యక్రమ కరపత్రాన్ని ధర్మసమాజ్ పార్టీ మండల ప్రచార కమిటీ సభ్యులు కండే రవి, కుర్రి స్వామి, ఇంజపెల్లి విక్రమ్, బుక్యా మహేష్ ఆవిష్కరించారు అన్ని గ్రామాలలో గడప గడపకి ధర్మసమాజ్ పార్టీ ఆవిర్భావం, 90శాతం బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లతో 10శాతం మంది లేని అగ్రకులాల రాజకీయం ఇకపై చెల్లదు అని. తెలియజేస్తూ ఎన్ని పార్టీలు వచ్చినా ఎన్ని ఉద్యమాలు జరిగినా అందులో నాయకత్వం 10శాతం లేని అగ్రకులాల చేతిలోనే రాజ్యాధికారం సంపద చెక్కుచెదరకుండా ఉందన్నారు బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలే స్వశక్తితో స్వధర్మంతో భారత రాజ్యాంగ ఆయుధాలతో మన రాజ్యం కోసం యుద్ధం చేయాలన్నారు పూలే అంబేద్కర్ మార్గంలో నడుస్తూ కాన్సీరామ్ యుద్ధనీతి రీతితో తెలంగాణ రాష్ట్రంలో మన బీసీ ఎస్సీ ఎస్టీల రాజ్యాన్ని నిర్మించాలన్నారు ఇందుకే మన రాజ్యాన్ని మనం నిర్మించుకోవడానికి మనకోసం కన్నతల్లిలా ధర్మసమాజ్ పార్టీ ఉదయించిందన్నారు.

ఆరోగ్యశ్రీ విభాగంలో సంతోష్‌కు ఉత్తమ ఉద్యోగి అవార్డు

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా చిట్యాల ప్రభుత్వాసుపత్రిలో వైద్య, ఆరోగ్య దినోత్సవం నిర్వహించారు. బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సామజిక ఆరోగ్య కేంద్రం మహాదేవపూర్‌లో ఆరోగ్యమిత్రగా విధులు నిర్వహిస్తున్న సంతోష్ కు ఆరోగ్య శ్రీ విభాగం లో ఉత్తమ ఉద్యోగిగా ఎంపికయ్యాడు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, కలెక్టర్ భవేశ్ మిశ్రా చేతుల మీదగా షీల్డు, ప్రశంషా పత్రాన్ని అందుకున్నారు. గడిచిన ఆరు నెలల కాలంలో మహాదేవపూర్ సామాజిక ఆరోగ్య కేంద్రానికి రెండు అవార్డులు ఆరోగ్యశ్రీ విభాగంలో వచ్చాయి. ఈ అవార్డు రావడానికి సహకరించిన సూపరింటెండెంట్ డా. చంద్రశేఖర్ గారికి, వైద్యులు, స్టాఫ్ నర్సులు, వైద్య సిబ్బంది అందరికి సంతోష్ పేరు, పేరున ధన్యవాదములు తెలిపారు..



నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
గురువారం 15 జూన్ 2023

ఈసెట్‌లో రుక్సానాకు రాష్ట్రస్థాయి రెండవ ర్యాంకు



నవతెలంగాణ-సంగెం

మొండ్రాయికి చెందిన మహమ్మద్ రుక్సాన ఈ-సెట్ ఫలితాల్లో రాష్ట్ర స్థాయి బ్రాంచ్ రెండవ ర్యాంకు, ఇంటిగ్రేటెడ్ ర్యాంక్ తొమ్మిది, సాధించింది. తండ్రి రాజాహుస్సేన్ తల్లి సలీమా తన కూతురు రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించడం తమకు ఎంతో గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. పైచదువుల కోసం కూతురిని సిద్ధం చేస్తామని దానికోసం ఎన్ని కష్టాలకైనా ఓర్చుకుంటామన్నారు. మొండ్రాయిలోని ప్రభుత్వ పాఠశాలలో చదివిన రుక్సానా రెండవ ర్యాంకు సాధించడంపై పలువురు హర్షంవ్యక్తం చేశారు. గ్రామ సర్పంచ్ గూడ కుమారస్వామి, ఎంపీటీసీ కొనకటి రాణి మొగిలి, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం విజయ, చైర్మన్ కేశవులు, అధ్యాపక బందం, ఉపాధ్యాయులు లక్ష్మణ్, శ్రీ రత్న విద్యాలయం కరస్పాండెంట్ మచ్చిక వెంకటేశ్వర్లు, విద్యార్థిని రుక్సానాను అభినందించారు.

నిట్‌లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-కాజీపేట

జాతీయ సాంకేతిక విద్యాలయం నిట్ వరంగల్ నందు ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా సిటిఆర్ ఎన్సిసి యూనిట్ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్ ఆధ్వర్యంలో రక్తదానం మహోత్సవ్ లో భాగంగా బుధవారం రక్తదాన శిబిరాన్ని హన్మకొండ రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ సహకారంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌సీసీ అధికారి డి.హరి మాట్లాడుతూ ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి దాదాపు 20 మంది విద్యార్థులు రక్తదానం చేశారన్నారు. ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యతోనే విలువలు పెరుగుతాయి

నవతెలంగాణ-పర్వతగిరి

నేటి సమాజంలో విద్యకు ఎంతో ప్రాముఖ్యత పెరిగిందని, విద్యతోనే విలువలు పెరుగుతాయని దౌలత్‌నగర్ సర్పంచ్ కొల్లూరి వెంకటేశ్వర్లు, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ అన్నారు. మండలంలోని దౌలత్ నగర్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం సామూహిక అక్షరభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పాల్గొని విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు. అనంతరం వారు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యా యులు శ్రీధర్, పాఠశాల చైర్మన్ సుధాకర్, పంచాయతీ కార్యదర్శి సుమలత, వైస్ చైర్మన్ లలిత, పాఠశాల ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రంలో బుధవారం జంగ రాజ్‌కుమార్ మతి చెందగా వారి కుటుంసభ్యులను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం మతుని కుటుంబసభ్యులకు ఆర్థిక సహాయం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్ధన్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకన్న, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీకాంత్, నాయకులు బోట్ల కిష్టయ్య, నరేడ్ల చంద్రయ్య, ఎరసాని సారయ్య, జంగ వీరమల్లు, జంగ శ్రీశైలం, జంగ రమేష్, జంగ లింగమూర్తి, నీరటి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి పడి వ్యక్తి దుర్మరణం



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్-కాజీపేట రైల్వే స్టేషన్ల మధ్య కాజీపేట దర్గా రైల్వే గేటు సమీపాన ప్రయాణించే రైలునుండి కింద పడడంతో సుమారుగా 25 నుండి 30 సంవత్సరాల మధ్య గల గుర్తుతెలియని యువకుడు మరణించినట్లు రైల్వే పోలీసు లు బుధవారం తెలియజేశారు. 370/28-36 కిలోమీటర్ మైలురాయి వద్ద అప్, డౌన్ లైన్ల మధ్య ఉదయం పూట యువకుడు రైలుపై నుండి జారి పడిపోయినట్లు తెలుస్తుందని, పడడంతో తోనే తల పగిలి, చేయి తెగిపోవడం వల్ల అక్కడికక్కడే మరణించినట్లు తెలియజేశారు. చనిపోయిన వ్యక్తి వద్ద వారణాసి నుండి చెన్నైకి వెళ్తున్నట్లుగా ట్రైన్ టికెట్ మాత్రమే కలిగి ఉన్నాడని ఎటువంటి గుర్తింపు కార్డులు లభించలేదని పేర్కొన్నారు. చనిపోయిన వ్యక్తి 5.5 అడుగుల ఎత్తుతో బ్లూ కలర్ జీన్స్ ప్యాంటు, పెసరు రంగు కలరు స్లీవ్‌లెస్ టీషర్ట్, బ్రౌన్ కలర్‌ఫుల్ డ్రాయర్ ధరించిఉన్నాడని, ఎడమచాతి పక్క పుట్టుమచ్చ, నల్లని వెంట్రుకలు, గడ్డం, మీసం కలిగి ఉన్నాడని శవాన్ని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ మార్చురీ గదిలో భద్రపరిచినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చనిపోయిన వ్యక్తిని గుర్తించినట్లయితే వరంగల్ రైల్వే స్టేషన్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ 9440361941, 8712685858, సంప్రదించాలని కోరారు.

సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-ఐనవోలు

ఉడుతగూడెం పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాసం రెండో దశ బడిబాట మూడోరోజు కార్యక్రమంలో భాగంగా ఒకటవ తరగతిలో అడ్మిషన్ తీసుకున్న ప్రాథమిక పాఠశాల ఉడుతగూడెం విద్యార్థులకు గ్రామ సర్పంచ్ బరిగెల ఆరోగ్యం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం చుంచుకాల లింగారావు, మిద్దెపాకమహేందర్, మిద్దెపాక యాదగిరి, అంగన్‌వాడీ టీచర్ కొండేటి ప్రణీత, ఆయా బరిగెల రాధిక, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పుల్ల అశోక్



నవతెలంగాణ-హసన్‌పర్తి

సీడబ్ల్యుఎఫ్ఐ, సీఐటీయూ అనుబంద తెలంగాణ రాష్ట్ర భవన నిర్మాణ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా పుల్ల అశోక్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

బాలసదనంలో స్టేషనరీ పంపిణీ

నవతెలంగాణ-హసుమకొండచౌరస్తా

కుటుంబంలో ఆడపిల్ల పుట్టిందనే ఆనందం అదే ఆనందం సంతోషం మిగతా అనాథ ఆడపిల్లలను అక్కున చేర్చుకునేలా చేసింది. అందుకు హన్మకొండ సుబేదారిలోని బాలసదనం వేదికైంది. సిరిసిల్ల పట్టణానికి చెందిన శ్రీరాముల నిరంజన్-విజయ దంపతుల కూతురు అల్లుడు హన్మకొండకు చెందిన సంహిత-పొడకంటి సాయికిరణ్ దంపతులకు ఇటీవల ఆడపిల్ల జన్మించింది. ఆ ఆనందంలో నిరంజన్ కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాలు చేపట్టారు. బుధవారం హన్మకొండలోని బాల సదనంలోని 80 మంది అనాథ ఆడపిల్లలకు రూ.20వేల విలువ గల నోట్ పుస్తకాలు, స్టేషనరీ, స్నాక్స్ అందజేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తుల భవాని, జశ్వంత్, జ్ఞానశ్రీ, ప్రజ్వల్, బాల సదన్ సూపరింటెండెంట్ ఎం.కల్యాణి, బాలరక్ష భవన్‌కో-ఆర్డినేటర్ కే.శిరీ ష, డీసీపీఓ పి.సంతోష్‌కుమార్, ప్రొటెక్షన్‌ఆఫీసర్ ఎస్.ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

నవతెలంగాణ-కాజీపేట

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య విద్యార్థులకు అందుతుందని గ్రేటర్ వరంగల్ 47 వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగ్‌రావు అన్నారు. పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా డివిజన్ పరిధిలోని బాపూజీ నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ సంకు నర్సింగ్‌రావు హాజరై పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు యూనిఫాంలు, పౌష్టికాహారం తదితర సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్యే దాస్యం వినయభాస్కర్ సహాయ సహకారాలతో పాఠశాల అభివద్ధికి కషి చేస్తానన్నారు. ఈకార్యక్రమమంలో ప్రధానోపాధ్యాయురాలు మేరీ, వాణి, గరీబ్ అన్సన్, డివిజన్ అధ్యక్షులు దువ్వ కనుకరాజు, నాయకులు మర్యాల కష్ణ, మహర్షి, శోభ చక్షపతి, కోండేటి సునంద్, శ్రీకాంత్, పరుశరాములు పాల్గొన్నారు.

వోపాకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తా

ప్రభుత్వ చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-హన్మకొండ

విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (వోపా)కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ ఎంఎల్ఏ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఇటీవల నూతనంగా ఎన్నికైన విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) వరంగల్ ఉమ్మడి జిల్లా నూతన కమిటీ బుధవారం హనుమకొండ బాలసముద్రంలోని ఎంఎల్ క్యాంపు కార్యాలయంలో వినయ్‌భాస్కర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి షీల్డ్ అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వోపా నూతన కమిటీకి వినయ్ భాస్కర్ శుభాకాంక్షలు తెలిపారు. తీరిక లేని షెడ్యూల్ మూలంగా వోపా ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరు కాలేక పోయానని, రాబోయె కాలంలో వోపా నిర్వహించే కార్యక్రమాలకు తప్పకుండా హాజరవుతానని, సంఘ అభివృద్ధికి, సమస్యల పరిష్కారానికి పూర్తి తోడ్పాటునందిస్తానని వినయ్ భాస్కర్ వోపా కమిటీకి భరోసా ఇచ్చారు. వోపా ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులకు ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహిస్తూనే సామాన్య ప్రజలకు ఉపయోగడే కార్యక్రమాలను కూడా చేపట్టాలన్నారు.

ఈకార్యక్రమంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా వైద్య సంస్థల్లో విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ జాతి విద్యార్థుల పరిస్థితులు, ప్రభుత్వం ద్వారా సామాన్య విశ్వ బ్రాహ్మణ, విశ్వకర్మ జాతీయులకు అందవలసిన ప్రాథమిక సమస్యలపై సమగ్ర వివరాలతో కూడిన నివేదికను వినయ్‌భాస్కర్‌కు అందించామని వోపా నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వోపాఅధ్యక్షులు శ్రీరామోజు నాగారాజా రావు, అసోసియేట్ అధ్యక్షులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, ప్రధాన కార్యదర్శి మహేశ్వరం భిక్షపతి, కోశాధికారి శ్రీరామోజు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు చిలుపూరి భాస్కరాచారి, నాయకులు మామిండ్లపల్లి సోమేశ్వరాచారి, మహారాజు భరత్, అడ్లూరి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యారోగ్య సేవల్లో తెలంగాణ నెంబర్ వన్

కరోనా కష్ట కాలంలో ప్రజలను కంటికి రెప్పాల కాపాడాం

నర్సంపేటలో కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు..

వైద్యారోగ్య దినోత్సవంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



నవతెలంగాణ-నర్సంపేట

వైద్యారోగ్య సేవల్లో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది వారోత్సవాలలో బుధవారం ఎంఏఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వైద్యారోగ్య దినోత్సవంలో ప్రత్యేక ఆహ్వానితులుగా మండలి వైఎస్ చైర్మన్ బండ ప్రకాష్ హాజరైయ్యారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నేతృత్వంలోని ప్రభుత్వం పేద, సామాన్యుడికి అందుబాట్లో మెరుగైన వైద్య సేవలను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో పనిచేస్తుందన్నారు.తెలంగాణ రాకముందు ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్, మంత్రి హరీష్‌రావు వైద్యరంగంలో సమూల మార్పులు తీసుకొచ్చారన్నారు. ఫలితంగా నిమ్స్ నుంచి పల్లె, పట్టణ దవాఖానాల వరకు వైద్య సేవలు విస్తరించాయని తెలిపారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అణిచివేత ధోరణితో నిధులను విడుదల చేయకపోయినా రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవలందించడంలో ఎక్కడా రాజీ పడకుండా వైద్యారోగ్య రంగాన్ని ముందు వరసలోకి తీసుకరావడం గర్వకారణమన్నారు. నియోజకవర్గ ప్రజలకు వైద్య రంగం నుంచి రూ.350 కోట్లను ఖర్చుపెట్టిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కింద 9500ల మందికి రూ.67 కోట్ల సహాయాన్ని అందించి ఆపదలోఉన్నవారిని కాపాడుకున్నామని తెలిపారు. నర్సంపేటలో 250 పడకల జిల్లా ఆసుపత్రి శరవేగంగా నిర్మాణంలో కొనసాగుతుందని మరో రెండు నెలల్లో ప్రారంభించుకోబోతున్నామన్నారు.

ఇందులో పనిచేసే 250 మందిసిబ్బంది నియమాకాలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు.ఇప్పటికే ప్రభుత్వ ఆసుపత్రిలో డయలసిస్ సెంటర్‌లో కిడ్నీ బాధితులకు చికిత్స అందుతుందని ఇటీవల టీ హబ్ భవనం నిర్మాణం పూర్తియిందని త్వరలోనే 57 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాట్లోకి రానుందని చెప్పారు. కరోనా కష్ట కాలంలో ప్రజలను కంటికి రెప్పాల కాపాడుకున్నామని ప్రాణాలను తెగించి బాధితులను పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చామని గుర్తు చేశారు. కోవిడ్ బాధితులకు ప్రత్యేకించి ఐసోలేషన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్య సేవలను అందించామన్నారు. పల్లెల్లో సబ్ సెంటర్‌లకు అద్దె ఇండ్లు ఇవ్వకుండా వైద్య సిబ్బందిని రానివ్వని పరిస్థితులను చూశామని ఇకపై భవిష్యత్‌లో వైద్యారోగ్య సేవలు ఏ కారణం చేత నిలిచిపోవద్దని నేడు సొంత భవనాలతో పల్లె దావఖానాలను, బస్తీ దవాఖానాలను నిర్మించుకున్నామన్నారు. ఇదింతా చిత్తశుద్ది, తపన ఉంటేనే ఆనాటి కాలంలో వైద్య రంగంలో మార్పులు సాధ్యపడిందన్నారు. వైద సేవలను విస్తరింపచేయడంలో వైద్యులు, సిబ్బంది సేవలు అభినందనీయమన్నారు. మండలి వైఎస్ చైర్మన్ బండ ప్రకాష్ మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు 15వేల పడకల వైద్య సేవలను మాత్రమే ఉండేవని, స్వరాష్ట్రంలో ప్రభుత్వం 34 వేల పడకలకు విస్తరించిందని తెలిపారు. మాత శిశు మరణాలు తగ్గుముఖం పట్టాయని, త్వరలో ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ సేవలు అందుబాట్లోకి రానుందని తెలిపారు.

తెలంగాణ రాకముందు 5 మెడికల్ కళాశాలలు ఉండగా 21 కళాశాలలు ఏర్పాటు చేసిన ఘనత ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పలువురికి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్‌లు, చెక్కులు, మెమోంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, ఆర్డీవో సీ.శ్రీనివాసులు, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌వో ప్రకాశ్, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంటెండ్ డాక్టర్ మనోజ్‌లాల్, కేయు పాలక మండలి సభ్యులు డాక్టర్ గుండాల మధన్ కుమార్, ఎంపీపీ మోతె కలమ్మ, జాటోతు రమేష్ నాయక్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా శ్రీ అభయాంజనేయ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నరసింహులపల్లి గ్రామంలో శ్రీ గణేష్, శివపంచాయతన, శ్రీ అభయాంజనేయ, వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య, నవగ్రహ, నాగేంద్రస్వామి, గ్రామ దేవత విగ్రహాల ప్రతిష్ట మహోత్సవాన్ని బుధవారం గ్రామస్తుల సమక్షంలో పూజారులు వేద మంత్రాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. గత మూడు రోజుల నుండి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలను ఉదయమర్రి కష్ణమూర్తి శర్మ, గ్రామ పురోహితులు గూడా వాసుదేవ మూర్తి శర్మ ఆధ్వర్యంలో ఆయన శిష్య బందం వేద మంత్రోచ్చారణల మధ్య ఉదయం ఏడు గంటల 20 నిమిషాలకు దేవతమూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత ధర్మకర్త చకిలం విజయలక్ష్మి రవీందర్, స్థానిక సర్పంచ్ త్రిపురాల లక్ష్మి, ఉప సర్పంచ్ గోనె నాగరాజు, ఆలయ కమిటీ చైర్మన్ చేల్ల లక్ష్మణరావు, వైస్ చైర్మన్ పెంతల నరేందర్, కమిటీ సభ్యులు మల్లయ్య, రాజు, నాగరాజు, కష్ణ, శ్రీను, రవి, రాజేందర్‌లు పాల్గొన్నారు.

రూ.50 వేల విరాళం అందజేసిన గండ్ర జ్యోతి

నరసింహులపల్లె గ్రామంలో జరుగుతున్న దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొనగా పూజారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ప్రతిఒక్కరూ భక్తిభావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఆలయ అభివృద్ధి కోసం తమ వంతు రూ.50వేలు నగదు విరాళాన్ని ఉత్సవ నిర్వహణ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు త్రిపురాల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ నాగరాజు ఆమెను శాలువాతో సత్కరించారు. ఆమె వెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డిలు పాల్గొన్నారు.

మండలంలోని నరసింహులపల్లెలో శ్రీ అభయాంజనేయ స్వామి దేవతా మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డిలు వేరువేరుగా హాజరయ్యారు. పూజారులు పూర్ణకుంభంతో వారికి స్వాగతం పలికారు. ఆలయ శాశ్వత ధర్మకర్త చకిలం రవీందర్, సర్పంచ్ త్రిపురాలలక్ష్మి, ఉపసర్పంచ్ నాగరాజులు శాలువాతో సత్కరించారు. వారి వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, నరహరిశెట్టి రామకృష్ణ, గంగులరమణారెడ్డి,రవివర్మసుమన్, పాల్గొన్నారు.

నిరుపేదలకు ఉచిత వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-పరకాల

నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం రాష్ట్ర దశాబ్ది ఉత్సవంలో భాగంగా పరకాల నియోజకవర్గ పట్టణ కేంద్రం లోని స్థానిక లలితా ఫంక్షన్ హాల్ లో వైద్య ఆరోగ్య వారోత్సవాల కార్యక్రమాన్ని డివిజన్ స్థాయి వైద్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని వైద్య ఆరోగ్య వారోత్సవాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక వైద్య రంగాన్ని మన రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఎంతో అభివద్ధి చేశారని అన్నారు. సంక్షేమ పథకాలతో పాటు నిరుపేదలకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్య సేవలు అందించడంతోపాటు ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళలు నార్మల్ డెలివరీ అయ్యేలా ఎన్నో ప్రోత్సాహక పథకాలను అమలుపరుస్తుండడం ఈరోజు గర్వకారణమని అన్నారు. నాడు పరకాల పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి 30 పడకలకే పరిమితం కాగా నిరుపేదలకు ఎంతో వైద్య సదుపాయాలు పొందుటలో చాలా ఇబ్బందిగా ఉండేదని అన్నారు. వంద పడకల ఆసుపత్రిగా నూతనంగా నిర్మిస్తున్న ఆసుపత్రిలో అన్ని రకాల పరీక్ష లను నిర్వహించేందుకు పెద్ద మొత్తంలో వైద్యులను నియమించడం జరుగుతుందని, త్వరలోనే డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు ఆశ వర్కర్లు గ్రామీణ స్థాయి ప్రాంతాల్లో. ఎంతో సేవ చేస్తున్నారని ఈ సేవలకు వారికి జీతం ఇవ్వాల్సి ఉండేదని ఈ విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకెళ్లి పెంచేలా నా వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు .

ఈ సందర్భంగా వైద్య ఆరోగ్య కరపత్రాన్ని ఆవిష్కరించారు ,అదేవిధంగా నిరుపేద మహిళలకు వైద్యపరంగా ఎంతో అభివద్ధి చెందేందుకు కేసిఆర్ కిట్లు, న్యూట్రిషన్ కిట్లు ,సి పి ఆర్ పంపిణీ, ఆశ వర్కర్ల కు చీరల పంపిణీ, కంటి అద్దాల పంపిణీ ,మందుల పంపిణీ, రక్తదాతలకు సన్మాన కార్యక్రమాన్ని చేపట్టడమే కాకుండా సబ్ డివిజన్ స్థాయిలో ఉత్తమ వైద్య సేవలు అందించిన డాక్టర్లకు వైద్య సిబ్బందిని ఘనంగా మేమెంటో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సో ద అనిత- రామకష్ణ, డిఆర్డిఓ శ్రీనివాసరావు ,డిప్యూటీ డిఎంహెచ్వో ఏసీపీ శివరామయ్య ,మున్సిపల్ కమిషనర్ శేషు, డివిజన్ స్థాయి మండలాల జడ్పిటిసిలు, ఎంపీటీసీలు ,ఆయా గ్రామాల సర్పంచులు, స్థానిక కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు ,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేరాల అదుపులో విద్యార్థులు కీలకపాత్ర పోషించాలి

నవతెలంగాణ-కాజీపేట

నేరాలు అఘాయిత్యాలు పెరుగుతున్న నేటి కాలంలో నేరాల అదుపుకు విద్యార్థులు కీలకపాత్ర పోషించాలని, జాగ్రత్తతో మెలగడం వలన నేరాలను అదుపు చేయవచ్చని వరంగల్ షీ టీమ్ సబ్‌ఇన్స్పెక్టర్ కంచి విద్యాసాగర్ అన్నారు. కాజీపేట మండలం మడికొండ నందుగల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో సైబర్‌నేరాలు మహిళల భద్రత,మహిళలపై అ త్యాచారాలు, విద్యార్థులపై జరుగుతున్న అఘాయిత్యాల పట్ల అవగాహన కార్యక్ర మాన్ని బుధవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షీటీం సబ్‌ఇన్స్పెక్టర్ విద్యాసాగర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. ముఖ్యంగా అమ్మాయిలుఫేస్బుక్,ఇన్ స్టా గ్రామ్ లాంటి సోషల్ మీడియా లో వ్యక్తిగత ఫోటోలు, వివరాలు పంచుకోవడంలో జాగ్రత్త వహించాలని, సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు విద్యార్థులు ఎవరి నుండైన ఇబ్బందులకు గురైనప్పుడు, అనుచితంగా అసభ్యంగా ప్రవర్తించినట్లైతే ధైర్యంగా షీ టీమ్ సమాచారం ఇవ్వాలని, సమాచారం అందించిన వెంటనే నేరస్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు సమస్యలు ఎదురై నప్పుడు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులతోపంచుకో వాలని, అలా పంచుకోవడం ద్వారా నేరాలను ప్రాథమిక దశలో నివారించ వచ్చన్నారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డి ఉమా మహేశ్వరి మాట్లాడుతూ నేటి కాలంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, ప్రయాణాలు చేసేటప్పుడు అపరిచిత వ్యక్తులతో ఎలాంటి విషయాలను ఫోన్ నంబర్లను ఫోటోలను షేర్ చేసుకోవద్దని, సోషల్ మీడియాలో పరిచయమైన వారితో ఎలాంటి వ్యక్తిగత విషయాలను షేర్ చేసుకోవద్దన్నారు. ప్రేమ పేరు తో వాళ్ల చెప్పే మాటలను నమ్మి తల్లిదండ్రులకు తెలుపకుండా తెలియని ప్రదేశాలకు వెళ్లకూడదన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ జయరాజు, బిచ్యనాయక్, ఉమెన్ కానిస్టేబుల్ లక్ష్మి,వైస్‌ప్రిన్సిపాల్ మల్లికార్జున్,అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



ఉచిత విద్య సీట్లు సక్రమంగా అందించాలి

మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరపు రామచందర్‌రావు

నవతెలంగాణ-సుబేదారి/ఎన్‌జీవోస్ కాలనీ

ప్రతిప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచిత విద్య సీట్స్ సక్రమంగా అందించాలని గ్రేటర్ వరంగల్ మాల మహానాడు అధ్యక్షుడు అంకేశ్వరపు రామ చందర్‌రావు అన్నారు. బుధవారం హనుమకొండలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతీ ప్రైవేట్ పాఠశాలలో వారి రిజర్వేషన్‌లోని నియమ నిబంధనల ప్రకారం పేద విద్యార్థులకు ఇవ్వవలసిన ఉచిత విద్యా సీట్లను ప్రతి పాఠశాల నోటీసు బోర్డులో పెట్టాలన్నారు. లేనిపక్షంలో ప్రైవేట్ పాఠశాలల ముందు పేద విద్యార్థుల తల్లిదండ్రుల పక్షాన మాల మహానాడు నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

నిరుపేదలకు కేటాయించిన సీట్లను ఏదోరికార్డుపరంగా చూపించ కుండా చాలా పారదర్శకంగా నోటిఫికేషన్ బోర్డ్‌లో పెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కావున అలాంటి చర్యలు ఇక ముందు జరగవద్దని డీఈవోకు, పాఠశాల యాజమాన్యానికి ఈ సందర్భంగా కోరుతున్నామన్నారు.

ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్‌పై పలువురి చర్చ

ఉత్తర్వుల కాపీ అందిందో లేదో మరో పిడుగులాంటి వార్త

బాధ్యతలు తీసుకోకముందే సీఐకి మరో బదిలీ

నవతెలంగాణ-హసన్‌పర్తి

హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్ విషయంపై మండలంలో చర్చనీయాంశమైంది. గతంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన రావుల నరేందర్ సస్పెన్షన్ తరువాత హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ పోస్టింగ్‌కు పలువురు సీఐలు పోటీ పడ్డారు. ఈ నేపథ్యంలో ఎనిమిది మంది ఇన్‌స్పెక్టర్‌లు హసన్‌పర్తి పోస్టింగ్ కోసం మల్లగుల్లాలు పడ్డారు. చివరకు మంతెన రవికుమార్‌ను హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా నియమిస్తూ వరంగల్ నగరపోలీసుకమిషనర్ ఏవి.రంగనాథ్ ఉత్తర్వులు జారీ చేశారు. సోమవారం రవికుమార్ హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా చార్జ్ తీసుకోవాల్సి ఉండగా బుధవారం మంచి రోజు కోసం వేచి చూసి హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా చార్జ్ తీసుకునేందుకు సిద్ధమయ్యారు. ఇలా ఆర్డర్ కాపీ చేతపట్టుకున్నాడో లేదో వెంటనే బుధవారం మధ్యాహ్నం వరకు మరో 16 మంది ఇన్‌స్పెక్టర్‌లకు బదిలీ అని పిడుగులాంటి వార్త సోషల్ మీడియాలో ఐపీఎస్ అధికారి చంద్రశేఖర్ విడుదల చేసిన ఉత్తర్వుల కాపీ చక్కర్లు కొట్టింది. ఈ బదిలీలో హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్‌గా మంతెన రవికుమార్ పేరు కూడా ఉండడంతో చేతికి అందివచ్చిన పోస్టింగ్ చేజారినట్లు కావడంతో ప్రజల్లో చర్చనీయాంశమైంది.

లేబర్ కాలనీ ఇకనుండి ధనవంతుల ఏరియాగా గుర్తింపు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ కలెక్టరేట్ కార్యాలయ ఈ ప్రాంతంలో ఏర్పాటు కావడం వల్ల ఇకనుండి లేబర్ కాలనీ ప్రాంతం ధనవంతుల ఏరియాగా గుర్తింపు పొందనుందని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా బుధవారం జరిగిన వైద్యఆరోగ్య దినోత్సవం సందర్భంగా 18వ డివిజన్ పరిధిలోని క్రిస్టియన్ కాలనీలో ఏర్పాటు చేసిన బస్తీ దావఖాన ను ఎమ్మెల్యే నరేందర్ ప్రారంభించారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ వస్కుల బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ పేదలకు వైద్య సేవలు అందుబాటులో ఉండడం వల్ల ఆర్థికపరమైన వెసులుబాటు కలుగుతుందన్నారు. నియోజకవర్గానికి రెండు బస్తీదవఖానలు అడగగానే మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు లకు కతజ్ఞతలు తెలియజేశారు. ఈ బస్తి దావఖానలో కావలసిన వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ అన్ని రకాల వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అశ్విని డిఎం హెచ్వో వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

ఓయాసిస్‌లో రాష్ట్రస్థాయి జూడో పోటీలు



నవతెలంగాణ-కాశిబుగ్గ

దేశాయిపేట రోడ్డులోని ఓయాసిస్ పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 20, 21వ తేదీలలో రాష్ట్రస్థాయి జూడో పోటీలు నిర్వహిస్తున్నట్లు భారత జూడో సమైక్య కోశాధికారి కైలాష్ యాదవ్ తెలిపారు. బుధవారం ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ అధినేత జన్ను పరంజ్యోతి అధ్యక్షతన వరంగల్ జిల్లా జూడో అసోసియేషన్ సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కైలాష్ యాదవ్ మాట్లాడుతూ ఒయాసిస్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు సుమారు 280మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. క్రీడాకారులకు ఉచిత వసతి, భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్‌తోపాటు జిల్లాకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఎంపీ, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు జూలై 5నుండి 10 వరకు బెంగళూరులో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో పాలొనే బాల, బాలికల వయసు 15 నుండి 17ఏళ్ల మధ్య ఉండాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు జూలూరి యుగేందర్, మేకల కమలాకర్, లింగమూర్తి, సంతోష్, కుమార్, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా స్ఫూర్తితో సమస్యలపై ఉద్యమించాలి



నవతెలంగాణ-హనుమకొండ


చేగువేరా స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై ఉద్య మించాలని ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు కర్రె బిక్షపతి అన్నారు. బుధవారం ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బాషబోయిన సంతోష్ అధ్యక్షతన చేగువేరా 95 వ జయంతిని జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కర్రె బిక్షపతి మాట్లాడుతూ చేగువేరా స్ఫూర్తితో విద్యారంగ సమస్యలపై అలుపెరుగని పోరాటలు నిర్వహించడమే... చేగువేరాకిచ్చే ఘనమైన నివాళులని ఆయన అన్నారు.యుక్తవయసులో మెడికల్ విద్యార్థిగా ఉన్న గువేరా లాటిన్ అమెరికా అంతా పర్యటించి పరిశీలనలతో దేశంలో ధృడంగా ఉన్న ఆర్థిక తారతమ్యాలు, ఏకస్వామ్య పెట్టుబడిదారీ వ్యవస్థ, నూతన వలసవాదం, సామ్రాజ్యవాద ఫలితమేనని తుదినిర్ణయానికి వచ్చారు,దీనికి ఒకేఒక్క పరిష్కారం ప్రపంచ తిరుగుబాటు అని భావించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల చరణ్ యాదవ్, జిల్లా సహాయ కార్యదర్శి కసరబోయిన రవితేజ, జిల్లా సమితి సభ్యులు రాజు, పవన్, శివ, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ కుక్కల ప్రశాంత్ జిల్లా కో- కన్వీనర్ కె కుమార్ లు పాల్గొన్నారు.

ప్రతి పేద విద్యార్థి చదువులో రాణించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రతి నిరుపేద విద్యార్థి ప్రభుత్వ పాఠశాల సదుపాయాలను సద్వినియోగం చేసుకొని చదువులో గొప్పగా రాణించాలని మసీదు స్కూల్ యూపీఎస్ హెచ్ఎం రౌతు స్వర్ణలత అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా హసన్‌పర్తి మసీదు స్కూల్ పాఠశాలలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయుల చేతులు మీదుగా అక్షరాలు రాయించి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. చిన్నారులు చిన్నప్పటినుండే ఇష్టంతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థితులను అధిరోహించాలని కోరారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు ఉచిత పాఠ్యపుస్తకాలు, వర్క్ బుక్స్, ఉచిత ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం, రాగి జావ, ఉత్తమ బోధన గురించి తల్లిదండ్రులకు వివరించారు. తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కురుమ పున్నంచందర్, గౌతమ్ యాదవ్, సీత, అంగన్వాడీ కార్యకర్త అనిత, తల్లిదండ్రులు అనూష, సునీత పాల్గొన్నారు.

ఎస్ఎన్ఎస్ ప్లే స్కూల్ నూతన భవన ప్రారంభం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ గోపాలపూర్ లోని ఎస్ఎన్ఎస్ స్కూల్ నూతన భవన ప్రారంభోత్సవానికి ముఖ్య ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభిం చడం జరిగింది. సందర్భంగా ఎమ్మెల్యే వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ గోపాలపూర్‌లో నూతన ఏర్పాటు చేసుకున్నందుకు ఎస్ఎన్ఎస్ ప్లేస్కూల్ చైర్మన్ పేరాల కిషన్ రావుకు అభినందనలు తెలిపారు. పిల్లలకు చక్కటి వాతావరణలో ఎంతో ప్రశాంతంగా ఆహ్లాదకరంగా ఆడుకోవడానికి విశాలమైన గ్రౌండ్ పేద, మధ్య తరగతి పిల్లల ఉన్నత విద్యను అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ సోదా కిరణ్, 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, 56 డివిజన్ కార్పొరేటర్ సిరంగీ సునీల్, సుజాత, ఎస్ఎస్ఎస్ ప్లే స్కూల్ అధ్యాపకులు, విద్యార్థులు, మిత్రులు, శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొనడం జరిగింది.

పల్లె ప్రగతి వేడుకలు ఘనంగా నిర్వ హించాలి

సంగెం ఎంపీపీ కందగట్ల కళావతి



నవతెలంగాణ-సంగెం

గురువారం మండలంలోని అన్ని గ్రామాలలో పల్లెప్రగతి వేడుకలు ఘనంగా నిర్వహిం చాలని ఎంపీపీ కందగట్ల కళా వతి అన్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవ సమీక్షా సమావేశం ఎంపీపీ అధ్యక్షతన జరిగింది.

ఈసమావేశంలో మాట్లాడుతూ గ్రామాలలో సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డుసభ్యులు, అన్ని శాఖల అధికారులతో సమన్వయంతో పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఉదయం గ్రామ పంచాయతీ భవనాలను మామిడి తోరణాలతో పువ్వులతో అలంకరించి, గ్రామంలో 7గంటలకు ర్యాలీ తీయాలన్నారు. 9గంటలకు గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఎగిరేసి, గ్రామసభ నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వర్లురావు, ఎంపీడీవో కొమురయ్య, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని లేంకలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఎద్దు రవీందర్ ప్రమాదవశాస్తు మరణించగా వారి కుటుంబానికి బుధవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా రెండు లక్షల ప్రమాద బీమా చెక్కు అందివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో లేంకాలపల్లి మాజీ సర్పంచ్ చేరాలు, గ్రామ పార్టీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సర్వర్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్ తండా పంచాయతీకి చెందిన బీఆర్ఎస్ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు ధరంసోత్ బొంద్యాలు తండ్రి శత్రునాయక్ ఇటీవల మృతి చెందగా బుధవారం జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట స్థానిక నాయకులు ఉన్నారు.



బడుగు బలహీనవర్గాల ఆశాదీపం అంబేద్కర్

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నవతెలంగాణ-సంగెం



భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీవర్గాల ఆశాదీపం డాక్టర్ బీఆర్. అంబేద్కర్ అని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి కొనియాడారు. బుధవా రం మండలంలోని లోహిత గ్రామంలో ఏర్పాటు చేసిన నూతన అంబేద్కర్ విగ్ర హాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబే ద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవడమే వారికి నిజమైన నివాళి అని, సమా జంలో మార్పు తెచ్చేందుకు అంబేద్కర్ భావాజాలం అవసరమని అన్నారు. తెలం గాణ రాష్ట్రంగా ఏర్పడడానికి బాబాసాహెబ్ రాసిన రాజ్యాంగమే ప్రాతిపదిక అని అన్నా రు. యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానంలో ఉండాలన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులకు, గ్రామస్థులకు, ఎమ్మేల్యే కతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి, స్థానిక సర్పంచ్ నాగినేని జ్యోతి జగన్మోహన్రావు, ఎంపీటీసీ దుర్గారావు, సొసైటీ చైర్మన్ దోమ్మటి సంపత్, మండల పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు లాదెళ్ల రాజు, ఉపాధ్యక్షుడు సందీప్, ప్రధాన కార్యదర్శి ల్యాదల్ల రమణ, రవి, వివిధ గ్రామాల సర్పంచులు బొంపెల్లి జయశ్రీ, దిలీప్ రావు, సట్ల రాజు, రవీందర్, ఎంపీటీసీలు, మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గుమస్తాలకు బీమా చేయించాలి : సీపీఎం

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని వివిధ షాపులు తిరుగుతూ ఆ షాపుల్లో పనిచేస్తున్న గుమస్తాలకు పోస్ట్ ఆఫీసుల్లో ఇన్సూరెన్సులు ఆయా దుకాణాల యజమానులు చేయించాలని సీపీఎం నెక్కొండ టౌన్ సెక్రెటరీ పలుసము ముత్తయ్యలు విజ్ఞప్తి చేశారు .ఈ స్కీమ్ లో ఉన్న బెనిఫిట్స్ ను యజమానులకు తెలియజేశారు. ప్రమాదవశాత్తు మరణించిన వ్యక్తికి పోస్ట్ ఆఫీస్ ద్వారా రూ.10 లక్షలు వస్తాయని, శాశ్వత వికలాంగుడైన రూ.10 లక్షలు వర్తిస్తాయి, వినికిడి కోల్పోయిన రూ.10 లక్షలు వర్తిస్తాయి, కళ్ళు పోయిన రూ.10 లక్షలు వర్తిస్తాయి, కాలు చేయి పూర్తిగా తొలగించబడిన రూ.10 లక్షలు వర్తిస్తాయి. చికిత్స సమయంలో బాధితుని కుటుంబ సభ్యులు 150 కిలోమీటర్ల దూరం నుండి ఆసుపత్రికి చేరుకుంటే ప్రయాణ ఖర్చులు రూ.పదివేల నుండి రూ.25000 పోస్ట్ ఆఫీస్ చెల్లిస్తుందన్నారు. అలాగే పది రోజుల వరకు రోజుకు వెయ్యి రూపాయలు కూడా చెల్లించబడును. అలాగే కూతురు గాని కుమారుడు గాని ఉన్నత విద్య అభ్యసిస్తున్న సమయంలో ఒక లక్ష రూపాయలు అందిస్తుందన్నారు. పోస్టాఫీస్ బెనిఫిట్స్ విన్న యజమానులు మా గుమస్తాలకు ఇన్సూరెన్సులు చెల్లిస్తూ, మా కుటుంబ సభ్యులకు కూడా చెల్లిస్తామని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సీపీఎం పార్టీ టౌన్ సెక్రెటరీ పలుసము ముత్తయ్య వివిధ దుకాణాల యజమానులు, గుమస్తాలు పాల్గొన్నారు.

సీపీఐ పార్టీ విలువలకు నిలువుటద్దం

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల కేంద్రంలోని మండల కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి మద్రి సాంబయ్య(60) వడదెబ్బతో బుధవారం అకాల మరణం చెందారు. మరణించిన విషయం తెలుసుకున్న సీపీఐ జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్ పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీపీఐ పార్టీ విలువలకు నిలువుటద్దం మద్రి సాంబయ్య అని అన్నారు. కమ్యూనిస్టు కంచుకోట, వరంగల్ జిల్లా ఉద్యమాల నిలయంగా ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో , ఈ సందర్భంగా నెక్కొండ మండల కార్యదర్శి కందిక చెన్నకేశవులు మద్రి సాంబయ్యతో ఉన్న అనుభందాన్ని గుర్తు చేసుకుంటూ రోజు రోజుకు తమ వ్యక్తిగత అవసరాల కోసం స్వార్థపూరిత లక్ష్యాల కోసం, రోజుకోకజెండా మార్చే నాయకుల మధ్య కూడా నికార్సైన కమ్యూనిస్టు నాయకునిగా తన ఆశయాన్ని ఏనాడు మరువలేదని సుదీర్ఘకాలం కమ్యూనిస్టు పార్టీలో పనిచేస్తూ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పని చేసారన్నారు. ఈసందర్భంగా ఖానాపురం మండల కార్యదర్శి వీరు నాయక్ మాట్లాడుతూ సాంబయ్య కార్మిక వర్గంగా దినసరి కూలీ పనిచేస్తూ కుటుంబ పోషణను చేసుకునేవాడని అటువంటి నిబద్ధత కలిగిన కార్యకర్తను కోల్పోవడం దురదష్టకరమన్నారు. నర్సంపేట మండల కార్యదర్శి గడ్డం యాకయ్య మద్రి సాంబయ్య ఒంటరిగానైనా పార్టీ జెండాను మోస్తూ 100 మందిలో ఉన్న ఒక్క ఎర్రజెండా అందరికీ సమాధానం చెప్తుందనే సందేశాన్ని ఇచ్చి వెళ్లిన సాంబయ్య అని అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు మియాపురం గోవర్ధనచారి, గడ్డం నాగరాజు, కమ్మల సోములు, బాధరబోయిన యాదగిరి, కొప్పు శివ, మైదం యాకయ్య, సింగం వెంకటలక్ష్మి, కారు రాధమ్మ, మోగపోతుల సావిత్రి, భూపెల్లి కనకమ్మ, గౌరారపు నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

చేగువేరా జీవిత చరిత్రని పాఠ్యపుస్తకాల్లో చేర్చాలి

ఏఐఎస్ఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షులు ల్యాదల్ల శరత్

నవతెలంగాణ-మట్టెవాడ

ప్రపంచ విప్లవకారుడు డాక్టర్ చేగువేరా 95వ జయంతిని బుధవారం శివనగర్‌లోని ఎస్సీ, ఎస్టీ బాయ్స్ హాస్టల్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదల్ల శరత్ మాట్లాడుతూ చేగువేరా పోరాట పటిమను, జీవిత గాథను, విప్లవ సాహిత్యాన్ని, ముందుకు తీసుకుపోవాల్సిన బాధ్యత నేటితరం యువతపై ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చేగువేరా ఆశయాలను నేటితరం విద్యార్థులు, యువకులు ఆచరించాలని అభిప్రాయపడ్డారు భావితరాలకు వారి జీవితం ఆదర్శప్రాయంగా ఉండాలన్నారు. చేగువేరా జీవిత చరిత్రను భావితరాలకు అందించేందుకు ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో చందన్, రాము, ప్రశాంత్, శేఖర్, ఎండి.పాషా తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ అన్నారు. బిజెపి యువ మోర్చా వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోదాసి చిన్న ఆధ్వర్యంలో చేపట్టిన మహాజన్ సంపర్క్ అభియాన్ బైక్ ర్యాలీని బుధవారం కాశిబుగ్గలో కొండేటి శ్రీధర్ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ తన తొమ్మిదేళ్ల పాలనలో దేశంలోని వెనుకబడిన వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. ఆయా పథకాలను మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం ద్వారా యువత ప్రజలకు వివరించాలన్నారు. గోదాసి చిన్న ఆధ్వర్యంలో చేపట్టిన ఈ బైక్ ర్యాలీ కాశీబుగ్గ నుండి ప్రారంభమై పోచమ్మ మైదాన్, ఎంజీఎం సర్కిల్, బట్టల బజార్ మీదుగా ఖిలా వరంగల్‌లోని ఖుష్‌మహల్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు, కుసుమ సతీష్, సీనియర్ నాయకులు గంట రవికుమార్, వన్నాల వెంకటరమణ, బాకం హరి శంకర్, కనుకుంట్ల రంజిత్, పిట్టల కిరణ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.



స్థానిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి



నవతెలంగాణ-మట్టెవాడ

పాలకులు ప్రజాసమస్యలు ఏమీలేవని చెప్పుతున్నారని ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే పరిశీలిస్తే అన్ని సమస్యలే ఉన్నాయని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అన్నారు. ప్రజా సంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో కరీమాబాదులోని 40 డివిజన్ నానమీయ తోటలో ఇంటింటా తిరిగి సర్వే ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకునే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ నాన మీయతోటలో ప్రజాసమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. ముఖ్యంగా ఇండ్ల స్థలాలు డబల్ బెడ్‌రూమ్ ఇండ్లు, రేషన్‌కార్డులు, పెన్షన్స్ ఇండ్ల పట్టాలు పారిశుధ్య సమస్య, వీధిలైట్లు పలు సమస్యలు ప్రజలు సర్వే ద్వారా వెలిబుచ్చారని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు అనేక వాగ్దానాలు చేసిందనీ ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలు డబల్ బెడ్ రూమ్ .ఇల్లు కట్టిస్తామని పెన్షన్స్, ఖాళీ స్థలం ఉన్న వారికి మూడు లక్షల రూపాయలు లోన్ ఇస్తామని రేషన్ కార్డు లేని కుటుంబాలకు కొత్తగారేషన్ కార్డులు అందిస్తామని, ఎన్నికల్లో పలు వాగ్దానాలు ఇచ్చారు. కానీ ఇచ్చిన వాగ్దానం ఇప్పటివరకు అమలు కావడం లేదన్నారు. కొత్తగా పెళ్లిళ్ల చేసుకొని వేరే కాపురం ఉంటున్న వారికి రేషన్ కార్డు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ అన్నారు.

కొత్త రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి హామీ అమీలుగానే మిగిలిందన్నారు ఈ ప్రాంతంలో కూలినాలి చేసుకుంటూ అమాలి గుమాస్తా బీడీ బిల్డింగు ఆటో కార్మికులు పలు పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారనీ వీరికి చేద్దాం అంటే పని లేదు ఉందామంటే ఇల్లు లేదు ఇండ్ల కిరాయిలు కట్టలేక కరెంటు బిల్లు కట్టలేక చాలా అవస్థలు పడుతూ చాలీచాలని వేతనాలతో దుర్భరమైన జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలని వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతంచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మీరు సాజియా, మహబూబ్, మురళి, అశోక్, ఐద్వా సంగం నాయకులు రహీమ, సూరయ్య జుబేదా రాణి, సరిత, లక్ష్మి, మనీ, తిరుపతమ్మ ,అవాజు సంఘం నాయకులు ఇస్మాయిల్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం : దాస్యం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్లో నిర్వహించిన తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఆరోగ్య తెలంగాణనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని ఆ లక్ష్యానికి అనుగుణంగా సీఎం కేసీఆర్ ప్రతి పేదవాడికి ఉచిత వైద్యం అందించడం హెల్త్ హబ్ గా వరంగల్ 24 అంతస్తుల్లో, 2000 పడకలతో మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం చేపట్టడం కాళోజి ఆరోగ్య విశ్వవిద్యాలయ ఏర్పాటు చేయడం తో వరంగల్ నగరాన్ని హెల్త్ హబ్ గా తీర్చిదిద్దుతున్నారు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజ్ ను ఏర్పాటు ఉచిత వైద్య సదుపాయం అందరికీ చేరువయ్యాల చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కె దక్కుతుందన్నారు. అమ్మ ఒడి కార్యక్రమాన్ని ప్రారంభించి బాలింతలకు గర్భిణీలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్న తెలంగాణ సర్కార్ జూన్ 14 నుండి ప్రత్యేకంగా కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ ను ప్రతి బాలింతకు గర్భిణీకి అందజేస్తామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలను పెంచేందుకు కేసీఆర్ కిట్ ప్రవేశపెట్టి ఆడబిడ్డ పుడితే 13000 రూపాయలు మగ బిడ్డ పుడితే 12000 రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుంది అన్నారు. 108,102,104 వంటి ప్రత్యేక అంబులెన్స్ సర్వీసులను తెలంగాణ ప్రభుత్వం ప్రజల కోసం నడిపిస్తుందన్నారు. తెలంగాణ ఏర్పడే నాటికి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పడకల సంఖ్య దాదాపు 17,000 ఉంటే నేడు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పడకల సంఖ్య దాదాపు 60 వేలకు చేరింది అని ఇది తెలంగాణ ప్రభుత్వ ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ విజన్ అన్నారు. హైదరాబాద్ నలువైపులా నాలుగు నిమ్స్ వైద్య ఆసుపత్రులను తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తుంది అని పట్టణాల్లో ఉన్న పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందించేందుకు నిత్య నూతనంగా బస్తి దవాఖానలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. గ్రామీణ ప్రజల వైద్యుల సేవల నిమిత్తం పల్లె ధావఖానాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. టీ డయాగ్నస్టిక్స్ ద్వారా 54 రకాల ఉచిత వైద్య పరీక్షలు చేయడం



జరుగుతుంది అని రాష్ట్రవ్యాప్తంగా 102 డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు కోట్ల ప్రజలకు కంటి వెలుగు ద్వారా కంటి వెలుగు పరీక్షలు చేయడం జరిగింది అని ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. పేదలు ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్య పరీక్షలు చేసుకుని ఖర్చు చేసిన నగదుని తిరిగి వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుండి ప్రత్యేకంగా అందజేయడం జరుగుతుంది అన్నారు. 33,71,600 విలువ గల 46 ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసినారు. తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన కేసీఆర్ న్యూట్రిషన్ కిట్లను లబ్ధిదారులకు అందజేసినారు. ప్రతిభ కనబరిచిన వైద్య శాఖ సిబ్బందిని మెమంటో ఇచ్చి సన్మానం చేసినారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ సంగం రెడ్డి సుందర్ రాజ్ యాదవ్ , డిఎంహెచ్ఓ సాంబశివరావు, కే ఎం సి ప్రిన్సిపాల్ మోహన్ దాస్, జీఎంహెచ్ సూపరిండెంట్ విజయలక్ష్మి, ఆయుష్ ఆర్ జె డి రవి నాయక్, డి ఐ ఓ గీత లక్ష్మి, డిటిసి ఓ హిమబిందు, డ్రగ్స్ ఏడి రాజ్యలక్ష్మి, డ్రగ్స్ డిఈ కిరణ్, టీబీ హాస్పిటల్ సూపరిండెంట్ శ్రవణ్ కుమార్, కార్పొరేటర్లు, అధికారులు ఆశ వర్కర్లు ఆరోగ్య మిత్రాలు జిల్లా వైద్యశాఖ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

మహిళా రైతు ఉత్పత్తి దుకాణం ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని రాగంపేట మహిళా రైతు ఉత్పత్తి సంఘం లిమిటెడ్. (ఎఫ్‌పీవో) వారి ఆధ్వర్యంలో ఖానాపూర్ మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన రైతు ఉత్పత్తి గ్రామ దుకాణం షాపును స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడు తూ మహిళా రైతు ఉత్పత్తి సంఘం నాబార్డ్ శాఖ రైతులను ప్రోత్సహించే అన్ని కార్యకలాపాలలో పాల్గొని మూడేళ్ల పూర్తిచేసుకున్న క్రమంలో రాగంపేట మహిళా ఉత్పత్తిసంఘం వారు బుధవారం ఖానాపురం మండల కేంద్రంలో గ్రామ దుకాణం షాపును ప్రారంభించడం సంతోషకరమన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో 36వేలమంది రైతులు మహిళా రైతు ఉత్పత్తి సంఘాలలో చేరడం గొప్ప విషయమన్నారు. అందరికీ ఆదర్శంగా రైతు ఉత్పత్తి సంఘాలు ముందుకు సాగాలని అందుకుగాను తన వంతు సహకారం అందిస్తానన్నారు. రైతులు పండించే పంటను వెంటనే



అమ్ముకోవడం వల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదని తెలిపారు. రైతుల పండించే పంటను నిలువ చేసుకొని దానికి అనుగుణంగా పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని పంటల నుండి వివిధ ఉత్పత్తులను తయారు చేసుకోవడం వల్ల రైతులకు లాభం చేకూరుతుందని తెలిపారు. చిన్న కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకొని రైతులు నీడ పట్టు నుండి పంట నుండి వివిధ రకాల ఉత్పత్తులు తయారు చేసుకోవడం వలన రైతుకు శ్రమతగ్గుతుందని తెలిపారు. తద్వారా గ్రామీణ ప్రాంత రైతులు ఆర్థికంగా వద్ధి చెందుతారన్నారు. మహిళా రైతులను ప్రస్తుత బ్యాంకులు ప్రోత్సహిస్తూ వివిధ రకాల వ్యాపారాలకుగాను రుణం మంజూరు చేస్తుందన్నారు. మహిళా ఉత్పత్తి సంఘాలు సీడ్స్, ఫర్టిలైజర్స్, ధాన్యం కొనుగోలు, మొక్కల కొనుగోలు విషయాల్లో ముందుకు వెళ్లాలని తెలిపారు.

ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వంలో గీసుకొండ మండలంలో ఏర్పాటు చేస్తున్న టెక్స్ టైల్ పార్క్ పూర్తయిందని తెలిపారు. ప్రస్తుత కాలంలో చాలా మార్కెట్లు మనుగడలోకి వచ్చాయని, టైలరింగ్ సంబంధించి వివిధరకాల దుస్తులు తయారు చేయుటకు రాగంపేట మహిళా రైతు ఉత్పత్తి సంఘానికి ఇవ్వడానికి కషి చేస్తానని ఈ సందర్భంగా వారు తెలిపారు. జెడి అగ్రికల్చర్ ఆఫీసర్ ఉషదయాల్, ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, జడ్పీటీసీ బత్తిని సప్న శ్రీనివాస్, ఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, రాయుడి రవీందర్‌రెడ్డి, సర్పంచులు శాఖమూరి చిరంజీవి, భాషబోయిన ఐలయ్య, వ్యవసాయ అధికారి భోగ శ్రీనివాస్, ఏఈఓ సంధ్య సంతోష్, నాగరాణి తదితర మహిళలు పాల్గొన్నారు.

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు



నవతెలంగాణ-హన్మకొండ

జిల్లాలోని అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కోసం అన్ని యూనియన్లు ఏకమై ఉద్యమించాలని వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు పిలుపునిచ్చారు. బుధవారం జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కోసం బుధవారం ప్రెస్ క్లబ్ లో అన్ని యూనియన్ల నేతలతో సమన్వయ సమావేశం జరిగింది. గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కింది తీర్మానాలు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏకశిలా, కాకతీయ హౌసింగ్ సొసైటీలను ఆహ్వానించినప్పటికీ సమావేశానికి హాజరుకాలేమని వారు లేఖల ద్వారా తెలియజేయడం జరిగింది. ఆ రెండు సొసైటీల నేతలతోయూనియన్ నేతలు మాట్లాడాలని నిర్ణయించారు.అన్ని యూనియన్లతో కలిసి నివేశనా స్థలాల సాధించటం కోసం ప్రత్యేక ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని కార్యచరణ రూపొందించారు. అర్హులైన జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ కమిటీ జర్నలిస్టుల నివేషణ స్థలాలకోసం జాబితాను రూపొందించాలని నిర్ణయిం చారు. ఈ నెల 17న వరంగల్ లో జరిగే మంత్రి కేటీఆర్ సమావేశంలో నివేషణ స్థలాల కోసం నిలదీయాలని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులతో పాటు అన్ని యూనియన్ల అధ్యక్ష కార్యదర్శుల తో ఒక జాయింట్ యాక్షన్ కమిటీ ఏర్పాటు చేసి కార్యచరణ రూపొందించుకుని ముందుకు సాగాలని సూచించారు.సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకోవటం ఎప్పుడు సమావేశం ఏర్పాటుచేసినా హాజరవుతామని అన్ని యూనియన్ల నేతలు తెలియజేశారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామచందర్, మట్ట దుర్గాప్రసాద్, టీయూడబ్ల్యూజే (143) హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మస్కపురి సుధాకర్, నాయకపు సుభాష్. వరంగల్ జిల్లా అధ్యక్షుడు మెండు రవీందర్, కార్యదర్శి ఉమేందర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, జిల్లా అధ్యక్షులు టీవీ రాజు గౌడ్, టీపీజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నూటెంకి ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆర్‌వి.ప్రసాద్, ప్రెస్ క్లబ్ కోశాధికారి అమర్ లు పాల్గొన్నారు.

గర్భిణీలకు న్యూట్రీషియన్ కిట్టు పంపిణీ చేసిన ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం కార్యక్రమం బుధవారం వరంగల్ తూర్పు లోని ఆకుతోట కన్వెన్షన్ హాల్ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లపంపిణీని లాంఛనంగా ప్రారంభించి గర్భిణి మహిళలకు న్యూట్రిషన్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నాడు నేడు ఉన్న వైద్య సదుపాయాలు మనందరికీ తెలుసు అని అన్నారు. జిల్లాలో కాకతీయ మెడికల్ కాలేజీలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సెంట్రల్ జైల్లో స్థలంలో హెల్త్ హబ్బుగా కొత్తగా నిర్మిస్తున్న భవనం గురించి, బస్తీ దావఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల ద్వారా అందించే సేవలు గురించి తెలిపారు. కేసీఆర్ గతంలో కేసీఆర్ కిట్ ఇచ్చి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలకు ప్రోత్సహించారని నేడు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టు ప్రారంభించడం జరిగినదన్నారు. ఈ న్యూట్రిషన్ కిట్టులో గర్భిణీ స్త్రీలకు మంచి శక్తిపొంది ఆరోగ్యవంతమైన సుఖప్రసవములు జరగడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపినారు. ఈ కిట్టులో హార్లిక్స్,ఐరన్ సిరప్ ,ఖర్జూరం, నెయ్యి ,కప్పు , బా స్కెట్ ఉంటాయని తెలిపినారు. వైద్య సిబ్బంది ఆశా కార్యకర్తలు కరోనా సమయంలో అందించిన సేవలు మరువలేవని కీర్తించారు .మన వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చడానికి మనమంతా కృషి చేయాలని తెలిపినారు .గౌరవ అడిషనల్ కలెక్టర్ డాక్టర్ అశ్వినితానాజీవాకాడేమాట్లాడుతూ కెసిఆర్‌కిట్ ,న్యూట్రిషన్‌కిట్,కంటి వెలుగు కార్యక్రమాలు విజయవంతముగా నిర్వహిస్తున్నారనీ అన్నారు. ప్రతి అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి సేవలందించాలని తెలిపినారు. సేవలు అందించడానికి వీపి ఆపరేటర్ల, ఆశా కార్యకర్తలకు ఆరోగ్య కార్యకర్తలకు చీరల పంపిణీ చేయడం కూడా జరిగినదనీ కెసిఆర్ కిట్టు ఆరోగ్యశ్రీ వల్ల ఎంతోమంది లబ్ధిపొందారన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైద్య అధికారి కే వెంకటరమణ, గ్రేటర్ మున్సిపాలిటీ వరంగల్ డిప్యూటీ కమిషనర్ రిజ్వాన ,ఎంజీఎం సూపరిండెంట్ చంద్రశేఖర్‌సీకేఎం సూపరిండెంట్ డాక్టర్ నిర్మల, రీజనల్ ఆర్ఇహెచ్ సూపరిండెండెంట్ గిరిధర్, డాక్టర్‌గిరిధర్, ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్లు జగన్మోహన చారి, ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రాకేష్, ఆర్ఎంఓ డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ మురళి, కెఎంసి, సికేఎం, ఎంజీఎం హాస్పిటల్ వైద్యులు పాల్గొన్నారు.

జోరుగా అక్రమ ఇసుక దందా..!

నవతెలంగాణ-వరంగల్

వివిధ ప్రాంతాల నుండి వరంగల్ పట్టణానికి అక్రమంగా తరలిస్తు నగరంలో ఇసుక దందా జోరుగా సాగుతున్నది. కొత్తపల్లి,ఐనవోలు,రోల్లకల్లు ,నారాయణపురం,వడ్లకొండ,నల్లబెల్లి, నందనం నుండి ఇసు కాసురులు అర్ధరాత్రిలో జనసంచారం లేని సమయంలో ఇసుక ట్రాక్టర్లతో అడ్డదారి గా తరలిస్తున్నారు. అకేరు వాగు పరిసర ప్రాంతాల్లో ఇసుకాసురులు ఇసుకను తరలిస్తున్నారు.ఈ దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు.ఇది చాలా ఏళ్ల నుండి ఈ దందా సాగుతున్న సంబంధించిన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకొక పోవడంతో గమనార్హం. వరంగల్ పట్టణం లోకి ఇసుక ట్రాక్టర్లు రావాలంటే సుమారు గా మూడు పోలీస్ స్టేషన్ లు దాటి ఇసుక ట్రాక్టర్లు రావాలి.వందల ట్రాక్టర్లు వస్తున్న,కనీసం ఏనాడు కూడా అక్రమంగా తరలిస్తున్న ఇసుకసురుల పై సంబంధించిన అధికారులు చర్యలు తీసుకో కపోవడం గమనార్హం. ఇసుక దందా సంబంధించిన ఉన్నత అధికారులకు తెలిసే జరుగుతున్నదా? లేదా అనుమానాలు ప్రజల్లో లేక పోలేదు. ఇంత జరుగుతున్నప్పటికీ పోలీస్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు ఉండటం వెనుక ప్రతినెల ముడుపులు ముట్టుతున్నాయనే ఆరోపణలు వెల్లవెత్తుతున్నాయి. కొన్ని ఇసుక ట్రాక్టర్లు కు కనీసం నంబర్ ప్లేటు లేకున్నా రోడ్ల మీద యదేచ్ఛగా తిరుగుతున్న సంభందిత అధికారులు నిమ్మకు నీరెత్తనట్లు ఉంటున్నారని పలువురు గుసగుస లాడుకుంటున్నరు.

ఎలాంటి అనుమ తులు లేకుండా ఇసుకను తరలిస్తు, ఇసుకాసు రులు డబ్బులను భారీగా దండుకుంటు న్నారు. వరంగల్ నగరంలో నాయుడు పెట్రోల్ పంపు, పోచమ్మ మైదాన్,దేశయి పేట చిన్నవ డేపల్లి చెరువు ,క్రిస్టియన్ కాలని వంటి పలు ప్రాంతాలు ఇసుక ట్రాక్టర్లుకు అడ్డగ మారింది. ఇరువైపుల ఇసుక ట్రాక్టర్లు నిలపడం తో ఇతర వాహనాలు పోవడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఇలాంటి విషయాల పట్ల కనీసం సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటి కైన ఉన్నత అధికారులు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.

బస్తీ హాస్పిటల్‌తో నిరుపేదలకు మరింత వైద్య సేవ

నవతెలంగాణ-పరకాల

బస్తీ హాస్పిటల్స్‌తో నిరుపేదలకు మరింత వైద్య సేవ అందుబాటులోకి వస్తుందని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బుధవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆరోగ్య వారోత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని ఒకటో వార్డు, 13వ వార్డు పరిధిలో బస్తి హాస్పిటల్‌ను ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ 9 ఏళ్ల పాలనలో ఎన్నో సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందిస్తూ వైద్య రంగంలో కూడా ఉచితంగా ప్రభుత్వ పక్షాన నిరుపేదలకు వైద్యం అందాలనే ఆకాంక్షతో బస్తీ హాస్పిటల్స్‌ను ప్రారంభించడం ఎంతో శభ సూచకమన్నారు. .సుదూర ప్రాంతంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లకుండా మన ఇంటి పరిసర ప్రాంతంలోనూ ఉన్న బస్తి దావఖానాల్లో నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు వైద్యులతో పాటు వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలను అందించేందుకు ఉంటారన్నారు. అందుబాటులో లేని వైద్యులు, సిబ్బందిపై ఎప్పుడైనా సమాచారాన్ని ఉన్నతాధికారులకు చేరేవేస్తే అట్టి వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక వైద్యులచే వైద్య పరీక్షలను పరిశీలించి బీపీ పరీక్షను ఎమ్మెల్యే చేయించుకున్నారు.

ఈకార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ సోదా అనితా-రామకష్ణ, వైస్‌చైర్మన్ రేగురి జైపాల్ రెడ్డి, వైద్యులు, వైద్య సిబ్బంది తోపాటు స్థానిక కౌన్సిలర్లు మడికొండ సంపత్, శనిగరపు రజిని నవీన్, ఒంటేరు సారయ్య, మొగిలి, రాజు స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాతలకు గవర్నర్ అభినందన

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

ప్రపంచ రక్తదాత దినోత్సవం జూన్ 14 సందర్భంగా బుధవారం హైదరాబాద్ రాజ్‌భవన్ సంస్కతి కమ్యూనిటీ హాల్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదాతలను అభినందించారు. అనంతరం సమాజంలో రక్తదాతలను మోటివేట్ చేసి రక్తదాన శిబిరాలను నిర్వహించే వారికీ, ఉత్తమ రక్త దాతలుగా ఎంపికైన వారికీ అవార్డులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లాకు రాష్ట్ర అవార్డులు వరించాయి. రేర్ గ్రూప్ (నెగటివ్ బ్లడ్ గ్రూప్) కేటగిరీ లో అత్యధిక సార్లు రక్తదానం చేసి బాధితులను ఆదుకున్నందుకు హనుమకొండ కు చెందిన టి జనార్ధన్ రెడ్డి (ఓ నెగటివ్ గ్రూప్ రక్తదాత) అవార్డు అందుకున్నాడు.

హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ రక్తసేకరణ, రక్త పరీక్ష, పంపిణి సమయంలో రక్తం యొక్క నాణ్యత ప్రమాణాలు పాటించి నాణ్యమైన రక్తం బాధితులకు అందిస్తున్నందుకు హెచ్‌వైఎం ఇంటర్నేషనల్ ఐఎస్ఓ 9001 :2015 క్వాలిటీ సర్టిఫికేషన్ గుర్తింపునిచ్చారు, ఈ ఐఎస్‌వో సర్టిఫికెట్ తెలంగాణ రాష్ట్ర గవర్నర్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ చేతులమీదుగా హనుమకొండ జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి.విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాస్‌రావులు స్వీకరించారు.

కేటీఆర్ రాకతో మారనున్న వరంగల్ రూపు రేఖలు

వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నరేందర్

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఈనెల 17న పురపాలక ఐటీ శాఖామంత్రి కేటీఆర్ రాకతో వరంగల్ ప్రాంత రూపురేఖలు మారుతాయని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. మంత్రి కేటీఆర్ వరంగల్ తూర్పు పర్యటన సందర్భంగా బుధవారం శివనగర్ స్టేషన్ రోడ్డు లోని సాయికన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఈనెల 17న వరంగల్ పర్యటన సందర్భంగా మంత్రి కేటీఆర్ ముందుగా గీసుగొండ మండలంలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌లో సౌత్ కొరియాకు చెందిన యంగ్ వన్ కంపెనీ వస్త్ర పరిశ్రమకు శంకుస్థాపన చేస్తారని, అనంతరం నర్సంపేట రోడ్డులోని ఓసిటీ లో నిర్మించిన ఈస్ట్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారని అనంతరం పార్టీ ముఖ్యులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆజాంజాహి మిల్ గ్రౌండ్ లో నిర్మిస్తున్న సమీకత కలెక్టరేట్ కార్యాలయానికి శంకుస్థాపన చేస్తారని తెలిపారు. దేశాయిపేటలోని జర్నలిస్టుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభం, వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, పోచమ్మ మైదాన్ లోని రత్న హోటల్ ఎదురుగా గల ప్రభుత్వ స్థలంలో హరిత హోటల్ నిర్మాణానికి శంకుస్థాపన, మండిబజార్ లో ఈద్గా, దర్గా పనులకు శంకుస్థాపన, రంగలీల మైదానంలో కల్చరల్ ఆడిటోరియం, ఉర్సు బండ్ పనులు శంకుస్థాపన, వరంగల్ నూతన బస్టాండ్ పనులకు శంకుస్థాపన చేస్తారని ఎమ్మెల్యే నరేందర్ తెలిపారు. అనంతరం ఆజాంజాహి మిల్ గ్రౌండ్ లో 50 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు గుండేటి నరేంద్రకుమార్, దిడ్డి కుమారస్వామి, వస్కుల బాబు, యెలగం సత్యనారాయణ, పద్మ, సువర్ణ, కవిత, పార్టీ నాయకులు గోరంటాల మనోహర్, చింతాకుల సునీల్, దుబ్బ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం : మేయర్

నవతెలంగాణ-మట్టెవాడ



రక్తదానం మరొకరికి ప్రాణదానంఅని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డారు. బుధవారం ఖమ్మం బై పాస్ రోడ్డు ప్రాంతంలో గల ఫాదర్ కొలంబో మెడికల్ సైన్సెస్ ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న మెడికేర్ జనరల్ హాస్పిటల్లో నూతనంగా ఏర్పాటు చేసిన క్రిటికల్ కేర్ యూనిట్ తోపాటు రక్తదాన శిబిరాన్ని మేయర్ జ్యోతి ప్రజ్వలన చేసి బుదవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ తక్కువ ఖర్చులో పేదలకు వైద్య సేవలు అందించడానికి ఆసుపత్రి చేస్తున్న కషి అభినందనీయమని, తెలంగాణ దశాబ్ది ఉత్సవ వేడుకల్లో భాగంగావైద్య ఆరోగ్య దినోత్సవం రోజున ప్రారంభించుకోవడం సంతోషదాయకం అని మేయర్ అన్నారు.అనంతరం రక్తదానం చేసిన 78 మందికి మేయర్ చేతుల మీదుగా సర్టిఫికెట్ల ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో మెడికేర్ ఆసుపత్రి డైరెక్టర్ ఫాదర్ చిన్నపరెడ్డి, సెక్రటరీ ఫాదర్ కే జోసెఫ్, ప్రిన్సిపల్ సంధ్య రాణి, అడ్వైజర్ నారాయణ రెడ్డి, క్రిటికల్ కేర్ టీం మెంబర్స్ డా.సుష్మా రెడ్డి,డా.రాజ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.